ఆంధ్ర పత్రిక చందా వివరం

	నేరుగా చందాదారులకు మ. నా పై.	పోస్టుద్వారా మ. నా పై.
సాధారణ దినములలో నిష్కర్షకు	0-08	—
ఆదివారపు సంచిక	0-13	—
ఒక నెల	2-00	2-75
3 నెలలు (ముందుగా చెల్లించు వారికి)	7-75	8-00
6 నెలలు ,, ,,	15-50	16-00
ఒక సంవత్సరం ,, ,,	31-00	32-00

ఆంధ్రపత్రిక

Regd. No. M 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51 : సంచిక 19

సోమవారం 20-4-1964 ★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 8 నయాపైసలు

ఎయిర్ కండిషనర్లకు "తెల్విన్ వేటరు" పెట్టండి పేరు
5 సం॥ముల గ్యారంటీ
మన్నికకు, అందముగకు, పనితనమునకు తెల్విన్ వేటరునే కొనండి.
మోడరన్ ఆటో స్టోర్సు,
గవర్నరుపేట, విజయవాడ-2.
(పోస్టాఫీస్ రోడ్ - గుడివాడ;
(H O.) కాన్వెంటు సిరి - విజయవాడ-1)

లావోస్‌లో సైన్యంతిరుగుబాటు: ప్రధాని సౌవన్న ఫౌమా అరెస్టు

రాజధానివియంతియేన్ నగరంపై మితవాదివర్గం బలాల ఆధిపత్యం

రక్షణమంత్రి నోసవాన్ జాడ తెలియనిస్థితి: తతిమ్మా మంత్రులందరికీ గృహనిర్బంధం

వియంతియేన్, ఏప్రిల్ 19 :

లావోస్‌లో మితవాదవర్గానికి చెందిన సైన్యం ఈ ఉదయం తిరుగుబాటుచేసి రాజధానిని వశపరచుకున్నది. ప్రధానమంత్రి సౌవన్న ఫౌమాను అరెస్టుచేసినట్లు, తటస్థవర్గానికి చెందిన మంత్రులు యావన్మంది ఇళ్ళను దిగ్బంధించేసినట్లుకూడా తెలియవచ్చింది.

ఉదయం 6 గంటలకే కాల్పులు ఆగిపోయాయని, ప్రధానమైనరోడ్ల కూడలి కేంద్రాలపై మితవాదసైన్యానికి ఆధిపత్యం చిక్కిందని, రాకపోకల మార్గాలను ఛేదించివేశారని, బ్యాంకులు, కేబిల్ ఆఫీసు మొదలైనవాటి వద్ద సైన్యం కాపలాపెట్టారని తెలిసింది.

జాతీయ సైన్యానికి చెందిన విప్లవనంఘం మెకాంగ్‌నదిఒడ్డున ఉన్న వియంతియేన్ నగరాన్ని వశపరచుకున్నట్లు వియంతియేన్ రేడియో ప్రకటించింది.

వియంతియేన్ రేడియో నేటి ఉదయం ఈవిధంగా ప్రకటించింది: 'జాతీయసైన్యం తాలూకు విప్లవమండలి' నేటి ఉదయం ఈ పట్నాన్ని వశపరుచుకొన్నది. వియంతియేన్ సేనాపతి జనరల్ కౌప్రాణిత్ అభయ్ ఈమండలికి నాయకుడు. పోలీసు ప్రధానాధికారి జనరల్ సీహో ఉపనాయకుడు.

వివిధరక్షాల సంకీర్ణ ప్రభుత్వం ఏమీ చేయలేకుండా వుండటాన్ని ఈ మండలి గమనించింది. అందుచేత పరిపాలన స్వీకరించి, ప్రజల సమస్యలను పరిష్కరించే బాధ్యతను తానే వహించటానికి నిశ్చయించింది. దక్షిణ వక్షస్థులైన 70 లేక 75 మంది సేనాపతుల అండ జనరల్ అభయ్‌కివుంది. ఇప్పటికప్పుడే పట్నంలో ప్రశాంతత ఏర్పడింది.

రాజధానిలో ఖువాంగ్ ప్రదాంగ్ పట్నాలు తటస్థంగా వదిలివేసే విషయమై మూడు వర్గాలవారి మధ్య జరిగిన సంప్రతింపులు విఫలమైనట్లు నిన్ననే ప్రధాని సౌవన్నఫౌమా తాము పదవికి రాజీనామా ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఆయన ఆ ప్రకటన చేసిన తర్వాత ఒక్కరోజులోనే ఈ తిరుగుబాటు సంభవించింది. ఫౌమా నాయకత్వాన సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడి 22 మాసాలయింది.

రక్షణమంత్రి అయిన దక్షిణవక్షం నాయకుడు జనరల్ ఫౌమా నోసవాన్ ఏమైందీ తెలియలేదు.

లావోస్‌లో అమెరికా రాయబారి ఫ్రెడరిక్ ఉంగర్ ప్రెగాన్ వచ్చిన తమ విదేశాంగమంత్రి రస్క్‌ను చూడబోయారు. అక్కడ ఈ తిరుగుబాటు సంగతి తెలియటంతోటే ఉంగర్ వెంటనే వియంతియేన్ వచ్చారు

మూడు పక్షాల చర్చలు విఫలం

మునాంగ్‌పాన్ (జార్స్‌మైదానం), లావోస్, ఏప్రిల్ 18 : లావోస్ ప్రధానమంత్రి సౌవన్న ఫౌమా, తమపదవికి రాజీనామాచేస్తున్నట్లు ప్రకటించారు. దేశంలోని మూడువర్గాలనాయకులమధ్య ఏర్పడిన విభేదాలను పరిష్కరించటానికి జరిగినచర్చలు విఫలం కావటంపై ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు.

జార్స్ మైదానంలోని యీ పట్నంలో ఏర్పాటైన సమావేశంలో పాల్గొన్నమీదట విలేకరులతోటి తమ నిర్ణయాన్ని ప్రకటిస్తూ "ఇక అంతే" అన్నప్పుడు ఆయన కండ్లవెంట నీళ్ళు వర్షంతమైనారు.

కమ్యూనిస్టు అనుకూలురు, దక్షిణవక్షం వారు, తటస్థులు-యీ మూడు వర్గాలతో 22 మాసాలక్రిందట ఏర్పడిన మిశ్రమ మంత్రివర్గం, ఏకకాలానయినా భగ్నంకాగల ప్రమాదం ఏర్పడటంతో పరిస్థితి అత్యంత క్లిష్టంగా తయారైందని పరిశీలకులు చెప్పారు.

అయితే కమ్యూనిస్టు అనుకూలవాయకుడు శ్రీ సువన్నవాంగ్ మాత్రం "దేశాన్ని కలవరపరుస్తున్న సమస్యను పరిష్కరించిన గలమనే ఆశ మాకింక పోలేదు" అన్నారు.

రాజా వియంతియేన్‌కు వచ్చిన తరువాత, తన రాజీనామాను సమర్పిస్తానని శ్రీ సౌవన్న ఫౌమా చెప్పారు. నిన్నటి చర్చలు వైఫల్యమైనందుకు ఆశ్చర్యం కలిగించింది.

బొకారో నిర్మాణంలో సోవియట్ ఆసక్తి

మాస్కో, ఏప్రిల్ 19 : బొకారో ఉక్కు కర్మాగార నిర్మాణంలో రష్యా ఆసక్తి ఇదమిత్థమైన రూపానికి వస్తున్నదనీ, ఈ విషయంలో ఉభయదేశాల మధ్యా ఫలప్రదమైన సహకారానికి సకల సావకాశాలూ కలవనీ విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.

బొకారో కర్మాగార నిర్మాణప్రయత్నం గడువివ్చిన వివిధ ఘట్టాలను, ప్రతిబంధకమైన పరిస్థితులనూ సోవియట్ వర్గాలవారు గమనిస్తూనే వున్నారు.

భారతదేశం ఉక్కుఉత్పత్తిని పెంపొందించుకోవటం ప్రశంసనీయమేనని అయితే ఇప్పుడు వున్న భిలాయ్ ప్రభృతి కర్మాగారాలలో ప్రస్తుతంగల ఉత్పత్తిశక్తిని పూర్తిగా వినియోగించుకునేందుకు పర్యత్నయత్నాలూ చేయాలని వారి భావం.

ఒక ఉక్కు కర్మాగారాన్ని వివిధ అంతర్జాతీయసంస్థల సాయంతో ఎట్లా నిర్మించుతారో వారికి బోధపడలేదు. బొకారో నిర్మాణానికి రెండుదేశాలమధ్య ఒప్పందం కుదిరినప్పుడు ఆ నిర్మాణం యావత్తూ రష్యా చేతిమీదుగానే జరుగుతుందని వారి అభిప్రాయం.

అదే సందర్భంలోనప్పుడు భిలాయ్ ప్రతికదికగా వివిధ విభాగాలతోకూడిన ఒక మహా పరిశ్రమ నెలకొంటుంది. సోవియట్ సహాయంతో నెలకొంటున్న ఇతర భారీయంత్ర నిర్మాణ కర్మాగారాలు దీనికి చేరువనున్నవియ ప్రభుత్వ రంగంలో ఇతర కర్మాగారాలు ఇదే మాతృస్థానం వహిస్తుంది.

కొత్త గవర్నరు పదవీ స్వీకరణ

హైదరాబాద్, ఏప్రిల్ 19: శ్రీ పట్టం తానుపిళ్ళై మే 3 వ తేదీన ఆంధ్రప్రదేశ్ గవర్నరుపదవిని స్వీకరించేందుకు బెంగుళూరు వెడతారు.

ఆయన స్థానంలో ఆంధ్రప్రదేశ్ గవర్నరుపదవిని స్వీకరించేందుకు బెంగుళూరు వెడతారు.

విమానాలు ఢీ

14 మంది సైనికుల మృతి

విల్మింగ్టన్ (ఓహియో) ఏప్రిల్ 19: రెండు సైనిక రవాణా విమానాలు నిన్నరాత్రి ఇక్కడ ఆకాశంలో ఢీకొన్నందున 14 మంది మరణించారు. ముగ్గురు గాయపడ్డారు. మరో ఇద్దరిజాడ కన్పించలేదు. మరొక విమానం తగులబడుతుండగా తప్పించుకు పారిపోయాడు.

ఫీనియాలోని కొలంబస్‌నుంచి విన్యాసాల కోసం పైకినుకలను సి—119 రకం విమానాలతో చేపడ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. రెండు విమానాలు ఢీకొన్న తరువాత అరమైలు అవతలగా భిన్నాభిన్నమై పడిపోయాయి.

కార్వాల్లో విమానం సముద్రంపాలు

49 మంది మృతి

జెమారిక్, ఏప్రిల్ 18: ఎత్తుమీదుగా సమానంతరంగా తెలిసిన కార్వాల్లో విమానం డబారిన్ విమానాశ్రయానికి 10 మైళ్ళ దూరంలో సముద్రంలో కూలిపోయిట్టు రాయల్‌విమానబలం ప్రతినిధి ఒకరు చెప్పారు. విమానంలో 49 మంది ఉన్నారు. వారిలో ఎవరూ బ్రతికి ఉంటారన్న ఆశలేదనికూడా ఆయన అన్నారు.

రాయల్ విమాన బలానికి చెందిన ఒక లాంచి విమానంధ్వంసం ప్రాంతంలో కొనుగోలులో ఎవరైనా ఉన్నారేమోనని లేస్తూ గాలింపు సాగిస్తోంది. కాని ఆశ కన్పించనందున అదేమాట విరమించుకుంది. విమానం 18 అడుగుల లోతు నీళ్ళలో పడిపోయి

ఈ విమానం మాంచెస్టరు నుంచి బహరీన్‌కు వస్తుండగా మొదటిసారి ఈ ఘటన జరిగింది. మొదటిది 7 గురుగల విమానంలో వున్న 42 మంది ప్రయాణికులలో 23 మంది అదృశ్యమైనట్లు.

హైదరాబాద్, ఏప్రిల్ 19: శ్రీ బత్తుల రామకృష్ణారావు ఆంధ్రప్రదేశ్ ఘనతను దార్శనికుడు చేపట్టిన బిల్డింగ్ జ్ఞాపకార్థంగా నిలుపుకోవాలని అంటున్నారు.

అబ్దుల్లాకు తీవ్ర జ్వరం

కార్యక్రమాలు రద్దు

శ్రీనగర్, ఏప్రిల్ 19 : కాశ్మీర్ మాజీ ప్రధాని షేక్ అబ్దుల్లాకు జ్వరం ఎక్కువగా ఉంది. ఇవాళ రేపు పేరుకున్న కార్యక్రమాలన్నీ రద్దయినాయి.

అబ్దుల్లా కుమారుడు డా. ఫరూర్, తదితర డాక్టర్లు వైద్యం చేస్తున్నారు. రెండురోజులు పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని అబ్దుల్లాకు సలహా ఇచ్చారు.

అనంతనాగ్‌నుంచి వచ్చిన వార్తల ప్రకారం, షేక్ అబ్దుల్లా సహచరులైన మీర్జా అఫ్జల్ బేగ్‌కు, మరో కొందరికి కూడా జ్వరం తగులుతున్నట్లు తెలిసింది. మరో మూడురోజుల వరకు వారు ఏ కార్యక్రమంలో పాల్గొనక పోవచ్చు.

వేతన నిర్ణయమునకు ఉన్నతాధికార సంఘం

ఉపాధ్యాయులు, 4 వ తరగతి ఉద్యోగుల కోరిక

హైదరాబాద్, ఏప్రిల్ 19: ఉపాధ్యాయ వృత్తికి చెందినవారు నాల్గవశ్రేణి ఉద్యోగులు దాదాపు 15 వేల మంది (వరంగల్ గిర్జి కాలీలో సమావేశమై, ధరలను తట్టుకోవాలని, కరువు భత్యమును బేసిక్‌యాల్యూ మీదికి జోడించాలని, తాత్కాలిక బోనస్‌గా రు 10 లు ఇవ్వాలనికోరారు.

సాధ్యమైనంత త్వరగా వేతన నిర్ణయ సంఘమును ఏర్పాటుచేయాలన్నారు

సభకు ఆంధ్రప్రదేశ్ సాల్‌గజెటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. శ్రీరాములు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు మీహిల్ షెల్, టి. కన్నప్ ప్రభృతులు చక్కగా సమర్థించారు. ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్షలను పరిశీలించే టీచరుగారి ప్రమాణము, జీతపు లరిక్షణలలో ప్రమాణము మొదలైన అన్నారు.

సభలకుగుంటకు పూర్వము పెద్ద ఊరేగింపు జరిగింది.

ఉన్నతాధికార సంఘం

ఉపాధ్యాయులు, 4 వ తరగతి ఉద్యోగుల కోరిక

హైదరాబాద్, ఏప్రిల్ 19: ఉపాధ్యాయ వృత్తికి చెందినవారు నాల్గవశ్రేణి ఉద్యోగులు దాదాపు 15 వేల మంది (వరంగల్ గిర్జి కాలీలో సమావేశమై, ధరలను తట్టుకోవాలని, కరువు భత్యమును బేసిక్‌యాల్యూ మీదికి జోడించాలని, తాత్కాలిక బోనస్‌గా రు 10 లు ఇవ్వాలనికోరారు.

సాధ్యమైనంత త్వరగా వేతన నిర్ణయ సంఘమును ఏర్పాటుచేయాలన్నారు

సభకు ఆంధ్రప్రదేశ్ సాల్‌గజెటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. శ్రీరాములు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు మీహిల్ షెల్, టి. కన్నప్ ప్రభృతులు చక్కగా సమర్థించారు. ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్షలను పరిశీలించే టీచరుగారి ప్రమాణము, జీతపు లరిక్షణలలో ప్రమాణము మొదలైన అన్నారు.

సభలకుగుంటకు పూర్వము పెద్ద ఊరేగింపు జరిగింది.

హిందీకి.... రెండు తరాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 : ఆఫీసులు హిందీ, భారత భాషలలోకి అనువదించవలసి ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు లోకసభలో చెప్పారు. అయితే అభాషా నేర్చుకోటానికి తగినప్పుడు బాగా ప్రయత్నం వచ్చిందని ఆయన చెప్పారు.

శ్రీ కె. కామరాజ్ (డి. ఎం. కె.): మీకిది సాధ్యంకాదు. హిందీ నేర్చుకోవటం దక్షిణాదివారు కెరటి తక్కువకాదు.

హిందీ జాతీయ భాష. కాబట్టి అన్నిచోట్ల దీనిని నేర్చుకోవటం అవసరం. లేక పోతే అదివారు ఆర్థికమంత్రిపై మాట్లాడుతూ శ్రీ కృష్ణమాచారి తెలియజేశారు.

అండ విరిగిపడి 64 మంది మృతి

ఎకరా, ఏప్రిల్ 18 : దక్షిణసుమత్రాలో మెడాజాబాద్ అండ విరిగిపడి 64 మంది మరణించారని అధికార వార్తాసంస్థ అంటారా ఇవాళ ప్రకటించింది.

అరణ్యంగా అందిన ఈ వార్త ప్రకారం ఈ ప్రమాదం మార్చి 30 వ జరిగిందని 29 ఇళ్ళు, ఒక విద్యుచ్ఛక్తి స్థంభమైనా ధ్వంసమైనాయని తెలిసింది.

హైదరాబాద్, ఏప్రిల్ 19: భారత రాష్ట్రపతి, ఆంధ్రప్రదేశ్‌లోని గవర్నరులు నిన్న ఏప్రిల్ 23 నుండి 26 వరకు హైదరాబాద్‌లో జరుగుతాయి.



విద్యారంగంలో అఖిల భారత ఉద్యోగాలు

విద్యాశాఖ ప్రతిపాదనకు స్థూలంగా రాష్ట్రాలసమ్మతి: 25, 26 లో ఢిల్లీలో చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19 :

విద్యారంగంలో అఖిలభారత ఉద్యోగాల విషయమై విద్యా మంత్రిత్వశాఖ రాష్ట్రప్రభుత్వాలకు కొన్నిప్రతిపాదనలను పంపించింది. ఈ ఉద్యోగాలలో అడ్మినిస్ట్రేటివ్ ఉద్యోగాలు, ఉపాధ్యాయుల ఉద్యోగాలు ఉన్నాయి.

ఏప్రిల్ 25 26 తేదీలలో రాష్ట్ర విద్యామంత్రులు ఇక్కడ సమావేశమవుతారు. అప్పుడు వారీ అఖిలభారత ఉద్యోగాల ఏర్పాటును గూర్చి చర్చిస్తారు. ఈ సమావేశాన్ని కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా ఏర్పాటుచేశారు.

ఇంచుమించు అన్ని రాష్ట్రాలు విద్యారంగంలో అఖిలభారత ఉద్యోగాలను ఏర్పాటుచేయటానికి సూత్రప్రాయంగా అంగీకరించాయి అయితే ఏయే వర్గాలకుచెందిన ఉద్యోగాలను ఇందులో చేర్చాలనే విషయమై అభిప్రాయ భేదాలు ఉన్నాయి. ఢిల్లీ సమావేశంలో రాష్ట్ర విద్యామంత్రులు ఈ సమస్యను పరిష్కరించగలరని భావిస్తున్నారు.

సమావేశంలో చర్చింపబడే ఇతర అంశాలు: దేశమంతటా ఒకే విధమైన విద్యా విధానాన్ని ప్రవేశపెట్టే సమస్య, ఉపాధ్యాయుల శిక్షణ, శాస్త్రవిద్య, పాఠ్యపుస్తకాలు, బాలికా విద్య, చతుర్థ ప్రణాళిక, ముందుకాలుల నాలోచించి చేసుకునే ప్రణాళికలకు విద్యా పథకాలను రూపొందించే సమస్యకు సంబంధించిన విషయాలు,

టీచర్, యు. పి, మధ్యప్రదేశ్, రాజస్థాన్ వంటి విద్యారంగంలో వెనుకబడిన రాష్ట్రాలకు ప్రత్యేక సహాయాన్ని యివ్వాలని శ్రీ చాగ్లా ఆలోచిస్తున్నట్టు తెలుస్తున్నది. ఉపాధ్యాయులకు హెచ్చింపబడిన వేతనస్కేళ్ళ ప్రకారం జీతాలను యివ్వటానికి, బాలికలవిద్యను అభివృద్ధిపరచటానికి, హాస్టళ్ళను నిర్మించటానికి సాయపడేందుకు వీలుగా ప్రత్యేకసహాయం యివ్వటానికి ఆయన ఆలోచిస్తున్నారు.

కొన్ని రాష్ట్రాలలో మెట్రిక్యులేషన్‌కూడా ఉత్తీర్ణులుకాని ఉపాధ్యాయులు ఉన్నారని తెలుస్తున్నది. ఉపాధ్యాయులకు కనీస విద్యార్హతలను విధించే సమస్యను విద్యామంత్రిత్వశాఖ పరిశీలిస్తున్నది.

దేశమంతటా విద్యాస్వరూపం ఒకే విధంగా ఉండాలనే సమస్యవిషయమై శ్రీ చాగ్లా ఇందులో పూర్తిగా కటువైఖరిని అవలంబించటం సాధ్యంకాదని, కాని పెకండరీ విద్యాప్రమాణం దేశమంతటా ఒకే విధంగా ఉండాలని, విశ్వవిద్యాలయాలకు వెళ్ళేముందు విద్యార్థులకు తగినంత శిక్షణ నికరాసం లభించాలని భావిస్తున్నారని తెలుస్తున్నది.

చతుర్థ ప్రణాళికలో విద్యా విధానాలను రూపొందించటంలో మొదటి మూడు ప్రణాళికల్లో బడి విద్యార్థుల సంఖ్యలో సాధించిన అభివృద్ధిని సమగ్రపరచటం, ప్రమాణానికి ప్రాధాన్యత నివ్వటం మార్గదర్శకంగా ఉండే సూత్రాలని తెలుస్తున్నది.

శ్రీ చాగ్లా నాయకత్వంలోని కేంద్రప్రణాళికాబృందం ఏప్రిల్ 24 వ తేదీన ఇక్కడసమావేశమవుతున్నది. 1966-80 నకు ఒకవిద్యా పథకాన్ని తయారుచేయటం ఈ బృందం యొక్కపని. దీనికి కొంతప్రాథమిక పనుంటుంది. ఈలోగా ఈ బృందం ఒక నివ్వింగ్ గ్రూపు తయారుచేసిన చతుర్థప్రణాళిక తాలూకు ముసాయిదా విద్యాపథకాన్ని పరిశీలిస్తుంది.

శ్రీ చాగ్లా భారతీయ, విదేశీ నిపుణులతో ఒక ఉన్నతాధికారసంఘాన్ని ఏర్పాటు చేయటానికి నిశ్చయించారు. ఈ సంఘం భారత విద్యాభివృద్ధిని గూర్చి మక్కువగా పరిశీలనచేస్తుంది. ఈసంఘాన్ని 'గమ' అభయరోగా ఏర్పాటు చేస్తారని అనుకుంటున్నారు. అక్టోబరు 1 వ తేదీనుండి సంఘం తనపని ప్రారంభిస్తుంది. 18 నెలల్లోగా తనపనిని పూర్తి చేస్తుందని భావిస్తున్నారు. అమెరికా, బ్రిటన్, రష్యా, ఫ్రాన్సు, జర్మనీలేకాక విద్యానిపుణులు సేవలను విద్యామంత్రిత్వశాఖ అభ్యర్థిస్తున్నట్టు తెలుస్తున్నది. ఈ సంఘానికి సాయపడటానికి యునెస్కో ఇద్దరు నిపుణులను పంపుతుంది.

ముందు ప్రణాళికను తన్నిట్లో ఉంచుకుని రచించే విద్యావిధాన విషయంలో ప్రణాళికా బృందానికి ఈ సంఘం సలహా సాయపడుతుంది.

శ్రీ చాగ్లా చేసిన ప్రకటనల ఆధారంగా విద్యామంత్రిత్వశాఖ ఉత్తర ప్రత్యుత్తరాల కోర్సులద్వారా ఉపాధ్యాయులకు శిక్షణ యివ్వటం, విద్యారంగంలో వెనుకబడిన రాష్ట్రాలకు సాయంగా కేంద్రం అధ్యర్యం వహించిన పథకాలను నిర్వహించటం. ముఖ్యంగా పాఠ్యపుస్తకాలను మెరుగుపరచటం, వివిధ రాష్ట్రాలలో పెక్కు పాఠశాలలను ఎన్నికచేసి వాటిని 'నమూనా పాఠశాలలు'గా తయారుచేయటం వంటి విషయాలలో విద్యా మంత్రిత్వశాఖ చర్యతీసుకుంటున్నది.

ఈ పథకాలు తృతీయ ప్రణాళికలోని మిగిలిన రెండు సంవత్సరాలలో అమలు చేయబడతాయి. చతుర్థప్రణాళికలో ఇవి ఒక భాగంగా ఉంటాయి. శాస్త్రవిద్య, నామమాత్ర పాఠ్యపుస్తకాలు — ఈ రెండు ప్రాజెక్టులకు ప్రస్తుతం ప్రాధాన్యత యివ్వబడుతున్నది. విద్యామంత్రిత్వశాఖ జాతీయ ప్రాతిపదికపై పాఠ్యపుస్తకాలను తయారుచేసి, వాటిని ప్రాంతీయభాషలలోనికి అనువదించేయటానికి రాష్ట్రాలకు పంపుతున్నది.

విశ్వవిద్యాలయాలపై పట్టిడిని తగ్గించటానికి పరికొన్ని పాలిటెక్నిక్కులు, బహుళ ప్రయోజన పాఠశాలను వెలకొల్పి వేర్పరు కోర్సులను ఏర్పాటుచేయాలని కూడా పంకల్పిస్తున్నారు.

మద్యనిషేధాన్ని రద్దుచేసే పనిలేదు

10 ఏళ్లలో దేశవ్యాప్తం చేయాలని చేక్‌చంద్ సంఘం నివేదిక

ఆంధ్రలో మార్పులపై కొన్నిసూచనలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:

మద్యనిషేధాన్ని తొలగించవలసిన అవసరమేదీ కన్పించలేదని పైగా కేంద్రప్రభుత్వం రాజ్యాంగంలోని ఆదేశసూత్రాలను గట్టిగా పాటించదగునని చేక్‌చంద్ కమిటీ తన నివేదికలో పేర్కొన్నది.

చాలరాష్ట్రాలు మద్యనిషేధం గురించి ఆలోచించినైనా ఆలోచించలేదుకాబట్టి పది సంవత్సరాలలో దేశమంతటికీ వర్తించేటట్లు నిషేధప్రయత్నప్రయత్నాలను విస్తరింపజేయవలెనని కూడా చేక్‌చంద్‌కమిటీసిఫారసుచేసినట్లు తెలుస్తున్నది.

కమిటీవారు నిన్ననే తమ నివేదికను ప్రభుత్వానికి అందజేశారు. మద్రాసు, గుజరాత్‌లలో మద్యనిషేధం అమలుపట్ల సంతృప్తి ప్రకటించారు. అచ్చట పరిస్థితులు ప్రభుత్వం అదుపుఆజ్ఞలలో వున్నవన్నారు. ఆయారాష్ట్రాలలో మద్యనిషేధవిధానాన్ని ఏమాత్రం మార్చవసరంలేదన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో

ఆంధ్రప్రదేశ్‌లోను, మైసూర్‌లోను ఆయాప్రభుత్వాలు అభిలషించగలపక్షంలో కల్లు మరికొంత ధారాళంగాలభ్యమయ్యేటట్లు చెయ్యవచ్చునన్నారు.

ప్రణాళికాసంఘం నియమించిన శాసనరీతిలన బృందంలో క్రిందివారు కలరు:

శ్రీ చేక్‌చంద్ (పంజాబ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి) అధ్యక్షుడు, శ్రీ ఎల్. ఎస్. శ్రీకాంత్ (కార్యదర్శి గాంధి స్మారకనిధి), డాక్టర్ ఏ. ఎస్. ఖుస్రో (ఆర్థికాభివృద్ధి సంస్థ అధికారి) సభ్యులు.

ఈ సంఘం మద్యనిషేధ నిబంధనలను సవరించగలదనే ఉద్దేశంతో మహారాష్ట్ర ప్రభుత్వం ముందుగానే కొన్నిమార్పులు తలపెట్టినట్లు తోస్తున్నది.

మహారాష్ట్రలో అక్రమంగా పారాయిబట్టీ పెట్టడం విశేషంగా వున్నదని, అందుచేత మద్యం పరిమాణవర్జనాన్ని సడలించవలని కమిటీవారు అభిప్రాయపడ్డారు.

40 సంవత్సరాలు పైబడినవారికి కొంత ధారాళంగా మద్యం పర్మిట్లు యివ్వదగునని 30-40 మధ్య వయస్సువారికి కొద్దిగా మాత్రమే మత్తుకలిగించేవాటికి పర్మిట్లు యివ్వదగునని యువకులకు మద్యం అలవాటు ఏమాత్రం కలిగించరాదని చేక్‌చంద్ కమిటీ అభిప్రాయపడింది.

మద్యం సేవించినారనే ఆరోపణపై అరెస్టు చెయ్యబడినవారిలో కొందరు శిక్షపడకుండా తప్పించుకొంటున్నందువల్ల నేరాన్ని కోర్టుల్లో నిరూపించేందుకు పనికిరాగల సాధనాలు ఉపయోగించదగునన్నారు.

మద్యనిషేధం అమలువల్ల 40 కోట్ల రూపాయల ఆదాయంపోయింది. అమలువ్యయం నాలుగుకోట్ల రూపాయలయినది. తక్కిన ప్రాంతాలలో కూడా నాదాయనిషేధం అమలు పరచితే 80 కోట్లరూపాయలవరకు ఆదాయం పోగలదు. అయితే అమ్మకంచన్ను, విలాసాలన్ను, కేంద్ర ఎక్సైజ్ డ్యూటీలు పెంచు ఈ లోటు తీర్చవచ్చునని కమిటీవారు అభిప్రాయపడినారు.

మద్యనిషేధం అమలుకు విడిపిబ్బంది అవసరమని కమిటీవారు భావించలేదు, రాష్ట్ర పోలీసులకే బాధ్యత అప్పగించదగునన్నది.

గ్రామస్థులు బాగా నిషాయిచ్చే పానీయాలు కోరడంలేదని, కొద్దిగా మత్తు కలిగించేవారికి సంతృప్తి నిస్తవన్నారు.

20 వ వంతు ఆల్కహాల్ వుండగల పారాయిని ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉత్పత్తిచేసి పలితాలు పరీక్షించదగునని సిఫారసు చేసినట్లు కూడా తెలుస్తున్నది.

ఏప్రిల్ 21 వ తేదీన రాజ్యసభ సమావేశం

మే 8 వరకు జరిగే ఏర్పాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19: రాజ్యసభ ఎన్నికలు జరిగిన తర్వాత ఏప్రిల్ 21 వ తేదీన రాజ్యసభ సమావేశమవుతున్నది. ఈఎన్నికల్లో 75 మంది ఎన్నికైనారు. వారిలో 44 మంది కొత్తవారు. మిగతా 31 మంది పాతసభ్యులే.

సభ మంగళవారంనాడు సమావేశమైనదంటనే ఈ సభ్యులు ప్రమాణస్వీకారం చేస్తారు.

రాజ్యసభ మే 8 వ తేదీవరకు సమావేశాలను జరుపుతుంది. ఈ సమావేశాలలో ఎక్కువగా అధికార వ్యవహారాలు ముఖ్యంగా ఆర్థిక బిల్లులు పరిశీలింపబడతాయి.

సభలో ప్రధాన ప్రతిపక్షంగా స్వతంత్ర పార్టీ నిలబడింది. సభలో స్వతంత్రపార్టీ సభ్యులు 13 మంది ఉన్నారు. ఇదివరలో కమ్యూనిస్టుపార్టీ ప్రధాన ప్రతిపక్షంగా ఉండేది. ఇప్పుడు కమ్యూనిస్టువర్గంలో 11 మంది సభ్యులు ఉన్నారు. వారిలో ఇద్దరు ఇండిపెండెంటు ఉన్నారు.

ఎన్నికల ముందు కాంగ్రెసు బలం 173. ఇప్పుడు కాంగ్రెసు బలం 167. మొత్తం సభలోని సభ్యులు 238 మంది (226మంది ఎన్నుకోబడినవారు, 12 మంది నామినేటెడ్ సభ్యులు.)

ఇప్పుడు సభలో పార్టీ బలాబలాలు : కాం—167, స్వ. పా—13, క—11, పి. ఎస్. పి—10, జ. సం—4, సో—3, ముస్లిలీగ్—2, ఏజెంట్సు, వర్కర్స్ పార్టీ—2, డి. ఎం: కె.1, రిపబ్లికన్—1, ఇం—12 నామినేటెడ్—12.

పిరిటో ముస్లిములు—29, సిక్కులు—8, క్రైస్తవులు—5, స్త్రీలు—20.

ఏప్రిల్ 21 వ తేదీన ప్రమాణ స్వీకారం జరిగే ఎన్నుకోబడిన సభ్యులలో కేంద్రకార్మిక, ఉద్యోగశాఖల మంత్రి శ్రీ డి. సంజీవయ్య, ఉక్కు, భారీ ఇంజనీరింగ్ శాఖల ఉపమంత్రి శ్రీ పి. పి. సే ఠీ, శ్రీ బయాబాయ్ పటేల్ (స్వ. పా) శ్రీ భూపేష్‌గుప్తా (కా) శ్రీ ఇందుభాయ్ దేశాయ్, డాక్టర్ అనూప్‌సింగ్, శ్రీ ఎస్ ఎస్. నానక్, శ్రీ ఏవీ. రాజాసాహెబ్, శ్రీ సదక్ ఆలీ, డాక్టర్ చంద్రశేఖర్ ప్రభృతులు ఉన్నారు.

సైప్రస్ వివాదం ఇంతలో తేలదు

సమితి మధ్యవర్తి టోమియోజో హెచ్చరిక

అంకారా, ఏప్రిల్ 19 :

"సైప్రస్ సమస్యా పరిష్కారం అసాధ్యంకాదుకాని ఇది తేలడానికి చాలాకాలం పట్టవచ్చు"అని సమితి మధ్యవర్తి సకారి టోమియోజో నిన్నరాత్రి ఇక్కడ హెచ్చరించారు.

శ్రీ టోమియా సైప్రస్‌లో టర్కిష్ ప్రజలనాయకుడు డాక్టర్ డెంకటాష్‌లో ఇక్కడ చర్చలు జరిపిన అనంతరం పత్రికా విలేఖరులతోమాట్లాడుతూ యిలాగంటిచెప్పారు. "నా సరళతవల్ల ఉపయోగం వచ్చింది. నేను డెంకటాష్‌ను కలుసుకొన్నాను. నా పరిష్కారమార్గానికి ఆయన సైప్రస్‌లో రేపు దక్షిణ విధానాన్నిచ్చారు. అయితే ఆయనను సైప్రస్‌ను సందర్శించమనేది నాపని కాదు. ఇంకనుటకు సైప్రస్ ఏవిధంగా విధి పద్ధతులైఖరి పరస్పర విరుద్ధంగా నడుచుంది. ఈ పరిస్థితుల్లో పరిష్కారం కుదరాలంటే అన్నివర్గాలవారు ఏదో కొంత దిగిరావాలి" అని టోమియోజో అన్నారు.

టర్కీ షరతు

సైప్రస్‌లో ఏకోపకరణపై ఏకరూప వ్యవస్థను అవలంబించి ఏ పరిష్కారాన్ని టర్కీ ఒప్పుకోదని టర్కిష్ ప్రధాని ఇస్మెట్ ఇనోనూ, ఏవిధ మధ్యవర్తిత్వ ప్రస్తావనలోనట్లు టర్కీ విదేశాంగమంత్రి సెర్దార్ సర్కిర్ పత్రికా విలేఖరులతో చెప్పాలు.

సైప్రస్ విషయం మాట్లాడటానికి ఇక్కడికి వచ్చిన సమితి మధ్యవర్తి ప్రధాన మంత్రి ఇనోను ఆయన కార్యాలయంలో కలుసుకున్నారు.

ఉప

ధాన్యం ఎగుమతిని వెంటనే ఆపాలి

ధరను పెంచాలని రాష్ట్రప్రభుత్వానికి ఉత్పత్తిదార్లు, రైసుమిల్లర్ల విజ్ఞప్తి

విజయవాడ, ఏప్రిల్ 17: ఇతర రాష్ట్రాలకు ధాన్యం ఎగుమతిని వెంటనే ఆపివేసి సిందిగాను, ధాన్యం ధర మణుగు ఒకటికి రు 15 లకు పెంచవలసిందిగాను - ఆంధ్ర ప్రదేశ్ ధాన్యం ఉత్పత్తిదార్ల, రైస్‌మిల్లర్ల సమావేశం రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది.

రైసుమిల్లుల పరిశ్రమను, ఆహారధాన్యాల వ్యాపారాన్ని జాతీయం చేయవద్దని కేంద్ర ప్రభుత్వానికి ఈ సమావేశం విజ్ఞప్తి చేసింది.

ఈ సమావేశం ఆమోదించిన తీర్మానాలలో ఇవీ యిలావుంది. "ఇతరరాష్ట్రాలకు ధాన్యం ఎగుమతిచేయడం ఫలితంగా రైసుమిల్లులు మూతపడుతూ నిరుద్యోగసమస్య తలెత్తుతున్నది. ప్రభుత్వం పిల్లయించిన ధాన్యధర రైతులకు లాభదాయకంగా లేదు. ఈ ధరను మణుగు ఒకటికి రు 15 లకు పెంచవచ్చు. వ్యవసాయపు పనిముట్లు, ఎరువులు, మంచి విత్తనాలు రైతులకు సకాలంలో అభ్యమయేట్లు రాష్ట్రప్రభుత్వం చూడాలి.

తగినన్ని వ్యాగనులు సప్లై అయ్యేట్లు షెడ్యూల్డు బ్యాంకులు యిచ్చే ఋణాలపై వడ్డీలద్వారా వసూలు చేసే నిర్వధానను కేంద్ర ప్రభుత్వము తొలగించాలి.

మాజీమంత్రి విమర్శ

రాష్ట్ర వ్యవసాయశాఖ మాజీమంత్రి, పి. పి. ఉపాధ్యాయుడు అయిన శ్రీ పి. తిమ్మారెడ్డి కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆహారధాన్యం సేకరణ విధానాన్ని, ముఖ్యంగా ధరల నిర్ణయించటాన్ని విమర్శించారు.

ఆంధ్రప్రదేశ్ ధాన్యం ఉత్పత్తిదారుల, రైసుమిల్లర్ల సమావేశాన్ని నేడిక్కడ ప్రారంభిస్తూ ఆయన ఇలా అన్నారు. ధాన్య సేకరణ ధరలు-ఆహారధాన్యాల ఉత్పత్తి ఖర్చుకు, ఆతరువాత ధాన్యాన్ని బియ్యం చేయడానికయ్యే ఖర్చుకు ఏమిసంబంధము లేకుండావున్నవి. ఎరువులు మొదలైనవాటి ధరలు పెరిగినందున, వ్యవసాయకూలీలకు ఎక్కువ వేతనాలు చెల్లించవలసి వచ్చినందున, అధికపన్నులు చెల్లించవలసి వచ్చినందున ఆహారధాన్యాల ఉత్పత్తి ఖర్చు పెరిగింది. గనుక, ఆహారధాన్యాలధరలను నిర్ణయించేటప్పుడు ప్రభుత్వము ఈ విషయాలన్నిటిని ఆలోచించటము అవసరము.

రైసుమిల్లుల జాతీయం విషయంలో కొంచెము జాగ్రత్తగా వ్యవహరించడం అవసరము. అన్నిమిల్లులను జాతీయం చేయడానికి ముందు ప్రయోగాత్మక చర్యగా కొద్ది మిల్లులను ప్రభుత్వం తీసుకోవచ్చు, ఆంధ్రప్రదేశ్‌లో వున్న రైసుమిల్లులన్నీ దాదాపు రైతులవే. వ్యవసాయపు పనులులేనిసమయంలో పనిచేసుకోవటానికి ఈ మిల్లులు రైతులకు వుపయోగపడుతున్నవి. గనుక రైసుమిల్లుల జాతీయకరణ విషయంలో జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం."

"4 కోస్తా జిల్లాలలో చాలా మిల్లులు కొంతకాలంపాటు మూసివేయబడినవి. ప్రభుత్వం వాటిని తీసుకొని నిర్వహించడంద్వారా, మిల్లుల నిర్వహణలోని సాధకబాధకాలను తెలుసుకోవాలి. సక్రమ నిర్వహణకు తగిన సిబ్బందిని చేకూర్చుకున్నతరువాత, రైసుమిల్లులను జాతీయం చేయడంగా నిర్వహించాలనే నేను కోరుతున్నాను. బియ్యంమిల్లు పరిశ్రమను ఉత్పత్తిదారుల చేతుల్లో వేసేందుకు ప్రభుత్వ విధానంగా వుండాలి. చక్కెర ఫ్యాక్టరీల విషయంలో చెఱకు ఉత్పత్తిదార్లకు ఎక్కువ ప్రాధాన్యత నిస్తున్నట్టుగానే రైస్ మిల్లుల విషయంలో పరిశుద్ధత్పత్తిదారులకు స్థానం యివ్వాలి. ఇప్పుడున్న సహకార సంస్థలు రాజకీయ ముఠాతత్వాలపై పనిచేస్తున్నవేకాని చిత్తశుద్ధితో పనిచేయడం లేదు."

సమావేశానికి అధ్యక్షతవహించిన శ్రీ వడ్డే శోభనాద్రిచౌదరి మాట్లాడుతూ ఇలా అన్నారు: "ఆంధ్రప్రదేశ్‌లో వందధాన్యం రాష్ట్రప్రజలకు సరిపోగా, ఇతర రాష్ట్రాలకు దాదాపు 10 లక్షల టన్నుల బియ్యం పరఫరా అవుతున్నవి. నేటి ఆర్థిక పరిణామాల దృష్ట్యా, లోటు బడ్జెట్‌వల్ల నోట్ల చలామణీవల్ల అన్నివస్తువుల ధరలు అనేక రెట్లు పెరిగిపోయాయి. అన్నివస్తువుల ధరలతోపాటు భూమిశిస్తు కూడా పెరిగింది. కాబట్టి పిట్టన్నిటిని దృష్టిలో పెట్టుకొని ధాన్యం ధరను నిర్ణయించవలసి వచ్చినప్పుడు బస్తా 1 కి కనీసం రు 28 లు నిర్ణయించడం భావ్యంగా వుంటుంది. బియ్యం వ్యాపారానికి యిటీవల ప్రభుత్వం చేసిన నిబంధనలు, నిర్బంధాలు; సేకరణ విధానాలు నడలించి వ్యాపారులకు యిబ్బంది కలుగకుండా చూడాలి."

అంతకుముందు అధ్యక్ష సంయోధ్యక్షుడు శ్రీ పాటూరి గోపాలకృష్ణయ్య స్వాగతోపన్యాసమిస్తూ, ప్రభుత్వ విధానాలు రైతును కృంగదీస్తున్న వన్నారు. ఆయన ఇంకా యిలా అన్నారు: "రైతులు, రైసుమిల్లు వ్యాపారులు సమైక్యభావంతో వ్యవహరించడం ఎంతైనా అవసరం. రాష్ట్రంలో సంవత్సరానికి 6500 రైసుమిల్లులకు చేతినిండా పనికలేక కొన్ని మూతబడుతాయి. రైసుమిల్లర్లలో నూటికి 90 మంది యింతో అంతో భూమి వున్నవారే. ధాన్యోత్పత్తిదారులకు, రైస్ మిల్లర్లకు ఎప్పుడూ అవినాభావ సంబంధమున్నది. ఆహార ధాన్యాల ధరలుపెరుగుదలకు రైసుమిల్లర్లే కారకులని విమర్శించడం జరుగుతున్నది. నిజానికి వారేమీ బాధ్యులుకారు. గత ఏడాది కేంద్రమంత్రి శ్రీ ఎస్. కె.పాటిల్ చేసిన సూచనమేరకు-అనగా 2½ లక్షల టన్నులకుగాను ఒకలక్ష 70 వేలటన్నుల బియ్యాన్ని రైస్ మిల్లర్లు మందరము బచ్చీకంగా స్వీకరించి సరఫరాచేశాము. ప్రభుత్వం ప్రకటించిన అంతిమధరకాలం మనరాష్ట్రంలో ఆహారధాన్యాల వంట మొత్తంమీద 34 లక్షల టన్నులు కాగలదని అంచనా. పండినపంట మాత్రం 30 లక్షల టన్నులు. ఇందులో రాష్ట్ర అవసరాలకు 26½ లక్షల టన్నులు కావలసి వున్నందున మిగులు 3½ లక్షల టన్నులుమాత్రమే వుంటుంది. ఈ కొద్ది మిగులు అప్పుడే ప్రభుత్వభాగాన పైగ్రేటు రంగంలో కలిసి రాష్ట్రం వెలుపలకు వెళ్లిపోయింది. ప్రతిసంవత్సరం సుమారు 2 లక్షల టన్నులు పాతధాన్యం మార్కెట్‌లో వుండేది. ఈ సంవత్సరం పాతధాన్యం లేకుండపోయింది. ఇవే ధరల పెరుగుదలకు ప్రబలకారణాలు. ధరల పెరుగుదలకు నిర్దిష్ట విధానంలేని ప్రభుత్వచర్యలే కారణమనీ చెప్పడం సాహసంకాదు.

రైసుమిల్లులను జాతీయం చేస్తామనడం నిజానికి సంతోషమైన విషయంకాదు. దేశంలో పైగ్రేటురంగంలో ఎన్నో లాభపరిశ్రమలుండగా, ఈ మధ్యరకం ప్రజానీకపు పరిశ్రమను జాతీయం చేయడానికి ప్రభుత్వం ఎందుకు తొందరపడుతున్నదో బోధపడటంలేదు. రైసుమిల్లు పరిశ్రమను జాతీయంచేస్తే మిల్లర్లకు వృత్తులు పోవడమేగాక ధాన్యోత్పత్తిదారులుకూడా అనేక కష్టనష్టాలకు గురవుతారు. కాబట్టి ధాన్యోత్పత్తిదార్లు, రైసుమిల్లరు ఏకమై ప్రభుత్వం తొందరపాటును ఎదుర్కోవడం అవసరం."

ఆంధ్రప్రదేశ్ రైసుమిల్లర్ల సంఘం కార్యదర్శి శ్రీ అడుసుమిల్లి సుబ్బారావు సమావేశంవారికి ఒక నివేదికను సమర్పిస్తూ ఇలా అన్నారు.

"మేము ప్రతిసంవత్సరం అక్టోబరులోగా ఆహార విధానాన్ని నిర్ణయించవలసిందిగా అనేక విజ్ఞప్తులద్వారా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలను కోరాము. అట్టి విధానాన్ని ఇంతవరకు ఆమలుపరచలేదు. 'లేవీ' ఉత్పత్తుల మినహాయింపులేకుండా రాష్ట్రంలోని అందరికా సమానంగా వర్తింప జేయవలసినదిగా కూడా కోరాము. కాని ఈ విషయంలో ప్రభుత్వం స్థిరమైన విధానాన్ని అమలుపరచడంలేదు. అంబా జిల్లా అధికారులు తమ యిష్టంవచ్చినట్టుగా 'లేవీ' ఉత్పత్తుల అమలు జరుపుతున్నారు.

ధాన్యోత్పత్తిని పెంచుటకు రైతుకు తగిన ప్రోత్సాహం యివ్వవలసిన అవసరం ఎంతో వున్నది."

సన్నకారు రైతులకు రు 50 లక్షల ఋణం

వడ్డీ లేకుండా యివ్వదలచినట్టు చిరుమామిళ్లలో ముఖ్యమంత్రి వెల్లడి

నరసారావుపేట, ఏప్రిల్ 17: ఈ ఏడాది రాష్ట్రప్రభుత్వం సన్నకారు రైతులకు వడ్డీ లేకుండా రు 50 లక్షలను ఋణంగా యివ్వటానికి సంకల్పించిందని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు. ఈ ఏడాది సహకార సంఘాలద్వారా రైతులకు రు 18 కోట్ల ఖరీదైన ఎరువులు ఇవ్వబడినాయని ఆయన తెల్పారు.

ఈ సమావంలోని చిరుమామిళ్ళ గ్రామంలో నిన్నరాత్రి ఒక బహిరంగ సమావేశం జరిగింది. అందులో మాట్లాడుతూ ఆయన ఆంధ్రకు అన్ని రకాల సాధన సంపత్తి ఉన్నదని, అందరూ ఉత్సాహంతో సమిష్టి కృషిని చేస్తే దేశంలో ఎవరూ కూడా ఆంధ్రులకు సాటిరాలేరని తెల్పారు.

ప్రజలు తమ వోటింగు హక్కును పద్దెనియోగ వరచాలని ఆయన కోరారు. వచ్చే పంచాయతీ ఎన్నికలలో తగిన వారికి వోట్లు వేయాలని ఆయన గ్రామస్థులకు విజ్ఞప్తి చేశారు.

ప్రణాళికా రచనలో లోపాలున్న సంగతిని ఆయన ఒప్పుకున్నారు. ప్రణాళికల నిర్వహణలో కొద్ది మంది కోట్ల కొలది రూపాయలను జేబులు నిండా నింపుకుంటున్నారని, ప్రభుత్వం అట్టి వారిని బైటికి లాగటానికి శాయశక్తులా ప్రయత్నిస్తున్నదని ముఖ్యమంత్రి తెల్పారు.

రథంలో ఊరేగింపు

ప్రారంభంలో శ్రీయుతులు బ్రహ్మానందరెడ్డి, గురుమూర్తి, ఆలపాటి, బ్రహ్మయ్య సిద్ధారెడ్డి, తిమ్మారెడ్డి, వెంకటరెడ్డి, గార్లపాటి విద్యుద్రీపాలు, ఇతర అలంకారాలతో శోభాయమానంగా వెలుగొందుతున్న ఒక రథంలో వూరేగించి తీసుకుని వెళ్ళారు. యాభైమంది గ్రామాన్ని తోరణాలు, దీపాలతో అలంకరించారు. వూరేగింపు జరుగుతూ ఉన్నంతసేపు బాణా సంచా కాల్చారు. పొరుగు గ్రామాల నుండి వచ్చిన వేలాది మంది ప్రజలు కూడా రథ బ్రహ్మాండమైన వూరేగింపులో పాల్గొన్నారు.

చిరుమామిళ్ళ శ్రీమతి రాఘవమ్మ పుట్టినిల్లు. చిరుమామిళ్ళ గ్రామానికి అల్లుడైన శ్రీ బ్రహ్మానందరెడ్డికి గ్రామస్థులు బ్రహ్మాండమైన స్వాగతం ఇచ్చారు.

రాత్రి 12 గంటలవరకు గ్రామస్థులంతా నాయకుల ఉపన్యాసాలను శ్రద్ధగా విన్నారు. శ్రీమతి రాఘవమ్మ ఇతర స్త్రీలతో పాటు ప్రజల మధ్య కూర్చుని సభా వ్యవహారాలను తిలకించారు.

వూరేగింపుమూడు గంటలసేపు జరిగింది.

కుమారి జాన్సీరాణి, ఉషారాణి, జేబీ రాణి ప్రార్థనతో సభ ప్రారంభమైంది. శ్రీ జె. డేనియల్, శ్రీ ఎన్. రాజారావు నవరత్నాలను చదివారు. అంతకు ముందు షేక్ ఏజెం, బృందం వారి నాదస్వరం కచ్చేరి జరిగింది. శ్రీ ఎన్. విశ్వేశ్వరరావు స్వాగతోపన్యాసాన్ని చదివారు.

ప్రదేశ్ కాంగ్రెసు సంయోధ్యక్షుడు శ్రీ బ్రహ్మయ్య యువకులు శ్రీ బ్రహ్మానందరెడ్డి అడుగు జాడలలో నడిచి తమ వ్యక్తిత్వాలను వెలగబెట్టాలని కోరారు. కాంగ్రెసు అందుగా నిలవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రదేశ్ కాంగ్రెసు సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి వాగ్దేయ సంటలు విషయంలో అధునిక సేద్య పద్ధతులను వేర్పుకోవటానికి ఆంధ్ర రైతులను ఇతర ప్రాంతాలకు పంపాలని సూచించారు. శ్రీ బి. పి. గురుమూర్తి, శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య, శ్రీ సిద్ధారెడ్డి స్వతంత్ర పార్టీని విమర్శించారు. (స్వ. వి.)

ఇంజనీరింగు విద్య

వెలకు 120 రూ॥ నుండి 220 రు. జీతములుగల టెలిఫోను ఆపరేటర్లుగను, టెలిగ్రఫిస్టులుగను, సైలింగ్ ఆపరేటర్లుగను, సిగ్నలర్లుగను, అసిస్టెంటుస్టేషనుమాస్టర్లుగను, P.U.C, S.S.L.C; H.S.C; and Matric Pass or failed (boys&girls) శిక్షణ పొందుటకు కావలెను. 50 N.P.,లు M.O పంపిన ప్రాస్పెక్టస్‌పంపబడును. Principal.

B. T. & T. T. College,
6/17 Line, Brodipet, Guntur-2.

SVS BRAND

యస్. వి. యస్. కాఫీ & జనరల్ స్టోర్సు,
2 సెంటు రోడ్, గవర్నరుపేట,
విజయవాడ-2.

అత్యుత్తమ నీలగిరి కాఫీ గింజలతో తయారు చేయబడిన యస్. వి. యస్. బ్రాండ్ కాఫీ పొడి, అన్ని రకముల కాఫీ గింజలు హోల్‌సేల్ మరియు రిటెయిల్‌గాను, చీరా మరియు ఫ్యాన్సీ సామానులు మార్వాడీ సరసమైన ధరలకు లభించును.

శనగపల్లి వెంకటేశ్వర్లు, ప్రొప్రయిటరు.

SWASTIK



పుష్పం మీ అదృష్టం చెప్పును

మీ భవిష్యత్తులో ఏమి జరుగనున్నదో, మీరు తెలుసుకోదగోరితే, ఒక పోస్టు కార్డుపై మీ కిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, వెంటనే వ్రాసిపంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మీపేరు గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలో మీ అదృష్టము, లాభ నష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగును, మీ ఉద్యోగ విషయంలో పంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, ఇతి వృత్తములు, రాబడి, అప్పులు, దుర్వ్యాపారం మొదలగువాటిని గురించి పుష్పముగా మాసవారీగా వ్రాసి రూ॥ 1-25 లకు మాత్రము పి. సి. గా పంపగలము. (పి.సి. కార్డులు ప్రత్యేరం) పుష్పం (గ్రామములేదా పట్టణములలో శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూర్తిపై పంపబడును. మీకు నచ్చినా పోగుట్టా తృప్తిగా నుండని యెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించుచూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Shree Swami Satyanarain Jyotish Ashram
(APM) JULLUNDUR CITY. (P. B.)

క్రీడారంగం

డేవిస్‌కప్ టెన్నిస్:

తూర్పుమండలం ఫైనల్లో భారత్: ఫిలిప్పీన్స్‌తో పోటీ

సైగాన్, ఏప్రిల్ 18: డబుల్స్ మ్యాచిలోకూడా భారత్ గెలుపొంది తద్వారా దక్షిణ వియత్‌నామ్‌పై 3-0 మ్యాచిల ఆధిక్యత సంపాదించి, డేవిస్‌కప్ టెన్నిస్ ఆసియా మండలం ఫైనలులో ఫిలిప్పీన్స్‌లో పోటీ చేసే అర్హతసంపాదించుకొన్నది.

నేడు జరిగిన డబుల్స్ మ్యాచిలో భారతీయులు ప్రేమ్‌జిత్‌లాల్, జయదీప్ ముఖర్జీలు దక్షిణ వియత్నామ్ ఆటగాళ్ళు హోవాన్, లూహోంగ్ దుక్‌లపై 4-6, 6-4, 6-3, 6-4 గేములతో గెలుపొందారు.

ఈ పోటీ ఆరంభమయ్యేసరికి ఎండ మండిపోతున్నది. నాల్గవ సెట్ ప్రారంభమయ్యేసరికి సూర్యాస్తమయమైంది. విద్యుద్దీపకాంతిలో ఆట కొనసాగింపబడు.

మొదటి రెండు సింగిల్స్ మ్యాచీలను భారత్ నిన్న గెలుచుకొని వున్నది. మిగిలిన రెండు రివర్స్ సింగిల్స్ ఆదివారం జరుగుతవి. వాటి ఫలితంతో నిమిత్తం లేకుండానే భారత్ గెలిచినట్లు.

భారత ఫుట్‌బాల్ ఆటగాళ్ళకు శిక్షణ

ఒలింపిక్ ముందు పోటీకి, ఆసియాపోటీలకుసన్నాహం

బొంబాయి, ఏప్రిల్ 18:—ప్రపంచ ఒలింపిక్ ఫుట్‌బాల్ పోటీలో పాల్గొనేందుకు అర్హత యివ్వగల మ్యాచీకి (ఇది టోపాస్‌లో సర్వత్రా జరుగనున్నది) భారత్ జట్టును ఎన్నుకొనే సందర్భంలో ఏప్రిల్ 24 వ తేది నుంచి కలకత్తాలో 33 మందికి శిక్షణ యివ్వదలచారు. టెల్‌అవీవ్‌లో జరిగే ఆసియాకప్ ఫుట్‌బాల్ టూర్నామెంటుకు కూడా ఈ జట్టు పంపబడుతుంది.

పై 33 మందిలో ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులు పేరిట ఎన్నుకోబడినవారు—సలీం, నయూం. సాలే, అప్జల్, యూసఫ్‌ఖాన్, మహమ్మద్ యూసఫ్.

రైల్వేస్‌నుంచి అప్పలరాజు ఎన్నికైనారు.

ఆసియా యువజన ఫుట్‌బాల్

భారత్‌పై బర్మా గెలుపు

సైగాన్, ఏప్రిల్ 18: ఆసియా యువజన ఫుట్‌బాల్ పోటీలు నేడిక్కడ ప్రారంభమై "బి" వర్గం మ్యాచీలు కొనసాగినవి.

బర్మా భారత్‌ను 3-0 గోలులతో ఓడించగా మలేసియా, దక్షిణ వియత్‌నామ్‌పై 4-0 గోలులతో గెలుపొందింది.

భారత జట్టులో బాబ్‌సెన్ లెఫ్ట్ మీర్ కాశీం, ఇన్‌సైడ్ లెఫ్ట్ బషీర్ ప్రతిభావంతంగా ఆడినారు.

అరుప్పుకోటలో కాంగ్రెస్ విజయం

అరుప్పుకోట, ఏప్రిల్ 18: కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కాశీనాథదురై అరుప్పుకోట నియోజక వర్గమునుండి లోకసభకు ఎన్నికైనారు. వారితో పోటీచేసిన ఫార్వర్డ్‌బ్లాక్ అభ్యర్థి శ్రీ వేలాయుధనాయర్‌కంటే 7077 ఓట్లు అధికముగా వచ్చాయి.

ఈ స్థానము 1952 నుండి ఫార్వర్డ్ బ్లాక్ వాయకుడు శ్రీ ముత్తురామలింగతేవార్ చేతుల్లోనే వుంది. శ్రీ తేవార్ మృతివలన ఈ ఉపన్నికి జరిగింది.

ఫలితము వివరాలు:

మొత్తము పోలైనవోట్లు 2,92,451. మొత్తము వోటర్లు 4,88,274 శ్రీ కాశీనాథదురై (కాంగ్రెసు) 1,38,358.

శ్రీ వేలాయుధనాయర్ (ఫార్వర్డుబ్లాక్) 1,31,281.

శ్రీ జి. లక్ష్మణ సుబ్బరాజులు (ఇం) 9,348.

శ్రీ కరుప్పస్వామి (ఇం) 3,952 చెల్లని వోట్లు: 9,512.

శ్రీ కాశీనాథదురై ఎన్నికైనట్లు ప్రకటించబడింది. చివరి ఇద్దరు అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారు.

శ్రీ కామరాజు హర్షం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18: కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్ అరుప్పుకోట నియోజక వర్గమునుండి లోకసభకు జరిగిన ఉపఎన్నికలో కాంగ్రెసుఅభ్యర్థి విజయవార్తను విని సంతోషము వెల్లడించారు. శ్రీ కామరాజ మద్రాసునుంచి ఇనాలే ఇక్కడికి చేరారు.

పార్లమెంటుకు మొట్టమొదటి సారిగా కాంగ్రెసు అభ్యర్థిని గెలిపించినందుకు శ్రీ కామరాజ అరుప్పుకోట నియోజకవర్గము ప్రజలను అభినందించారు.

ఆంధ్రప్రదేశ్ సవరణ చట్టానికి రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18: ఆంధ్రప్రదేశ్ ప్రాంత గిరిజనుల ఋణవిమోచన (సవరణ) రెగ్యులేషన్‌ను రాష్ట్రపతి ఆమోదించారు.

ఈ సవరణ సమవరించి గిరిజన ఋణగ్రస్థులకి వ్యతిరేకముగా డిక్రీ ఇచ్చినప్పుడు చరాస్తి, పశువులు, వివాహసామాన్లు జప్తుకోర్టులు వుత్తర్వు ఇవ్వటానికి వీలులేదు.

మదరాసు వార్తలు

శ్రీదేవి కరుమారి అమ్మన్ దేవాలయం

మహాకుంభాభిషేకం ధ్వజస్తంభం ప్రతిష్ఠ

మద్రాస్, ఏప్రిల్ 18: శ్రీదేవి కరుమారి అమ్మన్ మహాకుంభాభిషేకము 1964 జూన్ 19 వ జరుపుటకు నిశ్చయించబడింది. ఆరోజున 36 అడుగుల ఎత్తు ధ్వజస్తంభం ప్రతిష్ఠ గూడా జరుగుతుంది. రాజగోపురం ఎత్తు 57 అడుగులు, దీని నిర్మాణమునకు రు 1.25 లక్షలు ఖర్చు అవుతుందని అంచనా.

కంచి కామకోటి పీఠాధిపతి ఈ పుత్తవాల్లో పాల్గొనమన్నారు. కుంభాభిషేకం పుత్తవానికి అధ్యక్షత వహించడాన్ని ముఖ్యమంత్రి శ్రీ యం. భక్తవత్సలం అంగీకరించారు.

ఇటీవల దాదాపు 30 మంది రిపోర్టర్లు తిరువేర్కాడు వెళ్లి స్వయంగా రాజగోపురం నిర్మాణ ప్రగతిని గమనించి శ్రీ దేవి కరుమారి అమ్మన్‌ను దర్శించుకున్నారు.

తిరువేర్కాడు మద్రాస్‌కు 12 మైళ్ల దూరములో పూనమల్లి హైరోడ్‌లో వున్నది.

దర్శనము అనంతరము రిపోర్టర్లకు శ్రీ వేదపురీశ్వరర్ దేవాలయమును చూపించబడింది. తరువాత అగస్త్యుని కోర్కెపైన వేద పురీశ్వరుడు అమ్మవారి సమేతముగా తిరువేర్కాడులో వెలసింది విశదము చేయబడింది. ఈ ప్రఖ్యాత దేవాలయంలో శివపార్వతులు గజోత్సవంలో లోకేశ్వరులకు ప్రదక్షిణము వస్తున్న దృశ్యము అపూర్వము మరెక్కడ ఇల్లాంటి చూడము.

అసుర సంహారార్థము శ్రీ మురుగన్ తమ మాతృదేవతనుండి 'వేల్'ను మార, పద్మములను తిరువేర్కాడులోవే స్వీకరించినట్లు పురాణాల ద్వారా తెలుస్తుంది.

మద్రాస్ హైకోర్టు

మద్రాస్, ఏప్రిల్ 19: శ్రీరామనవమి ఆయినందున ఏప్రిల్ 20 వ తేదీన మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తులు మధ్యాహ్నం 2-30 లకు పోజరవుతారు. రిజిస్ట్రారు కార్యాలయాన్ని 2 గంటలకు తెరుస్తారు.

శ్రీరామనవమి వుత్సవములు

మద్రాస్, ఏప్రిల్ 19: రేపుమధ్యాహ్నం 12 గంటలకు నెం 6 రాబిన్‌సన్‌పార్కు కంచిలో శ్రీ యం. సుబ్బారావు నివాసములో సీతాకల్యాణము, పాయంత్రము శ్రీ కె. వి. రామచంద్రన్, శ్రీ పి. తంబయ్యరెడ్డిగార్లచే భజన జరుగుతుంది.

శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవస్థానములో శ్రీరామనవమి వుత్సవాల సందర్భమున 20 వ తేదీ సా. 6-30 లకు కొల్వాల్‌చావడిలో కె.టి.ఎస్.టి. పాఠశాల బాలికలచే సంగీతకచేరీ జరుగుతుంది. 21 వ తేదీనుండి మే 2 వ తేదీవరకు శ్రీమతి శివానంద విజయలక్ష్మిచే శ్రీమద్రామాయణ త్రివేణి ఉపన్యాసములు, మే 3 వ పైవారిచేతనే 'భక్తమీరా' ఉపన్యాసము, మే 4 వ కె.టి.ఎస్.టి పాఠశాల బాలికల సంగీతము, మే 5 వ తేదీన శ్రీ జయ అండ్ విజయబృందంచే సంగీతము, 6 వ తేదీన శ్రీ యల్. సుందరం వేణుగానము, మే 7 వ తేదీన కుమారి వి.బి. కనకదుర్గ అండ్‌పార్టీచే సంగీతకచేరీలు జరుగుతాయి.

ఎన్నిక దావాల్లో రాష్ట్ర మంత్రుల ఆక్షేపణలు

త్రోసివేస్తూ ట్రిబ్యునల్ వుత్తర్వు

హైదరాబాద్, ఏప్రిల్ 18: పిఠంగిపురం నియోజకవర్గమునుండి శాసనసభకు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఎన్నిక చెల్లదంటూ శ్రీ సి. హెచ్. సుబ్బారావు అనే ఓటరు దాఖలుచేసిన అర్జీకి వ్యతిరేకముగా ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తరఫున తెలుపబడిన ప్రాథమిక ఆక్షేపణలను త్రోసివేస్తూ రిటైరు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఎ. శ్రీనివాసాచారితో కూడిన ఏకసభ్య ఎన్నికల ట్రిబ్యునల్ వుత్తర్వులిచ్చింది. ఎలెక్షన్ ట్రిబ్యునల్‌ను పునర్నిర్మించవలసిన అవసరం లేదని కూడా ట్రిబ్యునల్ నిర్ణయించింది.

తాండూరు నియోజకవర్గమునుండి ప్రజానికల మంత్రి డాక్టరు యం. చెన్నారెడ్డి ఎన్నిక చెల్లదంటూ ఓడిపోయిన అభ్యర్థి శ్రీ చంద్రశేఖర్ దాఖలుచేసిన అర్జీకి వ్యతిరేకంగా తెలుపబడిన ఆక్షేపణలను గూడా త్రోసివేశారు.

ఇక ఈ రెండు ఎన్నిక దావాలలో విచారణ ప్రారంభమవుతుంది.

ఎలెక్షన్ కమిషన్‌ద్వారా పునర్నిర్మాణము జరుగకుండా ట్రిబ్యునల్సు కేసుల విచారణను కొనసాగించడానికి వీలులేదని శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ చెన్నారెడ్డి తరఫున వాదించబడింది.

గవర్నర్ మేధీకి మద్రాస్ పౌరుల వీడ్కోలు

మద్రాసు, ఏప్రిల్ 19: మద్రాసు గవర్నర్‌పదవినుండి విరమించి అస్సాంకు వెళ్లిపోతున్న సందర్భంగా శ్రీ కిమ్మిరాస్ మేధీకి మద్రాసు పౌరులు గత సాయంత్రం వీడ్కోలు చెప్పారు. (శ్రీ మేధీ మే 3 వ తేదీన అస్సాం బయలుదేరి వెళ్లుతారు.)

ఈ సందర్భంగా మద్రాసు పౌరసంఘం వారు శ్రీ మేధీ గౌరవార్థం ఉడ్‌లాండ్స్ హోటల్‌లో ఏర్పాటు చేసిన తేనీటి విందుకు 200 మందికి పైగా అభిమానులు హాజరయ్యారు. గవర్నర్ శ్రీ మేధీ దాగానే వారిని సంఘ కార్యదర్శి శ్రీ జి. వరదప్ప స్వాగతం పలికి, సంఘ సభ్యులను పరిచయం చేశారు. తదుపరి సభలో నగర పౌరసంఘాధ్యక్షుడు శ్రీ రబ్బుస్వామి, ఎస్. కృష్ణస్వామి నాయుడు స్వాగతం చెబుతూ, పరిపాలనా దక్షతలో గవర్నర్ మేధీ ప్రజలకు ప్రీతిపాత్రుడయ్యారనీటూ, గవర్నర్‌పట్ల మద్రాసు ప్రజల కృతజ్ఞతను వెల్లడించారు. గవర్నర్ దంపతులకు దీర్ఘాయురారోగ్య సంతోషాల నాకాంక్షిస్తూ వ్రాసిన "వీడ్కోలు పత్రాన్ని" శ్రీ వరదప్ప చదివి గవర్నర్‌కు సమర్పించారు. "ప్రజల కష్టాలను సానుభూతితో తెలుసుకోవడం, నిరాడంబరత, అందరికీ అందుబాటులో వుండటం ఈ గుణాలు గవర్నర్ మేధీని సామాన్య ప్రజలకు కూడా ప్రీతిపాత్రుని జేశాయి." అని వీడ్కోలు పత్రంలో పేర్కొనబడినది.

మద్రాసు పౌరసంఘం వారికి కృతజ్ఞతాభివందనలను తెలియజేస్తూ గవర్నర్ ఇలా అన్నారు: "గవర్నర్‌గా నేనిక్కడికి వచ్చిన మొదటిరోజునే కొత్తవాణ్ణి" అని నాకనిపించలేదు. అస్సాంలోని ఆధ్యాత్మిక, సాంస్కృతిక సాంప్రదాయాలే ఇక్కడి ప్రజల సాంప్రదాయాలు కూడా. పైపై భేదాలు కన్పించినప్పటికీ వాస్తవ మాత్రము ఏమాత్రం చెడలేదు. చెన్నాడాడిజరుపనే ప్రజలు ప్రదర్శించిన దేశభక్తి మరువరానిది. భారత్‌లో కెల్లా బాగా అభివృద్ధిచెందిన ఈ రాష్ట్రంలో నేను పొందిన సంతోషానుభూతులను మరువజాలను. అన్నిరంగాలలో ఈ రాష్ట్రముయొక్క అభివృద్ధిని ఆవక్తితో గమనిస్తుంటాను."

మద్రాసు పౌరసంఘం తరఫున "జ్ఞాపకార్థం"(తంజావూరు తట్టు)ను శ్రీ కృష్ణస్వామి నాయుడు గవర్నర్‌కు అందజేశారు. శ్రీ పి. రామచంద్రదేవ (ఎం. ఎల్. ఎ) వందన సమర్పణ చేశారు.

"స్వచ్ఛకీర్తి! మనోజ్ఞ వసంతమూర్తి"

పిఠాపురం మహారాజా స్మృతికి చెన్నపురి ఆంధ్రమహాసభ జోహార్లు

మద్రాసు, ఏప్రిల్ 18: శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువులాంటి ఉద్గ్రంథాలను వెలువరించి జీయటంద్వారా ఆంధ్ర సారస్వతానికి అమోఘసేవ చేసిన ఆంధ్ర భోజులుగాను, అస్పృశ్యతానివారణ, అనాథసంరక్షణ, బ్రాహ్మణుందిర స్థాపన మొదలైన సాంఘిక సేవాకలాపాలద్వారా శ్రీ కందుకూరి వీ

ప్రయివేటు రంగంలో లఘు పరిశ్రమలు

త్వరితగతిని దేశాభివృద్ధిసాధించే మార్గం: కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం హెచ్చరిక

మంగుళూరు, ఏప్రిల్ 19:

ప్రభుత్వసహాయానికీ, పూనికకు ఎదురుచూడకుండా వివిధ లఘుపరిశ్రమలు, మధ్యరకం పరిశ్రమలను నెలకొల్పటానికి ప్రయివేటుపార్టీలు నానాటికీ ఎక్కువగా ముందుకువస్తే దేశాన్ని పారిశ్రామికవంతం చేయటంలో సత్వరం సత్ఫలితాలను సాధించగలమని కేంద్ర ఉక్కు, భారీపరిశ్రమలమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఇక్కడ వెల్లడిచేశారు.

ఎన్నరాత్రి కెనరా వాణిజ్య మండలి ఏర్పరించిన విజ్ఞప్తికి ఎత్తానికి ఆయన సమాధానమిచ్చారు.

ప్రభుత్వం భారీ ప్రాజెక్టులను నిర్వహించాలని ప్రజలు ఎదురుచూస్తే, అలస్యమవుతుందని శ్రీ సుబ్రమణ్యం అన్నారు. ఇక్కడ లఘు పరిశ్రమలను ప్రోత్సాహించటంలో మండలి విశేషమైన శ్రద్ధను వహించాలని ఆయన కోరారు.

తతిమా ప్రాంతాలకన్నా కోస్తా ప్రాంతాలు ఎక్కువ అభివృద్ధిని సాధించగలవని, ప్రజల సహకారంతో దేశం త్వరితగతిని పారిశ్రామికవంతం కాగలదని ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

మైసూరు రాష్ట్రంలో ఉక్కు, ఎరువులు, అల్యూమినియం ఫ్యాక్టరీని నెలకొల్పాలంటూ వచ్చిన విజ్ఞప్తిని గూర్చి ప్రస్తావిస్తూ ఆయన మహారాష్ట్రి నుండి తెప్పించుకునే బాక్సైట్ వినియోగాన్ని గూర్చి ఒప్పందం కుదిరిందని, ఇది ఈ రాష్ట్రంలో అల్యూమినియం ఫ్యాక్టరీ విషయమై నిర్ణయం తీసుకోవటానికి సాయపడుతుందని తెల్పారు.

మంగుళూరులో ఎరువుల ఫ్యాక్టరీని నెలకొల్పే విషయంలో ప్రయివేటు పార్టీ ఏదీ ముందుకు రాలేదని, అందువల్ల ప్రభుత్వం ప్రభుత్వరంగంలో ఈ ఫ్యాక్టరీని నెలకొల్పే అవకాశాన్ని గూర్చి పరిశీలించవలసి వున్నదని మంత్రి శ్రీ సుబ్రమణ్యం విన్నవించారు.

స్థానిక ఉక్కు అవసరాలను తీర్చటానికి హిందూస్తాన్ ఉక్కుపరిశ్రమ సెంగుళూరులో ఒక స్టాకుయార్డును ఏర్పాటుచేసే సమస్యను పరిశీలించవచ్చునని ఆయన తెల్పారు.

జూన్‌లో శరావతి ప్రాజెక్టు లాంచీకు జనరేటర్ పనిని ప్రారంభించగానే యంత్రపరికరాలు అమర్చబడివున్న లఘుపరిశ్రమలు ఉత్పత్తిని ప్రారంభించగలవని ఆశిస్తున్నానని ఆయన చెప్పారు.

రీ-రోలింగుమిల్లు

దేశంలో రీ-రోలింగుమిల్లు పరకుల సరఫరాను పెంచవలసిన అత్యవసరపరిస్థితి దృష్ట్యా ప్రభుత్వం బిల్లెట్లను (ముడిపదార్థపులు) కంట్రోలు ధరలకు సరఫరా చేస్తున్నదని మంత్రి శ్రీ సుబ్రమణ్యం ఉక్కు రీ రోలింగు మిల్లు యజమానులతో సమావేశించి మాట్లాడుతూ తెలియజేశారు. వారీసరకులను ప్రజలకు న్యాయసమ్మతమైన ధరలకు అమ్మాలని, ప్రభుత్వం యిస్తున్న ఈ సౌకర్యాన్ని దుర్వినియోగం చేసుకోవద్దని ఆయన కోరారు.

నేటిఉదయం ఈ సమీపంలోని యయ్యాది వద్దవుల్లో ఒక రీ-రోలింగుమిల్లుకు ఆయన ప్రారంభోత్సవం జరిపారు. అర్థికాభ్యుదయంతో ఉక్కు అవసరాలు పెరుగుతున్నాయని, ఒకదేశం అర్థికాభ్యుదయాన్ని అదేశం ఉక్కు అవసరాలలో కొంపగలమని ఆయన చెప్పారు. దక్షిణాదిని ఉక్కు మిల్లులను ప్రారంభించటంలో ఇంతవరకు ఆశ్రద్ధనహించినందుకు ఆయన సంతాపాన్ని వెలిబుచ్చారు.

ప్రస్తుతం 60 లక్షల టన్నుల ఉత్పత్తి శక్తికల భద్రావతి ఉక్కుఫ్యాక్టరీ అవసరాలను తీర్చలేక పోతున్నది. ముడి లోహాలు దొరకే చోట ఉక్కుమిల్లులను స్థాపించటానికి గవాలా సమస్య అద్భుతగుటుతున్నదని మంత్రి తెలారు.

పరిశ్రమల్లోని కార్మికులు తమ పాత్రను జాతీయంగా నిర్వహించాలని, ఉత్పత్తిని పెంచకుండా ఎక్కువ వేతనాలను కోరరాదని ఆయన విజ్ఞప్తిచేశారు.

దేశంయొక్క భవితవ్యం దేశం విదేశాలతో జరిపే వ్యాపారం, స్వయం పోషకమైన అర్థికవ్యవస్థలపై ముఖ్యంగా ఆధారపడివున్నదని మంత్రి శ్రీ సుబ్రమణ్యం విన్నవించారు.

తమ గౌరవార్థం విందుజరుపబడిన సందర్భంలో ప్రసంగిస్తూ ఆయన విదేశీ ద్రవ్యార్జనకు మరిం పోటీదారులు ఇంజనీరింగు వస్తువులను ఎక్కువగా ఎగుమతిచేయాలని సూచించారు. జాబ్యతను మెరుగుపరచటం, వ్యయాన్ని తగ్గించటం — ఈ రెండూ భారత్ ప్రసంగ విషయంలో పాటించేయదలిచితే అవసరమని ఆయన తెల్పారు.

దేశంలోని మొట్టమొదటి ప్రత్యేక మిశ్రమ ఉక్కుఫ్యాక్టరీని నెలకొల్పటానికి 'కెనరా వర్క్‌షిప్స్' చేసిన కృషిని మంత్రి అభినందించారు. బిల్లెట్లను ఎల్లప్పుడూ తయారుచేసే ఆధునికపద్ధతిని వారు ఉపయోగిస్తున్నారని, ప్రభుత్వం కూడా చతుర్థ ప్రణాళికలో ప్రభుత్వ ఉక్కుఫ్యాక్టరీలలో సుమారు 5 లక్షల టన్నుల ప్రత్యేక మిశ్రమ ఉక్కునుఉత్పత్తిచేయటానికి ఈపద్ధతిని అనుసరించాలనుకుంటున్నదని ఆయనవల్లడించేశారు.

ద. వియత్నాం పరిస్థితి

సైగాన్‌లో డీన్‌రస్క్

సైగాన్, ఏప్రిల్ 18: దక్షిణ వియత్నాంలో ఇంకో అధికార పరివర్తనం జరగవచ్చునన్న వదంతులు బయలుదేరినందువల్ల అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్ రస్క్ ఇప్పట తనపనికిని పరిశీలించుకోవానికి నిశ్చయించుకుంటున్నట్లు అభిజ్ఞవర్గాలవారు తెలియజేస్తున్నారు.

శ్రీ రస్క్ ఇప్పటికి తైవాన్‌నుంచి నిన్న చేరుకున్నారు. ముందు ఆయన ఇక్కడనుంచి ఆదివారంనాడు బయలుదేరి పోతారని అనుకున్నారు. కాని ఇప్పుడు సోమవారంనాడు కాని బయలుదేరరని ప్రకటించబడింది.

అయితే పరిశీలకులు మాత్రం దక్షిణ వియత్నాంలో ఇంకో అధికార పరివర్తనం జరక్కుండా అరికట్టడానికి శ్రీ రస్క్ తనప్రయాణాన్ని ఇట్లా వాయిదా వేసుకున్నట్లు వ్యాఖ్యానిస్తున్నారు.

అమెరికా ప్రైవేటు పెట్టుబడులు అధికంగా రాగల అవకాశాలు

అమెరికన్ వ్యాపార ప్రతినిధివర్గ నాయకుని అభిప్రాయం: ఢిల్లీలో చర్చలు సమాప్తి: కొన్ని ప్రాజెక్టులపై ఒప్పందాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:

ఆర్థిక విషయాలలో, తదితర విషయాలలో భారతప్రభుత్వ విధానాలు బాగా అర్థం అయినవస్తే, ఈ దేశంలో అమెరికా ప్రయివేటు పెట్టుబడులు అధికంఅయే అవకాశాలు బాగా వున్నవస్తే అమెరికన్ వ్యాపారస్థుల ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ జె. ఆర్. గాలోవే అన్నారు.

భారతప్రభుత్వ మంత్రులతోను, ఉద్యోగులతోను వారం రోజులపాటు జరిపిన చర్చల ఫలితాన్ని శ్రీ గాలోవే నేడు పత్రికా విలేకరులతో గోష్ఠిలో వివరించారు.

ఈ ప్రతినిధివర్గం నేడు ప్రధానమంత్రి నెహ్రూనుకూడా కలుసుకొన్నది.

శ్రీ గాలోవే ఇట్లా అన్నారు: ఈదేశంలో పెట్టుబడి వాతావరణం పూర్వంకంటే చాలా మెరుగుగావుంది. మా చర్చల ఫలితంగా అది ఇంకా మెరుగుకాగలదనుకొంటాను. ఎత్తైన్ స్టీల్, భారీయంత్రాలు, ఎరువుల కర్మాగారాలు మొదలైనవాటి నిర్మాణంలో అమెరికన్ పాల్గొనే అవకాశం పరిశీలించబడింది. అమెరికన్ వ్యాపారస్థులు ఇక్కడి ప్రయివేటు వ్యాపారస్థులతో భాగస్వాములుగా వ్యవహరించటానికి ఎక్కువ ఇష్టం చూపగలరు.

విశాఖపట్నంలో 32.5 కోట్ల రూపాయలు ఖరీదుచేసే ఎరువులఫాక్టరీ నిర్మాణం విషయంలో ఒప్పందం కుదిరింది. ఇంకా అనేక పరిశ్రమల విషయమై బేరాలు సాగుతున్నాయి. కొన్ని వారాలలో ఆ ఏర్పాట్లు ప్రకటించబడుతాయి.

చర్చలు దాపరికంలేకుండా, సమరసంగా జరిగాయి. ఈ దేశంలో స్వేచ్ఛామైన, ప్రజాస్వామిక ప్రభుత్వం ఉండటమూ, వ్యాపారానికి విస్తారావకాశం ఉండటము ఇక్కడ పెట్టుబడులు పెట్టటానికి మాదేశంలోని పారిశ్రామికులను ప్రోత్సహిస్తాయి. ఇటీవల 16 వస్తువులపై ధరల కంట్రోలు ఎత్తివేయటము, కొత్తబడ్జెట్‌లో పరదేశి పెట్టుబడులు ఆకర్షణలు చూపటముకూడా అమెరికా పెట్టుబడులకు అధికంగా రావటానికి దోహదమవుతాయి.

నాల్గవ, అయిదవ పంచవర్ష ప్రణాళికలో ప్రణాళిక లక్ష్యాలను సాధించటంలో ప్రయివేటు పెట్టుబడులు అధికప్రాత్ర వహించగలవనే భావం మాకు కలిగించబడింది. పరదేశి పెట్టుబడులు సమధికంగా రావటం అవసరమనే అభిప్రాయం కూడా కల్పించబడింది.

ఒక ప్రశ్నకు ప్రత్యుత్తరంగా శ్రీగాలోవే ఇట్లా అన్నారు: ఇక్కడ పెట్టేపెట్టుబడులకు ఈ ప్రభుత్వం హామీ ఉండాలని మా బృందంలో ఎవరూ కోరలేదు. బడుగుదేశాలలో పరిశ్రమల అభివృద్ధికి సహాయపడేందుకు ఆదేశాలలో పెట్టుబడులు పెట్టేవారికి కొన్ని సన్నురాయితీలు ఇవ్వాలని అమెరికా ప్రభుత్వం నూమ్మన్నది.

నెహ్రూతో చర్చలు

ఈ వ్యాపారస్థుల బృందం ప్రధాన మంత్రిని కలుసుకొన్నప్పుడు, శ్రీ నెహ్రూ ఇట్లా అన్నారట: ఈ దేశాన్ని ఎదుర్కొంటున్న సమస్యలు ఏమిటో మీకు కొంత బోధపడి వుంటుందను కొంటాను. వీటిలో ఒకటి వ్యవసాయాభివృద్ధి పరిశ్రమలు కూడా వ్యవసాయంమీద ఆధారపడి వుంటాయి. మరొక సమస్య జనాభా పెరుగుదల. దీనిని ఎదుర్కొనటంలో మేము కొంత ముందుకు పోగలిగాము.

ఈ బృందం చర్చలు ఇవ్వాళ ఉన్నతోద్యోగులతో సమావేశంలో సమాప్తమైనాయి. ఈ సమావేశంలో శ్రీ గాలోవే చర్చల అనంతరం తాము ఏమే నిర్ణయాలకు వచ్చారో తెలియజేశారు. ఆర్థికశాఖలో సమన్వయ విభాగం కార్యదర్శి ఎస్. భూతలింగం చర్చలను ముగిస్తూ ప్రభుత్వానికి, ప్రతినిధి వర్గానికి మధ్య అవగాహనకు ఇవి బాగా ఉపయోగపడినవన్నారు.

ఈ బృందంలో 40 మంది ప్రముఖ వ్యాపారస్థులు వున్నారు. వీరిలో చాలామంది ప్రపంచంలో పలుచోట్ల వ్యాపార ప్రమేయం కలకంపెనీలకు అధ్యక్షులు, డైరెక్టర్లు. నేడు స్వదేశం తిరిగి వెళ్లనున్న తర్వాత, న్యూయార్కులో వచ్చేవారంలో జరిగే పారిశ్రామికుల సమావేశంలో ఈ పర్యటన, చర్చల రాత్రర్యాన్ని వివరిస్తారు.

శ్రీమతి మాక్ భూ ప్రదక్షిణం

కొలంబస్ (ఒహైయో), ఏప్రిల్ 18: ప్రపంచం చుట్టూ విమానంలో ఒంటరిగా పర్యటన సాగించిన శ్రీమతి జె. శ్రీ మాక్ గత రాత్రి ఇప్పట దిగారు.

శ్రీమతి మాక్ వయస్సు 39 సంవత్సరాలు. ఇక్కడినుంచి అమె మార్చి 19 న తమ స్వంత విమానంలో బయలుదేరారు. నిన్న తిరిగి వచ్చారు. ప్రపంచం చుట్టూ తిరిగి వచ్చిన మొదటి మహిళ శ్రీమతి మాక్ ఒక్కతెయే.

'అబ్దుల్లాను అరెస్టుచేసే అవసరం రాలేదు'

ఆయన ధోరణి ఇంకా కనిపెట్టాలని కాశ్మీర్ ప్రధాని సాదిక్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:

షేక్ అబ్దుల్లా తన వైఖరిపై ఇంకా ఇదమిత్థమైన అంతిమ ప్రకటన చెయ్యలేదుకాబట్టి ఆయన ప్రసంగాలను జాగ్రత్తగా పరిశీలించి ఇంకా వేచివుండడం మంచిదని కాశ్మీర్ ప్రధాని శ్రీ జి. ఎం. సాదిక్ నేడిక్కడ పేర్కొన్నారు.

జమ్మునుంచి ఈ రాత్రివచ్చిన శ్రీ సాదిక్ విలేకరులతో ముచ్చటిస్తూ అబ్దుల్లా నేడొక ప్రసంగంలో పాకిస్తాన్‌ను, దానితో కాశ్మీర్ విలీనంకోరే రాజకీయ మహాసభను విమర్శించారని, స్వతంత్ర కాశ్మీర్‌ను కోరడంలేదనికూడా నుస్పష్టంచేసి వున్నారని చెప్పారు.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ అబ్దుల్లాను మళ్లీ అరెస్టుచేసే టంతటి పరిస్థితి రాలేదన్నారు.

అబ్దుల్లా — నెహ్రూలమధ్య సమాధాన సూచన కన్పించిందా? అని అడుగగా అబ్దుల్లా చాలాచాలా చెప్పివున్నారని, చివరకు నెహ్రూతో నేటిపై ఆయన మాట్లాడదలచాడో తేలకుండా వున్నదన్నారు.

ప్లెబిసైట్‌పై ఆయన అభిప్రాయభేదమిటో స్పష్టంగా లేదన్నారు.

అబ్దుల్లా విడుదలవల్ల కాశ్మీర్‌లో ఉద్రిక్తత జనించలేదని, అచ్చట పరిస్థితి మామూలుగానే వున్నదని చెప్పారు.

రాజ్యాంగ పరిషత్తు నిర్ణయాలో దేనినీ అబ్దుల్లా న్యాయంగా నవాలు చెయ్యలేక పోయా రన్నారు. అందుకు కారణం ఆయన అధ్యక్షులోనే పరిషత్తు ఎన్నికలు జరిగివుండడమన్నారు.

"భారతదేశంలో మెజారిటీ అభిప్రాయానికి భిన్నంగా ప్రకటనలుచేసే నిలువున్నదని షేక్ అబ్దుల్లా ప్రకటనలతో ప్రపంచానికి వెల్లడయింది. ఇది మనకు ఆజయంకాదు; విజయం" అని శ్రీ సాదిక్ అన్నారు.

ప్లెబిసైట్‌ను అబ్దుల్లా కోరడం గురించి ప్రస్తావించి మొదట జాతీయ మహాసభ 1945 లో నేరుపరిస్థితులలో ప్లెబిసైట్‌ను కోరివున్నదన్నారు. రాజులకు ప్రజలకుమధ్య అప్పుడువున్న వివాదం పురస్కరించుకొని ప్రజలకే స్వయంనిర్ణయాధికారం వుండాలని జాతీయమహాసభ నిర్ణయించివున్నదని.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ నదర్ ఇరియాసత్, జమ్మూ కాశ్మీర్ ప్రధాని హోదాలను గవర్నర్, ముఖ్యమంత్రులుగా మార్చే బిల్లు వచ్చేరాష్ట్ర అసెంబ్లీ సమావేశంలో తప్పక చర్చకు రాగలదన్నారు.

అబ్దుల్లా విదేశాలకు వెళ్లదలచితే భారత్ పాస్‌పోర్టు అవసరమై వుంటుందని గమనించాలని ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

ప్లెబిసైట్‌కు తీవ్ర కృషి

అబ్దుల్లా ప్రసంగం: శ్రీనగర్‌కు రాక

శ్రీనగర్, ఏప్రిల్ 18: అనంత్‌నాగ్ నుంచి నేటి మధ్యాహ్న మిచ్చటకు షేక్ అబ్దుల్లా రాగా ఉద్రేకంతోండమైన స్వాగతమిచ్చారు. "ప్లెబిసైట్ జరగాలి" "కాశ్మీర్ పురికి జై" అనే నినాదాలుచేశారు.

దోవలో పంపోర్ అనే చిన్నపట్టణంలో ఒక సభలో షేక్ అబ్దుల్లా ప్రసంగిస్తూ 34 సంవత్సరాలుగా కోరుతున్న స్వయం నిర్ణయాధికారం కాశ్మీర్‌లో అమలు అయితీర నలేవన్నారు. జాతీయమహాసభస్థానే వచ్చిన ప్లెబిసైట్ ఫ్రంట్‌కు పటిష్ఠం చెయ్యవలసిందని ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

శ్రీనగర్‌లోని ముజాహిద్ మంజిల్‌లో అబ్దుల్లా ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేసుకొనబోతున్నారు. న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లేవరకు అచ్చటే బసచేస్తారు.

ఇండోనీసియా వైఖరిలో మార్పు

జకార్తాసభ ఫలితం

జకార్తా, ఏప్రిల్ 19: కాశ్మీర్ సమస్యపై ఇంతేరివరకు దాదాపు తటస్థంగా వుంటున్న ఇండోనీసియా పాకిస్తాన్‌వలలో పడిపోయినట్లు తోస్తున్నది.

పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ జుల్, ఏ. భుట్టో ఇండోనీసియాలో పర్యటన పూర్తిచేసిన పందర్భంలో మొన్న వెలువడినసంయుక్త ప్రకటన ఈమార్పుకు నిదర్శనమంటున్నారు.

కాశ్మీర్ సమస్యను న్యాయంగా, గౌరవప్రదంగా, ఉభయదేశాలకు అంగీకార యోగ్యమైన పద్ధతిలో పరిష్కరించవలెనని చెబుతూ వచ్చిన ఇండోనీసియా ఆ సంయుక్త ప్రకటనలో భద్రతామండలి తీర్మానం ననుసరించి, కాశ్మీర్ ప్రజల అభీష్టానికి అనుగుణంగా కాశ్మీర్ సమస్యను పరిష్కరించాలన్నది.

వచ్చే సంవత్సరంలో జరిగే ఆసియాఆఫ్రికా మహాసభకు మలేసియాను ఆహ్వానించడంపై జకార్తా సమావేశంలో భారత్ అనుసరించిన వైఖరి, మలేసియాను భారత్ వర్గీకరించడం, ఇండోనీసియా 'స్థిర్ మార్చడానికి, కారణమంటున్నారు.

హైదరాబాద్, ఏప్రిల్ 18: ఉస్మానియా విశ్వవిద్యాలయం ఛాన్సలర్ శ్రీ ముత్యాలరాజకుమారుని 1964 ఏప్రిల్ 1 నుండి అయిదు సంవత్సరములపాటు ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్‌గా నియమించారు.

బోనస్ షేర్లపై పన్ను విధింపు

గత సంవత్సరానికి వర్తించకుండా మినహాయింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18: బోనస్ షేర్లపై పన్ను గత ఆర్థికసంవత్సరానికి వర్తించకుండా ఆర్థికమంత్రి నేడు ఆర్థికబిల్లుకు ఒక సవరణ ప్రతిపాదించారు. ఈ రీత్యా కంపెనీలకు మరొక రాయితీ లభించింది.

ఇందుకు స్వతంత్రపార్టీ సభ్యుడు డి. ఆర్. మసానీ సంతోషం ప్రకటించారు. ఇందు నిమిత్తం తాము ప్రతిపాదించిన సవరణను చెంటనే ఉపసంహరించుకొన్నారు.

లోక్‌సభ నేడు ఆర్థిక బిల్లుపై క్లాజువారీ చర్చ జరిపింది. ఆర్థిక మంత్రి బోనస్సు షేర్లపై పన్నును సమర్థించారు. కంపెనీలు రాబడి పన్నును ఎగకొట్టటానికిగాను లాభాలను తారుమారు చేయకుండా ఇది నివారించగలదన్నారు.

జాతీయీకరణంవల్లగానీ, మరేవిధమైన ప్రభుత్వ విధానంవల్లగానీ మూసివేయవలసి వచ్చే ఎలెక్ట్రికల్ కంపెనీల తదితర కంపెనీల వాటాదార్లకు పన్నురాయితీఇవ్వాలని కాంగ్రెస్ సభ్యుడు ఆర్. ఆర్. మొరార్కా కోరారు. ఆ విషయాన్ని ఆలోచిస్తామని ఆర్థిక మంత్రి అన్నారు. అయితే సన్నురాయితీ పొందేందుకు బోగస్ మూసివేతలను ప్రోత్సహించేవి ఏదీ ప్రభుత్వం చేయజాలదన్నారు.

రాబడిపన్ను కట్టేవారు డబ్బు విషయమే గాక, తమకుగల వెండి బంగారాలు, నగటిట్టు తదితర విలువైన వస్తువుల గురించికూడా కాలా వున్నకాలలో పేర్కొనాలన్న నిబంధనపై వచ్చిన విమర్శకు జవాబుగా ఆర్థిక మంత్రి ఇట్లా అన్నారు: ఇది ముఖ్యంగా ధనికులు పన్ను ఎగవేయకుండా చూసేందుకు వుద్దేశించిపెట్టిందే. రాబడిపన్నుశాఖ మధ్య తరగతి కుటుంబాలకు దీనివల్ల కష్టనష్టాలు కలిగించదని హామీ ఇవ్వగలను. సంవదపన్ను కట్టేవారి గురించే నొడవగా వుంది. దొంగడబ్బుతో చాలామంది బంగారం కొనిపెన్నున్నారు. ఆ అరాతెలుసుకొనేందుకే ఈ నిబంధన పెట్టాము.

ఫ్లైట్ లెఫ్టినెంట్ హసన్ హత్య

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18: ఫ్లైట్ లెఫ్టినెంట్ ఎస్. హసన్‌ను గతరాత్రి హత్యచేసినట్లు. ఢిల్లీ ఎయిర్‌ఫోర్స్ కేంద్రంలో ఆయన క్వార్టరులో వుండగా ఈ హత్య జరిగింది.

హత్యచేసినట్లు అనుమానించబడుతున్న ఒక వైమానికుణ్ణి పట్టుకొని పోలీసులకు అప్పగించారు. దర్యాప్తు సాగుతోంది.

కొట్టాయంపల్లెలో 4 గురి అరెస్టు

తిరువనంతపురం, ఏప్రిల్ 18: కొట్టాయం వర్తకోద్యమం సందర్భంగా, ఉపకోలాహలాలతో కొట్టాయంపల్లి గ్రామంలో భారత రక్షణ నిబంధనలక్రింద నలుగురు వ్యక్తులు అరెస్టు చేయబడినారు.

ప్రకటన

గత 15 సం॥ లుగా ప్రజామోదము పొందిన "కంగారు" "దుర్గా" బ్రాండ్లు పొలిసీసాలు, పాలిథీనులు, వగైరా

అరుణా ఏజన్సీస్

రాజారాం ఫ్యాక్టరీ, రామమందిరం, విజయవాడ-1

వారిని మా తరఫున ఆంధ్రప్రదేశ్‌కు ఏజంటుగా నియమించినామని తెలుపుటకు సంతసించుచున్నాము.

ఇట్లు

హిందుస్తాన్ ట్రేడింగ్ కంపెనీ,

6/3, కాజెట్టి స్ట్రీట్, మద్రాసు-1.

Suvarna



హ్యూలెట్స్ మిక్చర్

వాడి వెంటనే విముక్తి పొందండి

మీ వృత్తి కూర్చున్నచోటనుండి కదలనవసరం లేనిది, కాయకష్టం లేనిది అయితే మీరు తరచు జీర్ణశక్తి కోల్పోయి బాధపడతారు. ఎందుకలా బాధపడాలి? హ్యూలెట్స్ మిక్చర్ వెంటనే శాశ్వతమైన నివారణ నిస్తుంది. అది జీర్ణకోశం లోపలి భాగమున సురక్షితమైన పూతగా నేర్పరి అందరి చిరాకు కల్గించు అమ్లసారమును నిస్సారముచేసి ఆహారము సక్రమంగా జీర్ణమగుటకు తోడ్పడును.

హ్యూలెట్స్ మిక్చర్ నిల్లల జీర్ణాశయ బాధలకు బాగా చక్కగా పనిచేస్తుంది. అధికంగా విరేచనాలవుతుంటే నల్లమందు చేర్చిన హ్యూలెట్స్ మిక్చర్‌ను తీసుకోండి.

హ్యూలెట్స్ మిక్చర్ జీర్ణశక్తికి తోడ్పడును.

సి.జె. హ్యూలెట్ & సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

86/A జైనియప్ప నాయకన్ వీధి, మద్రాసు-3

JWT-CJH-1928



కాకపోతలు శరవేగంతో వృద్ధి అవుచున్నందున రోడ్లపై రద్దీవలన మరియు ఎప్పటికప్పుడు వేగంగా వెళ్లాలనే ఆదుర్దావలనయితేనేలవు బండ్లు ఎప్పుడు ప్రయాణానికు సిద్ధంగా వుండాలి!...చెడకుండా పోతునేవుండాలి!

రోడ్డుపై బండ్లను నిలబెట్టి వుంచలేము! కాకపోతల రద్దీగల పట్టణాల్లో "పద్మవ్యూహం" వెలగగానే వదునలుగా వేచివుండే బండ్ల మధ్య లేక సహాలమునకు చేరుకోవాలనే వ్యాపారస్థులు బయలుదేరినప్పుడు మార్గ మధ్యములో ఆగిపోవడం గాని అనర్థమగును. అందుకొఱకే ఫినోలెక్స్ పి. వి. సి. ఇన్సులేటెడ్ ఆటో కేబుల్స్‌ను ప్రథమ శ్రేణి ఉపకరణముగా ప్రఖ్యాత నిర్మాతలైన టాటా — మెర్సిడీస్ — బెంజ్, షక్తిమన్ & నిస్సాన్ (జక్స్), అశోక్ లేలాండ్, మరియు దేశ రక్షణ సంస్థలందు వాడుచున్నారు.

ఫినోలెక్స్ కేబిల్స్, గ్రీస్, నూనె, ఆరుగుదల, నిప్పు, రసాయనిక మంటలు, వీనికి లొంగవు. అని నిజంగా పాతబడని అస్త్రి. అనేక రంగులలో నర్యాట్లు తెలిసికొనేందుకు మలభంగా వుంటుంది.

ఆల్ ఇండియా స్టేట్ ట్రాన్స్‌పోర్ట్ అండర్ టేకింగ్స్ కాన్ఫరెన్స్ (S & C) స్టాండింగ్ కమిటీతో రేటు కాంట్రాక్టు పొందియున్నది.

ఫినోలెక్స్ పి. వి. సి. ఇన్సులేటెడ్ ఆటో కేబిల్సు, కార్లు ప్రయాణానికి సిద్ధంగాను, ఆగకుండా పోయేట్లు వుంచుతాయి.

Manufactured by:
INDIAN CABLE INDUSTRIES
Bombay Poona Road, Pimpri, (Dist. Poona).

Adverts Ex 660

మరిన్ కేబుల్స్‌కు డిస్ట్రిబ్యూటర్లు:
మెర్సర్స్ మద్రాస్ ఆటో సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్, 37, మౌంట్ రోడ్, మద్రాసు-2,
కూలింగ్-వైరింగ్ కేబుల్స్ డిస్ట్రిబ్యూటర్లు:
మెసర్స్: నోట్ ఇండియా కార్పొరేషన్ (ఎక్సెస్) ప్రైవేట్ లిమిటెడ్,
ఎలెక్ట్రికల్ డిపార్టుమెంటు, 6, ఆర్మీనియన్ వీధి, మద్రాసు-1.
(బ్రాంచీలు: బెంగుళూరు, సికింద్రాబాద్, మచిలీపట్నం, విజయవాడ, కోయంబత్తూరు.)

డన్‌లప్ హైవే అతిబరువుతో ఎక్కువ మైళ్లు తిరగడానికి

మిక్కుటమై బరువు మోస్తూ దూరభారం వెళ్లవలసిన ట్రక్కులకు డన్‌లప్ హైవే ట్రక్కు మరియు బస్ టైరులు వేసుకుంటే వాటి ట్రెడ్ మొదటిసారిగా అరిగే లోపునే చాలా ఎక్కువ దూరం ప్రయాణానికి ఉపకరించగలవు. ఈ టైర్లు అరిగిన తర్వాత మళ్లీ కొత్తవాటిలాగా అయ్యేటట్లు రీట్రెడ్ చేయడానికి అనువుగా కేసింగ్ వుంటుంది కనుక ఈ టైర్లు తిరిగి వేలకొలది మైళ్ల ప్రయాణాని కుపకరించగలవు.

డన్‌లప్ హైవే ఎక్కువ మైళ్లు ప్రయాణానికి

DGC-22A TE

భద్రగిరి

భక్తి అలవాలము భద్రగిరి. సమస్తాంధ్ర చరిత్రుడగు రామభద్రుడు ముక్తికి అలవాలము. ముక్తి అంటే కేవలము మోక్షము గాదు. ఐహిక, అముష్మికములయందుండెడి అధి వ్యాధులనుండి విముక్తులను చేయుట. దమ్మక్క భాగ్యరాసిగా వెలసిన కౌసల్యా భాగ్యరాసి. రాముడు ఈలోజాన ఆశేష భారత జనుల హృదయాలలో తన దివ్యచరిత్రతో కూడిన దివ్యమూర్తిని ఆవిర్భవింపచేసిఉంటాడు. జాతి, మత, కుల వివక్షణ లేక యావద్భారతావని ఈ రోజున శ్రీరాముని దివ్యచరిత్రను తలచుకుని పీ తమ్మ పాతివ్రత్యమును తలచు

శతావధాని, పండిత

వి. టి. వి. రామానుజస్వామి

కొని, నిరంతర సేవా తత్పరుడుగా లక్ష్మణున మహాచరత్వమును తలచుకుని ఆనందమున వులకాంతులై తన్మయులగుదురు. ఈ మహాద్భాగ్యము ఒక్క రామావతారమునకే.

రామాయణమువదువుతున్నప్పుడురాముడు అరణ్యమునకు బోవు సమయమున భక్తిపర వశులై ఆబాలగోపాలము అయోధ్యానివాసులు నంది గ్రామమున రామునడ్డగించినట్లు, వేలాది ప్రజలు మండుటెండలో భయపడక మహారణ్యములలో మన్న భద్రగిరిని చేరి, శ్రీరామ నవమికల్యాణోత్సవము తిలకించుట చూచిన వారికే ఆనందమెల్లున దృష్టిగకుగదును.

'ప్రతి భక్తుని ముఖారవిందము నందును పెండ్లి కొడుకు వేషములో నున్న రాముడు కనిపించుచుండును. అష్టమినాటి రాత్రి తాతగుడి దగ్గర జరుగుచున్న ఎడుర్కోలు మహోత్సవమును చూచిన వారికి విజయుగా జనక దశరథులు ఈ మహోత్సవమును జరుపుచున్నారాలన్నట్లుగనిపించును. అవతార విశేషములలో రామావతారమునందు ఆ ఆది దేవుడు, నటించిన మానవత్వము వర్ణనాతీతము. రాముడు చారిత్రకముగా పృథ్వి పైనమా వయస్సులో దర్శింపవచ్చిన మహర్షుల తరోధనవయస్కునిగానే అళి వర్ణించారు. మహారాజుగా, రాజర్షిగా, ప్రజాపరిపాలనయందు నీతి సమానుడుగా, కష్టనిష్ఠారుల నిర్మూలించుట యందు దేవసమానుడుగా, రాముడు రామాకారమున తన అమానుష ప్రజ్ఞను ప్రదర్శించెను. ఎన్ని అవతారములు దాల్చినను ఆ పరమేశ్వరుని రామకృష్ణావతారములవలె విలువచెప్పిన అవతారములు లేవు. శ్రీ కంచర్ల పానరాజు ఉత్తరరామాయణమందు చిత్రించిన రాముని చిత్ర నిర్మాణమును మహాదానందమును గొల్పుచు మునులకు కట్టినట్లు కనబడుచుండును.

"పుంసం మోహన రూపాయ
పుణ్యశ్లోకాయ మంగళం"

అన్నట్లు. ఆ జగన్మోహన రాముని దివ్య రూపమును, జగన్మాతయగు, ఆ సీతా మహాలక్ష్మి ఆపూర్వపు లావణ్యమును, కరుణా మయమగు సౌమిత్రి రూపము మీకు శ్రీరామనవమి నాడు భద్రగిరియందే కనిపించును. అచట రాముని సందర్శించి భక్తులు గోదావరిని తరించినట్లు అవలీలగా భవాంబుధిని తరింప ఉవ్విళ్లూరుచుందురు.

భారత ప్రసిద్ధములగు మహా పుణ్యక్షేత్రములలో ఒకటైన భద్రగిరి ఈనాడు యావదాంధ్ర ప్రజలు ఒకే చోట గుమిగూడిరి యన్నట్లు నేత్రానందముగా తిలకింప వీలుగా నుండును. భక్తులు ఈతపవకశమును విడనాడక శ్రీరామనవమి మహోత్సవమును భద్రగిరి కరుదెంచి, రాముని దర్శించి తీర్థ ప్రసాదముల, కల్యాణ అక్షతల నందుకొని తరింతురు గాక.

'యావ భారతమున కీ క్షేత్రము వలిత్రమైన యాత్రగా విరాజిల్లుచున్నను, ఆబాల గోపాలముగల ఆంధ్రవనిది అపర వైకుంఠము. ఇందలి గొప్పతనము భక్తి అనే సిద్ధాంజనము గలిగినవారికే గోచరించును. కంచర్ల గోపన్న రామదాసుగా రాణింపుసకు వచ్చి, రాముని జగదభి రాముని గా, అంధ్రుల మంగిటి ఇలవేల్పుగా విరాజిల్లజేశాడు. 'భద్రగిరి దాశరథీ కరుణాపయోనిధి అని ఈ మకుటముతో భక్తిపరవశుడై అనేక కష్ట నిష్ఠారములకులోనై, తిరిగి సర్వ కష్ట నిమిత్తుడై ఆంధ్రులను సర్వ పాపవిముక్తులనుగా చేయుటకు రామాలయమును కట్టించి,రామని ప్రతిష్ఠించి మహారాజ లాంఛనుడైన రామునికి ఏనేళలయందు ఎట్టి రాజోపచారములు జరుగవలయునో వానికి తగిన కట్టడం నేర్పరిచినాడు. అనాడు ఆలయమును నిర్మించుటలో తా నెన్ని ఇక్కట్టులను అనుభవించెనో ఆ సీతారామలక్ష్మణుల అలంకరణకు నగలను చేయించుటకు తా నెంత ముచ్చటతో శ్రద్ధ వహించి చేయించెనో రామదాసు కీర్తనల వలన మనకు తెలుస్తున్నది.

'ఈ భద్రాది శ్రీరాముని మహోత్సవమునకు చరిత్రకు రామదాసు లేని ఎడల ఏవిధమైన రాంతియు చేకూరెడిదికాదు. కరుణాపయోనిధి అయిన భద్రగిరి దాశరథిని లోకమునకు ఎరుక చేసి భక్తి సామ్రాజ్యమును స్థాపించెను.ఈనాడు ఆయనిని స్మరించి ఆతను నిర్మించిన ఆలయమును కనులపండువుగా తిలకించి ఈ క్షేత్రమును శిఖ ఆలయాది నిర్మాణములకు కల్పకల్పాంతరములు విట్టి కష్ట నష్టములు కలిగింపరాదని భగవంతుని ప్రార్థించుటయే భక్తులమైన మన విధి."

భద్రాద్రిరాముని విశిష్టత

—ఆంధ్రుల కర్తవ్యము

భారతజాతికి చిహ్నము రామనంత్రుడు. భారతీయసాహిత్యానికి పట్టుగొమ్మ వాల్మీకి రామాయణము. భారతీయ నారీలోకానికి ఆదర్శము సీతాదేవి. ఆంధ్రదేశానికి శ్రీ సీతారామచంద్రుల నిత్య దర్శన భాగ్యము కలుగ చూచుటకి కారకుడు రామదాసు.

గోల్కొండ పాలు గోడల మధ్యన ఉన్నాడు 'ఇదే రామదాసు బందిఖానా'—అని ఇది అక్కన్న—మాదన్నలు కూర్చున్న స్థలమని'—ఇది 'తానీషా దర్బారు మందిరము' అని చూపించినప్పుడు మనస్సులో కలిగే ఆవేదన ఆలోజన కంచర్ల గోపన్న తెల్పవారే సరికి ఆరు లక్షల రూపాయలు తానీషాకు తా నెట్లు చెల్లించుతానని పడ్డ ఆవేదన కన్నుగూడా హెచ్చుగా ఉంటుంది. నిజముగా భారతదేశములో బాగుచేయవలసిన పుణ్యక్షేత్రము అన్నింటికి కూడా భద్రాద్రి హెచ్చు అయిన పుణ్యక్షేత్రమని చెప్పవచ్చు. శ్రీరామచంద్రుడు స్వయంగా పాల్గొన్న

శ్రీ

తెన్నేటి విశ్వనాథం

రించిన భాగ్యము నేటి రాజ్య పరిపాలకు లెవ్వరికీ లేదుగదా అని ఒక అట్టి చింత పట్టుకున్నది. అయినా ఈ పుణ్య సంఘటనలు జరిగిన స్థలములు గోల్కొండయందు అనన్య భక్తితో పునరుద్ధరించినవిడల అట్టి సాక్షాత్కార మగునేమో.

'శ్రీరామచంద్రుని సత్య వాక్పరిపాలన, సీతమ్మ శీలము, హనుమంతుని భక్తి, లక్ష్మణుని సౌభ్రాత్రానురక్తి, భరతుని గురు భావన సంపత్తి—ఈ యావత్తు వాల్మీకి యొక్క కావ్య సృష్టిలో చపలతెని విద్యుల్లత వలె వెలుగుతూ ఉంటాయి. 'శ్రీరాముని కల్యాణము చూద్దాము రారే' అని ఆంధ్రలోకములో లోకులు పాడుతూ ఉన్నప్పుడు నా మటుకు నాకు ఆలోజన తిరిగి నా కల్యాణము గూడా— నాదే కాదు— ఆంధ్రలోకము యావన్మంది చేసుకుంటున్నారా అన్నంత ఆనందము కలుగుతుంది. ఏటేటా వెళ్లి ఆ సీతారామ కల్యాణ మహోత్సవము తలంబ్రాలు చూడగలిగినవారి భాగ్యమే భాగ్యము.

'రామచంద్రుని మహిమ ఎటువంటిదో ఆయన చరిత్ర పాడే ఆధ్యాత్మ కీర్తనలు వింటున్నప్పుడు సీతారామచంద్రుల పొజన్యత యావత్తు గూడా సంగీతరూపము దాల్చాయా యనిపిస్తుంది. రామదాసు కీర్తనలు చదివి నప్పుడు విషాదమంతా వెళ్లిపోనున్నది. సగము రాత్రప్పుడు శ్రీరామచంద్రుడు ఆరు లక్షల రూపాయలు తెచ్చినట్లు వర్ణించిన ఆ చిత్రము నజీవముగా ఉన్న మూర్తులే దూరినట్లుగా తోస్తుంది. ఇది కావ్యములోని చతురతవల్ల గావచ్చు. వినేవారి భక్తి విశేషము గూడా గావచ్చు.

ఈమధ్య కొందరు పండితులు అంతా శ్రీరామచంద్రునికి ఇంత చిన్న దేవాలయమా అని, అప్రమేయమైన చింతా వ్యాకులములో పడినట్లు కనిపిస్తున్నది. గుణ విశేషాన్ని బట్టి దేవా నిర్మాణము, శిరః ప్రమాణము ఏవిధంగా నైతే మారవో అదేవిధంగా మన భక్తి పెరిగినా మొదట గోపన్న సమంత్రకముగా చేసిన యంత్రముగాని, దాని ప్రమాణ విస్తృతికి తగిన గర్భాలయ, అంతరాలయములు గాని మార్చ యత్నించుట భక్తికి నిదర్శనమగునేమో గాని బుద్ధికి మాత్రము గాదు. పాత కట్టడములు బాగుచేయడములో పొరపాటులేదు. బాగుచేయుట అనునెపమున పాడవు, వెడల్పు, ఎత్తుల మార్చి చూపుట మనిషికి కీర్తి పెరిగినది గదా అని శిరస్సును పాగదీయుటకు చేసిన యత్నమువలె అవసాన్య మగును. అట్టి యత్నములు చేయువారికి హృదయమందు ఏమాత్రమైనా చోటున్నయెడల శ్రీరామచంద్రుడు ప్రవేశించి వారికి ఈ సత్య రహస్యమును తెలియజేయుచు గాక. ఏది ఏమైనను ఆంధ్రుల భక్తి విశ్వాసములు ఆ క్షేత్రమందు కలకాలమును ఉండుగాక."

భద్రాది దేవాలయ జీర్ణోద్ధరణము

"ఆంధ్రవని అంతా వసంత సమర్థత ఉత్సవాలలో తీసమైపోయి రామనామముతో తాండవిస్తున్నది. శ్రీరామనవమినాడు సీతారామలక్ష్మణులు వెలసిఉన్న భద్రగిరి కలియుగ వైకుంఠముగానే కనిపిస్తుంది. అంగుళ ఈ ఏడు కల్యాణోత్సవాలకు ఒక ప్రత్యేక విశిష్టత ఉన్నది. ఏటా సీతారాముల కల్యాణోత్సవము జరిగే గుట్టపైన పాత కల్యాణ మంటపము ఉండే చోట ఈ ఏడు ఈ నిత్య నూతన దంపతులకు కొత్త కల్యాణ మంటపము వెలసింది. కల్యాణ మంటపమను ముందు దక్షిణము వైపున భద్రగిరి పాపానాల క్రింద, పాపనాలు పైన తాబాకుల నలవ నందిళ్ళు వేశారు. ఈ నందిళ్ళ నిండా ఎక్కడ పడితే అక్కడ ఎనుము ఆ కల్యాణ ముహూర్తము. వేళకు శ్రీరాము నమినాడు వేలాది భక్తులు అయిదులు చేసుకుంటూ, గోవింద కీర్తనలు పాడుకుంటూ, కొలాటాలు వేసుకుంటూ, రాళ్ళను గజ్జెలు కట్టుకొని చిందులు త్రొక్కుతూ రామభక్తి సామ్రాజ్యమున పోలాడుతూ సీతారాముల కల్యాణోత్సవాన్ని చూడడానికి, కన్నుల పండువ చేసుకోడానికి వస్తారు. పడవల పైన, బళ్ళపైన, కార్లలోను, కొంత వరకు రైళ్లలోను తండోప తండలుగా ఆ శుభ ముహూర్తాన్ని కన్నారా చూసి ఆనాణ్య దంపతుల నిత్య నూతన శృంగారమును కన్నులారా చూసి, ఆ తలంబ్రాల అక్షతలను రెండు గింజలైనా నెత్తిన వేసుకొని పోదామనే కాంక్షతో వస్తారు.

అష్టమినాటి రాత్రి ఎదురుకోలు ఉత్సవాలు ముందు వచ్చినవారు చూస్తారు. శ్రీరామనవమినాడు సీతారాములకు అభ్యంజనము చేసి పట్టు వస్త్రములు ధరింపజేసి, విశేష పూజలు చేస్తారు. పది గంటలవేళ ఆ కల్యాణమూర్తులను వేద పండితులు స్వస్తి వాచకము పఠించగా, అస్థాన నాద స్వర విద్వాంసులు కమ్మని నాదస్వరము అలాపిస్తూ ఉండగా, మంగళ తూర్య వాయిద్యఘోషతో, భక్తుల నామ సంకీర్తన జనులతో, పగటి దివిటీలతో పూరేగింపులు కల్యాణ వేదికకు తీసుకొని వస్తారు. సరిగా అభిజిన్ముహూర్తమువేళ ఆ కల్యాణ మూర్తులకు మూడు ముళ్ళువడి భక్తుల గోవిందనామ సంకీర్తనము మధ్య, కల్యాణ గీతాలాపన మధ్య తలంబ్రాలు, అక్షతలు జీలకర్ర, బెల్లము పెట్టడము జరుగుతాయి. ఆ సమయమున భక్తుల ఉత్సాహము కట్టలు తెంచుకుని ప్రవహిస్తుంది. ఎన్ని కట్టడులు చేసినా ఆ తలంబ్రాలు నాకు ముందు కావాలంటే నాకు ముందు కావాలని భక్తులు అహమహమికతో ముందుకుత్రోసుకొని వస్తారు. ఆ రెండు అక్షతలు సంపాదించి తమ జన్మ ధన్యమైనదని పెళ్లివారు ఇంటిదారి పడతారు. మరి భద్రాద్రివాసులంతా జనకమహారాజు పక్షము. బయటి నుంచి వచ్చిన భక్తులంతా దశరథ మహారాజు పక్షమువారు గదా. పైగా వీరంతా ఫాల్గుణ పౌర్ణమి నుంచి రాముడు స్వయంగా అప్పగించిన భక్తులాయె. పెండ్లి విందులు అరగించి గృహోన్ముఖులౌతారు.

భద్రాద్రి సీతారాములు, రామదాసు ఈ మూడు పవిత్ర గోదావరి తీరమున త్రివేణీ కృత మైనవి. దమ్మక్క వప్పజెప్పిన సీతారామలక్ష్మణులకు ఆనక ఆలయ, గోపుర ప్రాకార, మండపాదులను అలంకారాదులను నిత్యోత్సవ, మాసోత్సవ, వర్షోత్సవ విశేషోత్సవములకు ఏర్పాట్లను చేసి రామదాసు తనను మించిన భక్తుడు లేడని అనిపించుకున్నాడు. తరువాత తూము నరసింహదాసు, వరదరామదాసు ఈ క్షేత్రాన్ని ఉద్ధరించారు. తన కోసమై అష్ట కష్టములు పడిన రామదాసుకు బంధిఖానాలో ఉద్ధరించిన తానీషాకు రామదాసుకు రాముడు సాక్షాత్కరించాడు. భక్త కవిరో త్యాగరాజాది భక్తాగ్రేసరులచే గీతము లనెడి నీరాజనముల వందుకున్నాడు. ఈ మధ్య కాలమున ఈ క్షేత్ర ఉద్ధరణకు ఆంధ్రవైదిక వ్యవస్థాపకులు శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు భద్రాద్రిలో మకాంచేసి స్వామికి కావలసిన హంగులు కొన్ని కూర్చి తమ భక్తిశ్రద్ధలను వెల్లడించారు. అనంతరము ఎందరో భక్తులు తమ భక్త్యాను సారము అనేక కానుకలు, సూర్యప్రభాది వాహనములు, ముత్యాల పల్లకీలు, తులసి వనాలు ఇత్యాది కైంకర్యాలు చేశారు. శ్రీ కొండ పల్లి శ్రీరామచంద్రరావు ఆలయం మేనేజరు. ఆంధ్రపత్రికలో భద్రాద్రి చరిత్రను ప్రతి ఆదివారతము ప్రకటిస్తూ రావడములో భద్రాద్రి క్షేత్ర జీర్ణోద్ధరణకు భక్తులు ఉవ్విళ్లూరుతూ ముందుకు వచ్చారు. దాదాపు 20 లక్షలు జీర్ణోద్ధరణ నిధికి అర్పణ చేశారు. కళ్యాణ మంటపము దీరినింది. రంగనాయకులు గుట్టపై తిరువతి నత్రము, అన్నవరము నత్రము, భద్రగిరి నానుకొని యాత్రిక సదనము వెలసినది. యాత్రికులకు వసతి సౌకర్యాలు వృద్ధి అవబోచినవి. అయితే అణువణువునకు రామనామము ప్రతిధ్వనించు రామదాసు కట్టించిన ఆలయమును జీర్ణోద్ధరణ సంఘమువారు పడగొట్టకుండా ఉంచుతారా ? లేక రామదాసును మరిపించాలని ఆలయాన్ని పడగొట్టుతారా ? లేక అవసరమైన మరమ్మతులు చేసి ప్రజాభిప్రాయాన్ని సాంప్రదాయాలను నలభోలు వప్పిస్తారా ? ఇదే భక్తులను ఈ శుభ సమయాన ఆందోళన పెడుతున్న సమస్య. ఆ శ్రీరాముడే తన భక్తులకు చదివితమైన సజహ ఇవ్వగలడని, రామదాసు నిర్మాణాలను జీర్ణోద్ధరణ సంఘం శిథిలము గాకుండానే పడగొట్టరని భక్తులు నమ్ముతున్నారు.

శాస్త్రవేత్తలు

ఆంధ్రపత్రిక ఏప్రిల్ 12-వ తేదీ ఆదివారం సంచికలో ప్రధానమైన అధికార ప్రకటన ఒకటి ఆంగ్ల భాషలో వెలువడింది. విద్యాధికులైన పాఠకులలో చాలామందికి అది అసక్తికరమైనదిగా వుంటుందనే ఆశిస్తున్నాము. కేంద్రప్రభుత్వం ఎప్పటి కప్పుడు తమ యూరు చేయిస్తున్న శాస్త్రవేత్తల, సాంకేతిక నిపుణుల జాతీయ రిజిస్టరుకు సంబంధించినదది; 1964 సంవత్సరానికి పునఃపరిశీలన చేసి పేర్లను తాజాజాబితాలో చేర్చడానికి తలపెట్టినట్టి ఇది. ఆప్రకటనలో అడుగున జతపరిచిన ఫారములో వివరాలను నమోదుపరిచి వివిధ రంగాలలో (విదేశాలలోకూడా) పని చేస్తున్న పట్టభద్రులైన శాస్త్రజ్ఞులు, సాంకేతిక నిపుణులు సి.ఎస్.ఐ.ఆర్; రఫీమార్గ్, న్యూఢిల్లీ-1 కి ఇప్పటికే పంపివుండవచ్చు. ఉద్యోగాలలో వున్నవారేగాక, ఉద్యోగవిరమణ చేసినవారు, ఉన్నత శాస్త్రవిద్యాభ్యాసంచేసి ప్రస్తుతం నిరుద్యోగులుగా వున్న యువతీ యువకులుకూడా తమ అభిమాన శాస్త్రవిషయాన్ని, సాధించిన పరిశోధనా ఫలితాలను ఆ ఫారంలో వ్రాసి పంపుకోవచ్చునని ఆప్రకటన కోరింది. ఇప్పటివరకు వాటిని పంపనివారు పత్రికలో వెలువడిన ప్రకటనను శ్రద్ధగా, సాకల్యంగావరిశీలించి సాధ్యమైనంత త్వరలో పంపగలరని ఆశిస్తున్నాము. —సం]

పరిశ్రమాభివృద్ధికి అనంతరామకృష్ణన్ సేవ

ప్రముఖుల శ్రద్ధాంజలి

మద్రాస్, ఏప్రిల్ 18 : ఇవ్వాళ ఉదయం స్వర్గస్థులైన శ్రమ మరియు పరిశ్రామికవేత్త శ్రీ ఎస్. అనంతరామకృష్ణన్ అంత్యక్రియలు సాయంత్రం మైలాపూర్ – స్మశానవాటికలో జరిగాయి.

అనేకమంది మిత్రులు కీర్తిశేషునికి సంబంధమున్న కంపెనీలలో పనిచేసే ఉద్యోగులు, కార్మికుల శవము ఊరేగింపులో పాల్గొన్నారు.

అనంతరామకృష్ణన్ యాజమాన్యములోవున్న సంస్థల్ని మూసివేయబడినవి. మద్రాస్ ప్రాడక్టివిటీ కౌన్సిల్ కార్యాలయాన్ని కూడా మూసివేశారు.

పరిశ్రమలమంత్రి శ్రీఆర్.వెంకట్రామన్ శ్రద్ధాంజలి సమర్పిస్తూ స్వర్గీయ అనంతరామకృష్ణన్ మద్రాస్ రాష్ట్రంలోని ప్రముఖ పారిశ్రామిక వేత్తలలో ఒకరని అన్నారు.

"మోటారు విభాగాలవృత్తిలో మద్రాస్ భారతదేశములో 'డిట్రాయిట్' అంటిదనే కీర్తివుంది. ఈ కీర్తి లభించుటకు శ్రీ అనంతరామ కృష్ణన్ కూడా ఒక భాగస్వామి. అభ్యుదయ భావాలగల యజమాని సమష్టి యాజమాన్య మండలిని ఏర్పాటుచేసిన ప్రథమ పారిశ్రామిక వేత్తలలో శ్రీ అనంతరామ కృష్ణన్ ఒకరు" అని శ్రీ వెంకట్రామన్ అన్నారు.

శ్రీ అనంత రామకృష్ణన్ మరణవార్త అందగానే నగరములోని పారిశ్రామిక వేత్తలు, వ్యాపారస్తులు, ప్రభుత్వ ఉన్నతోద్యోగులు, శ్రీ అనంత రామకృష్ణన్‌కు సంబంధమున్న కంపెనీలో పనిచేసేవారు కీర్తిశేషుని ఇంటికి వెళ్లి శ్రద్ధాంజలి సమర్పించి వారి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు.

పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్, యు.ఎన్. కాశ్మీర్ జనరల్ డాక్టర్ అల్బర్టు ప్రాంక్లిన్ కీర్తిశేషుని ఇంటికివచ్చిన వారిలో వున్నారు. గవర్నర్ తరఫున ఎ.డి.సి. వచ్చి అనంత రామకృష్ణన్ భౌతిక దేహంపై పుష్పగుచ్ఛము వుంచారు. ఇంకా అనేక సంస్థలవర్తన కూడా పుష్పగుచ్ఛములు వుంచబడినవి.

శ్రీ అనంత రామకృష్ణన్ వయస్సు 69 సంవత్సరాలు. ఛార్టర్డు అకౌంటెంటుగా జీవితమును ప్రారంభించి స్వయంకృషిద్వారా పైకివచ్చిన వ్యక్తి ఆయన. తిరువెళ్వేలిలో అల్వార్‌కురిచిలో 1905 లో జన్మించారు. అంబాసముద్రములోను తరువాత మద్రాస్‌లోను విద్యాభ్యాసము పూర్తి అయిన తరువాత కొద్దాళ్లు ప్రెజర్ లండ్ అండ్ ఛార్జర్డు అకౌంటెంట్లదగ్గర అప్రెంటిస్‌చేసి 1928 లో చార్టర్డు అకౌంటెంటు అయ్యారు. ఆ తరువాత కార్యదర్శిగా సింప్సన్ కంపెనీలో చేరారు. శ్రీ అనంత రామకృష్ణన్‌ను ఈ నాటి సింప్సన్ గ్రూపు పరిశ్రమలకు నిర్మాతలని చెప్పవచ్చు. రిజర్వు బ్యాంకు ప్రాంతీయమండలి సభ్యులు. దాన, ధర్మాలకు మంచిపేరు గడించారు. వారి విరాళముపొందని సత్కార్యక్రమమేమీలేదని చెప్పవచ్చును. అల్వార్‌కురిచిలో పరమ కళ్యాణి ఉన్నత పాఠశాలను, కళాశాలను స్థాపించారు. రోజువారీ తరగతి చదివే సంస్కృత విద్యార్థులకు ఉపకారవేతనాలు ఇచ్చి ఆదరించారు.

శ్రీ అనంతరామకృష్ణన్‌కు భార్య ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు వున్నారు.

నగరపాలక సంఘం సంతాపం

శ్రీ అనంతరామకృష్ణన్ మృతికి సంతాప సూచకముగా మద్రాస్ నగరపాలక సంఘం సమావేశము వాయిదా పడింది. శ్రీ అనంతరామకృష్ణన్ మృతికి సంతాపము తెలుపుతూ తీర్మానము చేశారు.

కేంద్రమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు మెంగుళూరులో 'శ్రీ అనంతరామకృష్ణన్ మృతి మద్రాస్ రాష్ట్రానికి తీరనిలోటు' అని అన్నారు.

కృష్ణా, గుంటూరు జిల్లాలలో బియ్యంధరలు నిర్ణయం

ఈ రేట్లు ఖచ్చితంగా అమలుజరగాలని వర్తకులకు జిల్లా కలెక్టర్ల హెచ్చరిక

(స్వకీయ విలేకరి)

గుంటూరు, ఏప్రిల్ 16 : గుంటూరు జిల్లా గజెట్‌లో బియ్యపు ధరల నిర్ణయిస్తూ లోగడ చేసిన ప్రకటనను రద్దుచేస్తూ గుంటూరు జిల్లా కలెక్టరు శ్రీ వి. శ్రీనివాసాచారిగారు ఇప్పుడు మరొక ప్రకటన చేశారు. ఈ ప్రకటన ప్రకారం నన్న కునుము ధర కిలోగ్రాం 1కి 61 న. పైసలు. అక్కుక్కల 60 నయాపైసలు. కునుము 59 నయాపైసలు. ఇతర ముతకరకపు బియ్యం ధర కిలోగ్రాం 1 కి 57 నయాపైసలు.

ఇదివరలో చేసిన ప్రకటన ప్రకారం ఆ ప్రకటనలో ఉదాహరించిన ధరలు జిల్లా అంతటా 11—5—64 నుండి అమలులో ఉండేటట్లుగా జారీచేయబడింది. ఆ ప్రకటనను రద్దుచేస్తూ ఇప్పుడు జారీచేసిన ప్రకటన ప్రకారం ఈనెల 11 వ తారీఖునాడే జిల్లా అంతటా పై ధరలు అమలులోకి వస్తాయి.

గుంటూరుజిల్లాలోని బియ్యపు వర్తకసంఘాల ప్రతినిధులు చర్చలు జరుపుకొని పై ధరలకు చిల్లరగా అమ్మునట్లు నిర్ధారణ చేసుకొన్నారు.

జిల్లా కలెక్టరు ఆ నిర్ధారణ కంగీకరించి యీ గజెట్ ప్రకటన చేశారు.

కొత్తగా నిర్ణయించిన బియ్యం ధరలు వర్తకులకు గాని, వినియోగదారులకుగాని అసంతృప్తిలేకుండా అమలుజరిగి, పరిస్థితులు ప్రశాంతంగా ఉండగలవనే ఆశాభావాన్ని జిల్లా కలక్టరు శ్రీ శ్రీనివాసాచారిగారు వెల్లడించారు.

కృష్ణాజిల్లాలో

బందరు, ఏప్రిల్ 16 : కృష్ణాజిల్లాలో అక్కుక్కల బియ్యం కిలో 60 న. పైసల్లో నిర్ధారగాను 58 న. పైసలతోకు ధరగాను నిర్ణయించి అవి అమలుచేయాలని, లేనిచో తీవ్ర చర్యలు తీసుకుంటామని కృష్ణా కలెక్టరు శ్రీ కె. మల్లయ్యణం మొన్న యిక్కడ జరిగిన మిల్లర్లు, వర్తకుల సమావేశములో హెచ్చరిక చేశారు. ఈ సమావేశానికి కలెక్టరు అధ్యక్షత వహించారు.

ఈ సభలో వర్తకులు "ప్రభుత్వం తెచ్చిన సేకరణకు ముందు యిచ్చిన హామీని అమలు చేయాలని" కలెక్టరుకు విజ్ఞప్తి చేశారు. అందులో యిలా కోరారని తెలుస్తున్నది : "లేవీ సేకరణ 40 శాతం (రాష్ట్రానికి 25, కేంద్రానికి 15) పోను మిగిలిన 60 శాతం మిల్లర్లు తమ యిష్టానుసారం, యిష్టమైన ధరకు అమ్ముకోవచ్చునని హామీ యివ్వటం జరిగింది. అందుచే అధిక ధరలకు ధాన్యం కొనుగోలు చేయటం జరిగిందని, ఇప్పుడు ఆ హామీని కాదని కొత్తగా ధరలు నిర్ణయించి అమ్మాలని నిర్బంధం విధించాలని మిల్లర్లు, వర్తకులు కూడా పెద్ద నష్టాలు నష్టపోతారని, ఇది పెద్ద అన్యాయము".

ఖమ్మంజిల్లా ఆహారధాన్య వర్తకుల సంఘం

ఖమ్మం, ఏప్రిల్ 12 : ఖమ్మం జిల్లా ఆహార ధాన్య వర్తకుల సమావేశము స్థానిక వర్తక సంఘ కార్యాలయంలో జరిగినది—జిల్లాలోని అన్ని ప్రాంతాల వారు సమావేశంలో పాల్గొన్నారు. ఆహార ధాన్యముల కైసెన్సింగు ఆర్డరులోని ఆచరణ సాధ్యముగాని నిబంధనలను సడలించని పక్షమున ఆహార ధాన్యముల వ్యాపారమును విరమించవలెనను రాష్ట్ర ఫెడరేషన్ అడహాక్ కమిటీ తీర్మానమును యథాతథంగా ఆమోదిస్తూ తీర్మానించారు. ఖమ్మం జిల్లా ఆహార ధాన్య వర్తక సంఘముల ఫెడరేషన్ అనుపేరుతో జిల్లా సంస్థను ఏర్పాటు చేస్తూ ఈ దిగువ సభ్యులతో కార్యాచరణ సమితిని ఎన్నుకొన్నారు. శ్రీ కుంచపర్తి లక్ష్మీనారాయణగారు, అధ్యక్షులు శ్రీ కేత్‌మల్ పారిఖ్ (కొత్తగూడెం) వేముల గుర్వయ్యగారు, మధిర, ఉపాధ్యక్షులు) ఉరిమెళ్ళ షణ్ముఖాచారిగారు (ఖమ్మం) కార్యదర్శిగా నున్నా, శ్రీ దుర్గాలాల్‌గారు (ఇల్లెందు) కొదుమూరు రాఘవులుగారు (కొత్తగూడెం) లగడపాటి లక్ష్మి నరసయ్యగారు (వైరా) సంయుక్త కార్యదర్శులు గానూ, శ్రీ రాయపుడి వెంకట పిచ్చయ్య గారు, (ఖమ్మం) కోశాధ్యక్షులు సభ్యులు శ్రీ రంగా నారాయణ గారు, (వైరా) కందుకట్ల వెంకటయ్య గారు (మధిర), సాగర్‌మల్‌గారు (కొత్తగూడెం), సీతారాంగారు (కొత్తగూడెం) రామచంద్ర గోయంకాగారు (ఇల్లెందు), డి. భీమయ్యగారు (ఇల్లెందు), తేరాల పాపయ్యగారు (ఖమ్మం) కుర్మాపు నత్యనారాయణ గారు (ఖమ్మం), యర్రా లక్ష్మీ నరసింహారావు గారు (ఖమ్మం), పూటకూరు లింగయ్యగారు (ఖమ్మం), కొత్రా యోగానందరావుగారు (కొందపల్లి), కనుమర్రపుడి మల్లేశంగారు (కొందపల్లి), సీమకుర్తి రామమూర్తి గారు (ఖమ్మం), రాయపుడి వెంకటేశ్వర్లు గారు (ఇల్లెందు), యర్రా పాపయ్యంతరావు గారు (వైరాపల్లి), గెల్లా కేశవరావుగారు (ఖమ్మం)



గణేష్ డిలైట్ పంకాలు

మిక్కిలి అధికంగా కోరబడుచు, ఇండియాలో 3800 పైగల డీలర్లచే అమ్మబడుచున్నవి

ది గణేష్ ఫ్లోర్ మిల్స్ కంపెనీ లి., 64-65, నజఫ్‌ఘర్ రోడ్, న్యూఢిల్లీ-1కి

డీలర్‌షిప్‌లకు వ్రాయండి : ది గణేష్ ఫ్లోర్ మిల్స్ కంపెనీ లి., 2, తంబు చెట్టి వీధి, మద్రాసు-1 (ఫోన్: 21680) * తెలంగాణాకు ఏజెంట్లు : మధుర సోల్ ఇండియా కార్పొరేషన్ ప్రై. లి., 6-సి, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్. * కృష్ణాజిల్లాకు ఏజెంట్లు : సన్‌రైస్ ఎలెక్ట్రికల్స్, కావ్వెంట్ వీధి, విజయవాడ. * కేరళకు సోల్ ఏజంట్లు : పి. కేశవన్ & కో., టి.డి. రోడ్, ఎర్నాకులం (ఫోన్: 426) * మైసూరు స్టేటుకు సోల్ ఏజెంట్లు : ది అశోకా ఎలెక్ట్రికల్ & ఇంజనీరింగ్ కంపెనీ, 6, బ్రిగేడ్ రోడ్, బెంగుళూరు-1 (ఫోన్: 4200)

JWT-GF 3055

కుటుంబం అంతటికీ ఉపకరించే సముచితమైన సబ్బు

మార్గో సబ్బు



అతి నాజూకుగా, రమ్యమైన వాసనతో ఈ సబ్బు తీరికు, పిల్లలకు అతి మృదువుగా వుండే చర్మాన్ని వరిపోషించడంలో సాటిలేనిది. శుద్ధిచేసిన వేపనూనెతో తయారుచేసి, సుగంధ పరిమళాలతో మేళవించబడిన ఈసబ్బు చర్మవ్యాధు లన్నింటినీ నివారించి, శరీరానికి వన్నె అందజేయడంలో ప్రసిద్ధికెక్కినది.

CHC 17 TB

ది కలకత్తా కెమికల్ కంపెనీ లిమిటెడ్, కలకత్తా - 29

దక్షిణ ఇండియా ఆఫీసు : 5/149, బ్రాడ్వే, మద్రాసు-1.

రెట్టింపు జాగ్రత్త పడండి



భారతదేశములో ఎక్కువ పేరుగాంచిన టంబ్లర్ తాళము కప్పులను కొనునప్పుడు "లంగరు" గుర్తును మరియు "గోద్రెజ్" పేరును చూచి కొనండి. ప్రత

జకర్తా సమావేశంపై స్వరణ్ సింగ్ 'నివేదిక'

భారత్ అభిమతానుసారమే నిర్ణయాలు జరిగినట్లు విశదీకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17: ఆసియా ఆఫ్రికా దేశాల ద్వితీయ మహాసభకు పోవియట్ యూనియన్‌ను ఆహ్వానించాలనే ప్రతిపాదన జకర్తా సమావేశంలో తిరస్కరించ బడలేదని సర్దార్ స్వరణ్ సింగ్ నేడు స్పష్టీకరించారు.

మహాసభ ఎక్కడ, ఎప్పుడు జరిగాలి, ఏమి చర్చించాలి అనే విషయాలపై భారతదేశం అభిప్రాయాలకు అనుగుణమైన సమాధానాలే జకర్తా సమావేశంలో కుదిరినవనీ, ఏయేదేశాలు పాల్గొనాలనే విషయంలో మాత్రమే కొంత అభిప్రాయభేదం కనిపించిందనీ ఆయన అన్నారు.

జకర్తాలో జరిగిన సన్నాహ సమావేశంలో భారత ప్రతినిధివర్గ నాయకుడుగా పాల్గొన్న సర్దార్జీ నేడు పత్రికాగోష్ఠిలోనూ లోక్‌సభలోనూ అక్కడ తమ అనుభవాలను వివరించారు.

చైనా ప్రతినిధివర్గం మరి ప్రతినిధి కరంతో 'దోస్తీ' కి ప్రయత్నించినమాట నిజమేనా అని శ్రీ హెచ్. వి. కామత్ (లోక్‌సభలో) అడుగగా, అటువంటిదేమీలేదనీ సమావేశ మందిరంలో తప్పమరెక్కడ చైనావారూ మనవారూ కలుసుకోలేదనీ సర్దార్జీ తెలియజేశారు.

మహాసభకు సోవియట్ యూనియన్‌నూ మలేసియానూ ఆహ్వానించాలని మనం ప్రతిపాదించాము. శ్రీలంక బలపరిచింది. మలేసియానూ ఆహ్వానించాలనే దానిని టాంజానీకా, కామెరూన్, ఇరాన్ కూడా బలపరిచాయి. సోవియట్ యూనియన్‌ను ఆహ్వానించటాన్ని చైనా, గిని, మలేసియాను ఆహ్వానించటాన్ని చైనా ఇండోనేసియా వ్యతిరేకించాయి.

ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే మలేసియా దౌత్య సంబంధం, స్నేహ బాంధవ్యంగల పాకిస్తాన్ కూడా మలేసియాను ఆహ్వానించాలనే ప్రతిపాదనను బలపరచటానికి ముందుకు రాకపోవటం.

ఇజేల్‌ను ఆహ్వానించకపోవటమే విషయంలో ఏకాభిప్రాయం వుంది.

సోవియట్ యూనియన్ విషయం మహాసభకు ముందు జరిగే విదేశాంగమంత్రుల సమావేశంలో రావచ్చు. అప్పుడు వారు ఆహ్వానించటానికి నిర్ణయించితే రష్యా మహాసభలో పాల్గొనగలదు. జకార్తాలో ఈ విషయమై మిగతా దేశాలు ఖచ్చితమైన వైఖరి వహించలేదు. చాలా దేశాలు తమ ప్రభుత్వాల అభిప్రాయాలు తెలుసుకొంటున్నామని చెప్పారు.

మలేసియా విషయంలో చాలా దేశాలు అనుకూల్యం ఎందుకు చెల్లడించలేదో నేను చెప్పలేను. కాకపోతే అతిథ్యం ఇచ్చిన ఇండోనేసియా అందుకు వ్యతిరేకం కావటంవల్ల అని మనస్సులో వున్నది బయటికి చెప్పటానికి మొహమాట పడివుండవచ్చు. ఏమైనా మలేసియా విషయంలో ఆఫ్రో ఆసియాదేశాల మద్దతు విస్తారంగా పుంటుందనటంలో సందేహం లేదు. ఒక దేశానికి ఇంకో దేశానికి వుండే తగాదాలు ఈ అహ్వానాలకు ఆటంకం కారాదని భారతదేశం సూచించింది.

మలేసియాకు, ఇండోనేసియా, ఫిలిప్పీన్సుకూ గల పేచీ త్వరలోనే తీరిపోతుందని, ఆ దేశానికి ఆహ్వానం అనతికాలంలోనే వెళ్లటం సాధ్యం కావచ్చునని ఇండోనేసియా విదేశాంగమంత్రి సమావేశంలో చెప్పారు.

సోవియట్ యూనియన్‌కు ఆహ్వానాన్ని చైనా విదేశాంగమంత్రి 'పీట్' చేశారనీ, తమకు వ్యతిరేక నిర్ణయం జరిగితే తామే నిష్క్రమిస్తామన్నారని వచ్చిన వార్తల గురించి అడగగా, అటువంటిదేమీ జరగలేదని సర్దార్జీ చెప్పారు.

భారత్ ప్రతిపాదన బేసబబని చెన్ యీ

ఆసియా ఆఫ్రికా మహాసభకు రష్యాను ఆహ్వానించాలని భారతదేశం చేసిన ప్రతిపాదన బేసబబైనదని చైనా విదేశాంగమంత్రి చెన్ యీ నేడు జకార్తాలో అన్నారు. సోవియట్ యూనియన్ ఆఫ్రికన్ దేశంగానీ, ఆసియా దేశంగానీ కాదని అందరికీ తెలిసిన సంగతేనని కూడా ఆయనన్నారు.

పన్నాహాసమావేశం అభిప్రాయభేదాలను ప్రక్కకుపెట్టి సామ్యాలకోసం ప్రయత్నించి సంప్రతింపులద్వారా ఏకాభిప్రాయం సాధించే సిద్ధాంతాన్ని అనుసరించి, ఈ ప్రతిపాదనను 'నిరాకరించిం'దని ఆయన అన్నారు. సన్నాహ సమావేశాన్ని 'భగ్నం' చేయటానికి సామ్రాజ్యవాదులూ, అభివృద్ధి విరోధకులూ సర్వప్రయత్నాలూ చేశారనీ, కానివి ఫలించలేదనీ కూడా ఆయనఅన్నారు.

ఆఫ్రో ఆసియా ద్వితీయ మహాసభకు మలేసియా అహ్వానింప బడటానికి కృషిచేసినందుకు భారతదేశానికి మలేసియా ప్రధాని కృతజ్ఞత వెల్లడించారు,

మహాసభకు సన్నాహాలు చేసేందుకు జకార్తా సమావేశం ఏర్పాటుచేసిన స్థాయి సంఘంలో భారత్‌సహా 15 దేశాలు వున్నాయి. మిగతా దేశాలన్నీ: అల్జీరియా, ఐక్య అరబ్ రిపబ్లిక్కు, మొరాకో, ఘనా, గిని, ఇథియోపియా, చైనా, కాంబోడియా, పాకిస్తాన్, ఇండోనేసియా, టాంగానీకా, బర్మా, కొత్తగా స్వాతంత్ర్యం పొందినవారు రెండుదేశాలైనా.

ఆహారధాన్య పర్తుకుల లైసెన్సు పునర్వినియోగం సవరణలు

హైదరాబాద్, ఏప్రిల్ 16: ఆంధ్రప్రదేశ్ ఆహారధాన్యాల (లైసెన్సింగ్ మరియు నియంత్రణ) ఉత్తర్వులకు కొన్ని సూచనలు చేయబడినవి. ఇవి ఆహారధాన్యాల వర్తకులనుండి భారీ పరిమాణాలలో ఈ మార్పులు చేయబడినవి. ప్రజల అభిప్రాయాలు తీసుకొని వారి సలహాలతో ఈ మార్పులు చేయబడినవి.

6 స్టాంపులకు 40 వేల స్టెర్లింగు

బాన్డ్, ఏప్రిల్ 17: అక్కడి జరిగిన తపాలాబిళ్ళల వేలంలో 6 స్టాంపులకు 47వే వేల స్విస్ ఫ్రాంకులు (40 వేల స్టెర్లింగు) లభించాయి. ఇది రికార్డు ధర.

ఈ స్టాంపులను "జెనీవా డబుల్" అంటారు. ఇవి 1843 నాటివి. స్విస్ సిగరెట్టు పారిశ్రామికుడు కీ. శ్రీ మారిస్ బ్రుక్‌వి. రెండు స్టాంపులను ఒకదానిమీద ఒకటిగా ముద్రించినందువల్ల ఈ తపాలాబిళ్ళలకు "డబుల్" అని పేరువచ్చింది.

శరణార్థులకు ఆంధ్రలో పునరావాస సౌకర్యాలు

2 వేల కుటుంబాలకు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18: తూర్పు పాకిస్తాన్‌నుంచి వచ్చిన శరణార్థి కుటుంబాలలో 2 వేల కుటుంబాలకు పునరావాస సౌకర్యాలు కల్పించబడతాయి.

ఇందుకుగను కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలలోను సంప్రదించి కొన్ని ఏర్పాట్లు చేసింది. ఏప్రిల్ 15 జరిగిన ఏర్పాట్ల ప్రకారం ఆంధ్రప్రదేశ్ 2 వేల శరణార్థి కుటుంబాలకు ఆశ్రయం ఇస్తుంది.

ఈ శరణార్థుల నిమిత్తం అయ్యేఖర్చులను తట్టుకునేందుకు గాను కేంద్రప్రభుత్వం వివిధరాష్ట్రాలకు 53 లక్షల రూపాయలు మంజూరుచేసింది.

దేశంలో ఆహారస్థితి

పరిశీలనకు అమెరికా వ్యవసాయ మంత్రి పయనం

వాషింగ్టన్, ఏప్రిల్ 18: భారతదేశంలో ఆహారసమస్యను గురించి, అమెరికా ఆహార ధాన్యాల సరఫరా అవసరాలను గురించి స్వయంగా పరిశీలన జరపడానికిగాను అమెరికా వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ ఫ్రీమన్ నిన్న భారతదేశానికి బయలు దేరారు.

భారతదేశంలో ఆయన భారతదేశంలోను తాయ్‌లాండులోను పనిచేస్తున్న అమెరికన్ ఉద్యోగులతో అగ్నేయ ఆసియా ఆర్థిక, వ్యావసాయిక సమస్యలను గురించి, పారిశ్రామ్య సమస్యలను, అభివృద్ధి సమస్యలను గురించి చర్చిస్తారు.

భారతదేశంలో శ్రీ ఫ్రీమన్ పరిశీలనా పర్యటనలో పాటు వుంటారు. ఏప్రిల్ 25 నాటికి తిరిగి వాషింగ్టన్ చేరుకుంటారు.

భారత్‌కు బయలుదేరుతూ శ్రీ ఫ్రీమన్ ఇట్లా అన్నారు: "పి. ఎల్. 480 క్రింద అమెరికానుంచి అధికమైన సహాయాన్ని భారతదేశం పొందుతున్నది. నేను ఇప్పుడు ఈ కార్యక్రమాన్ని క్షుణ్ణంగా పరిశీలించ దలచుకున్నాను. ఇందువల్ల భారతదేశంలో కల్గుతున్న సమస్యలితాలేమిటో, ఈ సహాయాన్ని ఇంకా కట్టుదిట్టం చేయగల అవకాశాలు ఏమివున్నాయో, ముఖ్యంగా భారతదేశం ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలకు ఈ సహాయం ఎట్లా ఉపయోగపడుతుందో పరిశీలిస్తాను.

"అంతేగాక భారతదేశంలో వుండగా, ఆ దేశంలో పంటల పరిస్థితిగూర్చిగూడా తెలుసుకుంటాను. ధాన్యోత్పత్తిని అధికం చేసుకోవడంలో భారతదేశం కొంత అభివృద్ధిని సాధించింది. కాని ఈ శీతాకాలంలో అక్కడ కొన్ని ప్రాంతాలలో పంటలు చాలా దెబ్బతిన్నాయి. అందువల్ల ఆ దేశంలో కొన్ని ప్రాంతాలలో ఆహారధాన్యాల కొరత తీవ్రమైపోయింది."

రాష్ట్ర సమగ్రాభివృద్ధికి భారీ, లఘుపరిశ్రమలస్థాపన

ముందుకొచ్చేవారికి ప్రభుత్వ సహాయ సహకారాలుంటవని ముఖ్యమంత్రి వివరణ

(స్వకీయ విలేఖరి)

ఒంగోలు, ఏప్రిల్ 18: ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికి భారీ, లఘుపరిశ్రమలను ప్రారంభించేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తిచేశారు.

దేనిలో మంచినీటి ఎద్దడిలేకుండా చూచేందు కుద్దేశించి, ప్రయోగాత్మక మంచి నీటి పథకానికి నిన్న రంగారావు చెరువుదగ్గర ప్రారంభోత్సవం చేసిన సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి యింకా ఇలాచెప్పారు: "సహకార పద్ధతిన భారీ లఘుపరిశ్రమలను ప్రారంభించేందుకు వ్యక్తిగతంగా ముందుకొచ్చేవారికి ప్రభుత్వము ఆర్థికసహాయ, సహకారాల నిస్తుంది.

వ్రణాలికా పథకాలు, వీలాంటి ఆటంకాలు లేకుండా అమలుజరిగేట్లు చూడాలి. అపార ధాన్యాగారాలు అదుపులోవుండాలి. ఇందుకు వ్యాపారులు సహకరించాలి. ప్రజలు కష్టపడకుండావుండేట్లు చూడాలి. ప్రజలు కాంగ్రెసును, కాంగ్రెసు ప్రభుత్వాన్ని బలపరచాలి."

ఈ సందర్భంగా పురపాలక సంఘ కార్యాలయం ఆవరణలో ముఖ్యమంత్రికి పౌరసన్మానము జరిపారు. ఈ సభకు జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రొండా నారపరెడ్డి అధ్యక్షత వహించారు. పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ వరదా నారాయణరావు ముఖ్యమంత్రికి పౌరసన్మానపత్రాన్ని సమర్పించారు. ఆర్థంకి కోఆపరేటివ్ యూనియన్ తరఫున శ్రీ జి. ఆదినారాయణ, ఒంగోలు మండల కాంగ్రెసు తరఫున శ్రీ బి. వెంకటేశ్వరరెడ్డి ముఖ్యమంత్రికి ప్రత్యేక సన్మానపత్రాలు సమర్పించారు.

ఒంగోలు పంచాయితీ సమితి, మద్దిపాడు సమితి, తదితర సంస్థల తరఫున కొందరు, వ్యక్తిగతంగా మరికొందరు ముఖ్యమంత్రికి సన్మాన పత్రాలు సమర్పించారు.

కాంగ్రెసును పటిష్టం చేయవలసిందిగా అభ్యర్థిస్తూ మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగార్లు కూడా ఉపన్యసించారు. మునిసిపల్ కమిషనర్ శ్రీ జి. శేషేంద్రశర్మ పద్యాలు పఠించారు. మహారంగ్ బెండింగ్ ఇంజనీరు శ్రీ ఉప్పుడ్ ఒంగోలు మంచినీటి సరఫరా పథకానికి సంబంధించిన విషయాలను వివరించారు. పురపాలకాధ్యక్షుడు ఉపాధ్యక్షుడు డా. రామకృష్ణ వందన సమర్పణ చేశారు. ముఖ్యమంత్రి ప్రత్యుత్తరం ఇచ్చినందు రాగానే వారికి ఘనస్వాగత మివ్వబడింది.

బరిస్సా మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానాలు ఓటమి

భువనేశ్వర్, ఏప్రిల్ 17: బరిస్సా మంత్రి మండలిపై సి. పి. ఐ. సభ్యులు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాలు 77-48 ఓట్లతో ఓడించబడినవి.

కొత్తరాయితీలవల్ల 66 కోట్లు నష్టం

ఆర్థికమంత్రి వెల్లడి: కట్టుదిట్టంగా వసూలు చేయాలని సంకల్పం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18: రాబడిపన్నులో ప్రవేశపెట్టిన మార్పులవల్ల ప్రభుత్వానికి వ్యక్తులపై పన్నులవల్ల వచ్చే ఆదాయంలో 36 కోట్లునష్టం వస్తున్నదని ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు లోక్‌సభలో ఫైనాన్స్‌బిల్లుపై సాధారణ చర్చకు సమాధానం ఇస్తూ చెప్పారు.

సూపర్ ప్రాఫిట్స్ పన్నువల్ల వస్తున్న ఆదాయంలో 30 కోట్లు నష్టపోయాను అన్నారు. కట్టుదిట్టంగా పన్నులను వసూలు చేయడంద్వారా ఈ నష్టాన్ని తాము భర్తీ చేయదలచుకున్నట్లు ఆయన ప్రకటించారు.

కొత్త పునరావాసమంత్రి అయిన శ్రీ మహావీర్ త్యాగిని, పునరావాస వ్యవహారాలకు సంబంధించిన ఒత్తిడి తగ్గగానే ప్రత్యేక ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమాలగూర్చి మాట్లాడుతూ వుండవలసిందిగా కోరడం జరుగుతుందనిగూడా శ్రీ కృష్ణమాచారి ఈ సందర్భంలో ప్రకటించారు. [ప్రత్యేక ప్రాంతాలనగా వెనకబడి వున్న ప్రాంతాలని అర్థం.]

కార్పొరేట్ రంగానికి పన్నుల విషయంలో ప్రకటించిన సౌకర్యాలను లేక మినహాయింపులను గూర్చి ప్రస్తావించి, ఆ సౌకర్యం పంపిణీ కోసం కల్పించబడలేదని, ద్రవ్య ధారలను అధికంచేసుకునే నిమిత్తం కల్పించబడిందని ఆయన వివరించారు.

"ముందు ముందు పెట్టుబడులను పొదుపు పద్ధతుల ద్వారా డబ్బును సమకూర్చే బాధ్యత అధికంగా కార్పొరేట్ రంగంమీద పడుతుంది. అట్లాగే సామాన్య జనంమంచి గూడా పొదుపు మొత్తాలను అధికంగా సమీకరించవలసి వుంటుంది. ఇకముందు బాగా ధనవంతులని చెప్పదగిన వారెవరూ వుండరు" అన్నారు.

మొనావరీలు కమిషన్ సిఫార్సులను అమలు పరచవలసి వచ్చినప్పుడు, అవి అమలు జరిగినప్పుడు, సహజంగా పాత మొనావరీలు ఏవీ మిగలవు, అని పోవడానికి ఈ సిఫార్సులు పని చేస్తాయి. అయితే అప్పుడు వ్యక్తులకు స్వేచ్ఛ లభించి పనిచేసేందుకు ఉత్సాహం పుట్టి కొత్త మొనావరులు తల ఎత్తవచ్చు అని ఆయన చెప్పారు.

శ్రీ కృష్ణమాచారి తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

"వ్యక్తి కృషికి తగిన ప్రోత్సాహమివ్వడం అవసరమని శ్రీ కృపాలానీ గుర్తించారని నాథ్‌పాయ్ అన్నారు. నేనుకూడా అందుకే ప్రయత్నిస్తున్నాను"వ్యక్తికి తగినంత ప్రోత్సాహం ఉండాలి. సామాజిక వ్యవస్థ ఎటువంటిదైనా, అందులో ప్రతివ్యక్తి తమ పాత్ర తమ నిర్వహించాలి. లేకపోతే జరిగేదేమీ ఉండదు."

"వ్యయంపై పన్నుతగ్గింపవేళపెట్టాలంటే వాకు పూర్వం ఉన్నవారు (ఆయన చిరకాల మిత్రుడు) చేసినపని తిరుగులేదాలని కాదు. సంపదపన్ను, దానాలపన్ను' వ్యయం పన్ను ఇలాంటి పన్నులైతే వసూలుచేయడం తేలికగనుక వ్యయం పన్నును తిరిగి ప్రవేశపెట్టాను"

"1956 లో 150 కోట్లున్న ఆదాయం ఇప్పుడు 521 కోట్లు అయింది. వర్తమాన సంవత్సరం లక్ష్యాన్నిగురించి నేను నా ఆఫీసర్లతో మాట్లాడాను. ఈ లక్ష్యాన్ని ఎక్కువ స్థాయిలోనూ నిర్ణయిస్తాము."

నిన్న నేను ప్రకటించిన రాయితీలు ముందే జయటికి పాక్కాయని శ్రీ ఎస్. ఎం. బెనర్జీ చేసిన సిద్ధాంతం సమంజసం కాదు. "వీటి యాలెవో తెలుసుకొనాలని ప్రయత్నించే వ్యక్తుల పెద్దలను ఏంచేయలేకపోతున్నాం. అదివారి వృత్తి. ఆ విషయాలు తెలియకుండా చేయాలన్నదే మన వృత్తి. ఈ పోటీలో ఒక్కొక్కప్పుడు నెగ్గుతాం; ఒక్కొక్కప్పుడు ఓడిపోతాం" అని ఆర్థికమంత్రి అన్నారు.

ఒక బొంబాయి వ్యక్తికి 17 వ తేదీన పన్నుల రాయితీలు గురించి ప్రచురించిన వ్యాసం, యీ మధ్యమించు ఫైనాన్స్ బిల్లులోని సవరణలన్నీ ఉన్నట్లు అయిన అంగీకరించారు.

"ఈ సవరణల ప్రతిపాదించదలచినట్లు ఏప్రిల్ 14 లోగ్సభకు నోటీసులు పంపాను. సవరణల ప్రతులు ఏప్రిల్ 16 వ పార్లమెంటు సభ్యులకు అందజేయబడినాయి. ఆ పత్రిక 17 వ తేదీది. అందువల్ల ఆ పత్రిక విలేఖరి సవరణల సమాచారం సేకరించి పంపి ఉండవచ్చు" అని వివరించారు.

దెయ్యాల భయం

పార్కా, ఏప్రిల్ 17: తూర్పు పాకిస్తాన్‌లోని బస్తార్ జిల్లాలో దెయ్యాలభయం అధికమైంది. ఇందువలనా అంగా తుపానుబాధితులకు సహాయం చేయడానికిగాను అమలుజరుగుతున్న కార్యక్రమాలు సూదా జాప్యం అవుతున్నాయి.

దెయ్యాలభయంతో ఊరు పనులు చెత్తాచెదారాన్ని తొలగించడం మానుకుంటున్నారు. తుపానుదెబ్బతిన్న గ్రామాలలోకు గ్రామస్థులు అదే భయంతో ఆ గ్రామాలలో నివసించడానికి నిరాకరిస్తున్నారు.

ప్రజల ఈ భయం చూచి గ్రామాలలో "దెయ్యాలను" తగలెట్టటానికి అధికారులు ఆ గ్రామాలకు నిప్పు ముట్టించడానికి ఆలోచన చేస్తున్నారు.

ఈ వార్తలను తూర్పు పాకిస్తాన్‌లోని కొన్ని పత్రికలు ప్రకటించాయి.

ఒక కంపెనీకి లైసెన్సు ఇప్పించటంలో శ్రద్ధ

సభ్యుల ఆరోపణపై టి. టి. కె. ఖండన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17: కుట్టుయంత్రాల తాలుకు విడిభాగాల ఉత్పత్తికి సుందరం అండ్ కంపెనీకి లైసెన్సు యిప్పించటంలో తామున్నయంగా శ్రద్ధగా తీసుకున్నట్టు తమపై వచ్చిన ఆరోపణను కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు లోక్‌సభలో ఖండించారు.

శ్రీ టి. టి. కృష్ణమాచారి ఆర్థిక, రక్షణశాఖల సంయోజనశాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఈకంపెనీకి లైసెన్సు మంజూరుకు ప్రతిపాదన చేయబడిందని శ్రీ ఎస్. ఎం. బెనర్జీ (ఇం) ఏప్రిల్ 1 వ తేదీన లోక్‌సభలో ఆరోపించారు.

దీనికి సమాధానంగా శ్రీ కృష్ణమాచారి ఒక వివరణనిచ్చారు.

తాము ఆర్థిక, రక్షణశాఖల సంయోజన శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఈ ప్రతిపాదనను గూర్చి వినలేదని, ఆర్థికశాఖను స్వీకరించిన తర్వాత రమ ఉత్పత్తులకోసం ఈ ప్రతిపాదన తమవద్దకు వచ్చిందని శ్రీ కృష్ణమాచారి తెలియచేశారు. ఆఫీలు తమవద్దకు వచ్చినప్పుడు, ఆ కుటుంబానికి తమకు సన్నిహిత మైన సంబంధాలు ఉన్నందున దానిని ప్రధానికి నివేదించడానికి నిశ్చయించామని ఆయనచెప్పారు.

తిరిగి మళ్లా సభలో ఈ విషయమై ఆరోపణలు వచ్చేతవరకు ఆతర్వాత ఈసంగతి ఏమైందో తెలియదని, ఆరోపణలు వచ్చాక దర్యాప్తుచేయగా పరిశ్రమల మంత్రిత్వశాఖ సిఫార్సు చేసినట్టుగా ఈ ప్రతిపాదనను ప్రధాని ఆమోదించారని తెలిసిందని మంత్రి తెల్పారు.

ఈవిధంగా అసత్యమైన ఆరోపణలను ప్రచారంలోకి తెస్తే మంత్రులు ప్రతిష్ఠ దెబ్బతింటుందని ఆయన అన్నారు. ఇటువంటి సందర్భాలలో ఏం చేయవలసింది తెలుపవలసిందిగా ఆయన సభాపతిని, సభను కోరారు.

నవ్యంగా ఉన్నట్టు కనపడని ఈ వ్యవహారంలో దర్యాప్తు జరిగాలని మాత్రమే తాము కోరుతున్నామని శ్రీ బెనర్జీ అన్నారు.

సభాపతి ఈ విషయంలో సభ్యులకు కొత్త ఆదేశాలేమీ యివ్వ నవసరంలేదని, కాని సభ్యులు సభలో ఆరోపణలు చేసేముందు వాస్తవిక విషయాలను తెలుసుకోవలసి విజ్ఞప్తి చేశారు. ఆ మంత్రికి ఉత్తరంవ్రాసి విషయాలు తెలుసుకోవచ్చునని సభాపతి సూచించారు. మంత్రి జవాబు సంతృప్తికరంగా లేకపోతే ఆ విషయాన్ని సభలో ప్రస్తావనకు తేవచ్చునని ఆయన అన్నారు.

ఎటువంటి ప్రాముఖ్యతలేని ఈ విషయాన్ని ప్రధానికి ఉదహరించటమే అవసరంగా ఉన్నదని శ్రీమతి లేనా చక్రవర్తి (క) విమర్శించారు.

సభ్యులు తాము చెప్పినమాటలను మెరిబెట్టటానికి ప్రయత్నిస్తున్నారని శ్రీ కృష్ణమాచారి బదులు చెప్పారు.

ఇదివరలో ఒకసభ్యుడు ఒకమంత్రిపై ఆరోపణచేయగా మంత్రి దానిని నిరూపించమని సవాలుచేశారని, తర్వాత ఆ విషయం అటార్నీ జనరల్‌కు ఉదహరింపబడిందని. మంత్రి రాజీనామా చేయవలసివచ్చిందని శ్రీ ఎన్. జి. రంగ (స్వ. పా.) తెల్పారు. సభ్యులకు అందిన సమాచారం నిజమైనదీ, కాదీ ముందుగానే పూర్తిగా పరిశీలించటం సాధ్యం కాకపోవచ్చునని ఈ సంఘటన తెల్పుతున్నదని శ్రీరంగా అన్నారు. అందువల్ల ఈ విషయాన్ని సభ్యులు వివక్షణకు వదలి చేయాలని, అవి అసత్యాలే అయితే సభ్యులే అందుకు బాధ్యత వహిస్తారని ఆయన అన్నారు.

సభ్యులు వాక్స్వాతంత్ర్యంతో పాటు తమకున్న బాధ్యతను గుర్తించాలని కోరుతున్నామని సభాపతి శ్రీ హనుకుంసింగ్ జవాబిచ్చారు.

అమెరికా రక్షణ బడ్జెట్

వాషింగ్టన్, ఏప్రిల్ 18: 1964 – 65 ఆర్థిక సంవత్సరంలో రక్షణ ఖర్చులకు గాను అమెరికా ప్రజా ప్రతినిధుల సభ తాలూకు అప్రాప్రియేషన్స్ సంఘం 4675 కోట్ల 90 లక్షల డాలర్ల బడ్జెట్‌ను ఆమోదించింది. ఇది అమెరికా అధ్యక్షుడు కోరిన దానికంటే 685 మిలియన్ డాలర్లు తక్కువగావుంది.

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17: లుండ్‌నుంచి కాండ్లా రేవుకు 233 కిలో మీటర్ల నిడివి గల బ్రాడ్‌గేజ్ రైలుమార్గం నిర్మించబడుతుంది. అని రైల్వేమంత్రి శ్రీ వాసప్ప నేడు పత్రికావిలేఖరులగోష్ఠిలో తెలియజేశారు. దీని నిర్మాణానికి 14 కోట్ల 50 లక్షల రూపాయలు ఖర్చు కాగలదన్నారు. 1967–68 నాటికి ఇది పూర్తి అవుతుందన్నారు.

దక్షిణరాష్ట్రాలపట్ల కేంద్రం చిన్నచూపు

లోక్‌సభలో డి. ఎం. కె. సభ్యుని విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18: కేంద్ర ప్రభుత్వం దక్షిణ రాష్ట్రాల ఆర్థికాభివృద్ధి విషయంలో నిర్లక్ష్యాన్ని చూపుతున్నదని నేడు లోక్‌సభలో ఆర్థికబిల్లుపై సాధారణ చర్చను కొనసాగించి సభ్యుడు శ్రీ కె. రాజారాం (డి. ఎం. కె.) ఆరోపించారు.

ఉత్తర భారతాన్ని ఎదురుగా దక్షిణ భారతాన్ని పెట్టి పోల్చిచూడటం ఒక్క డి. ఎం. కె. పార్టీ వివాదం మాత్రమేకాదని ఇటీవల మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప దక్షిణరాష్ట్రాలు నిరాదరింపబడుతున్నట్లు బహిరంగంగా ఆరోపణ చేశారని శ్రీ రాజారాం తెల్పారు. కేంద్రప్రభుత్వం దక్షిణరాష్ట్రాలకు ఎరువు ఎందార ఫ్యాక్టరీలను మంజూరు చేయలేదని ఆయన వేలెత్తి చూపారు.

పరిశ్రమలతో నిర్వహించే ప్రాజెక్టులను దక్షిణ రాష్ట్రాలకన్నా ఉత్తర రాష్ట్రాలకే ఎక్కువగా కేటాయించారని, దేశంలో ప్రాంతీయ అసమానతలను నిలబెట్టటంలో కేంద్ర ప్రభుత్వం బ్రిటిషువారి అడుగుజాడలు పట్టుకున్నదనీ రాజారాం ఆయన అన్నారు.

ఇటీవల వెలువడిన ఎం. సి. ఎస్. పరీక్షా ఫలితాలనుగూర్చి ప్రస్తావిస్తూ ఆయన మద్రాసు రాష్ట్రంనుండి బహుకొద్దిమాత్రమే ఈ పరీక్షలో వెళ్లారని అన్నారు. ఈ సందర్భంలో ఆయన యూనియన్ పబ్లిక్ సర్వీసు కమీషన్‌ను విమర్శించారు. దానినిక ఆపేరుతో కాక 'ఉత్తరప్రదేశ్' సర్వీసుకమీషన్ అనే పేరుతో పిలువనున్నామని ఆయన తెల్పారు.

సర్వీసుకమీషన్ రాజ్యాంగంక్రింద ఏర్పాటైన స్వతంత్ర ట్రిబ్యూనల్ అని, సభ్యుడు దానిని విమర్శించకూడదని సభాపతి శ్రీ హనుకుంసింగ్ చెప్పారు.

తాముచేసిన విమర్శలో అభ్యంతరమేమైనా ఉంటే ఆమాటలను ఉపసంహరించుకుంటున్నామని శ్రీ రాజారాం తెల్పారు.

నాగార్జునసాగర్ డామ్ కుడివైపు ప్రాంతం

హైదరాబాద్, ఏప్రిల్ 18: గుంటూరు జిల్లాలో నాగార్జునసాగర్ డామ్ కుడివైపున 5.015 చదరపుమైళ్ళ ప్రాంతమును గుంటూరు జిల్లానుండి నిజహాయించి, నల్గొండజిల్లా, మిర్యాలగూడా తాలూకాలలో చేర్చాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఉత్తర్వు చేసింది.

క్రొత్త మర్ఫీ మోడలు నాలుగు ముఖ్యాంశాలు

- ఆధునిక అలంకరణకు తగ్గట్లు సుందరమైన డిజైనుతో లో-టైను వుడెన్ క్యాబినెట్.
- తళుక్కుమని నాబ్‌లతో ఆకర్షించే అందమైన బాటిల్-బోర్డు.
- ఆధునిక పద్ధతిలో ట్యూనింగు చిహ్నం.
- అతి సహజమైన స్వరము కొరకు సున్నితమైన ఓవల్ స్పీకరు.



మోడలు టిఎ 0922 ఎసి, మోడలు టియు 0922 ఎసి/డిసి

6-వాల్వులు • 3-బ్యాండ్లు • అవిచ్ఛిన్నమైన టోను కంట్రోలు • క్రొత్త పియానో-కీ స్విచ్ • ఎలక్ట్రికల్ లౌడ్ స్పీకరు • గ్రామఫోను పికప్ సాకెట్లు • వైటి స్పీకరు కొరకు సాకెట్లు.

ఎక్సైజు సుంకముతో సహా రు. 390/- అమ్మకం వన్ను యితర స్థానిక పన్నులు అదనము. అఖిల భారత వెల (మహారాష్ట్ర మినహా)

murphy radio

మర్ఫీ రేడియో మా ప్రతిమ అందించుటలో

NABHIKA

గాలిలో తేలుచుండునట్లు కనిపించును

అట్లాస్

చాలత్వరగాపోవు దృఢమైన బైసికిల్

చాలకాలము పనికివచ్చుటకు అచ్చితము చేయబడినది. అట్లాస్ సైకిళ్ళతేలికైన నవారిచేయుటంకూడా అద్భుతం. కొన్ని క్షణములలో మైళ్ళను దాటువచ్చును.

Atlas నేటి మేలైన బైసికిల్

ది అట్లాస్ సైకిల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, సోనేపట్, ఢిల్లీ దగ్గర

కాన్‌టేన్ స్టోర్సు డిపార్టుమెంటుద్వారా సైకిలుబాలకు సైకిళ్లు సప్లయిచేయువారు

GOOD YEAR

నేడే కొనండి

క్రొత్తగా అభివృద్ధిపరిచిన రబ్బరు మిశ్రమాలతో చేయబడినదీ

3-T నైలన్ కార్డ్ ట్రక్కు టైర్లు

అదనపు మైలేజీనిచ్చి మైలుకయ్యే ఖర్చును తగ్గించును



మన్నికైనతలు దృఢమైన 3-టి కార్డ్ టైర్లు

3-T కార్డ్ ఉక్కుకంటే దృఢమైంది

ఒక్క గుడ్‌ఇయర్‌కే యీ లక్షణాలున్నాయి!

ఈ ట్రాక్షన్ హై-మైలర్‌లోని 3-టి నైలన్ కార్డ్ సాటిలేని పటుత్వంవల్ల

- సామానుకు, నడిపేవారికుకూడా పూర్తి సంరక్షణ వుంది.
- ప్రేరిపోకుండా కాపాడే అద్భుతమైన పూర్తి పటుత్వము.
- పూర్వంకంటే రెండింతలు రీట్రెడింగ్ చేసుకోవచ్చును.
- మైలుకయ్యే ఖర్చు చాలా తక్కువ. ముందు వెనుక చక్రాలు కూడా అవి బాగా వస్తుతాయి. ఎక్కువ అగ్రత్త కోసం ముందు చక్రాలకు తప్పనిసరిగా వుండి తీరాలి.

"న్యాయస్థానాలకు తగిన గౌరవ మివ్వకపోతే..."

ప్రజాస్వామ్యం నియంతృత్వానికి దారితీస్తుందని శ్రీ నరసరాజు హెచ్చరిక

తూ॥ గో॥ జిల్లా న్యాయవాద సంఘాల అవతరణోత్సవ సభలో ప్రసంగాలు

(స్వకీయ విలేకరి)

రాజమండ్రి, ఏప్రిల్ 17 : "న్యాయస్థానాలకు ఇవ్వవలసిన గౌరవ మివ్వకపోతే ప్రజాస్వామ్యం నియంత్రృత్వానికి దారితీస్తుంది. న్యాయవాదులు పేల్కొని కార్మిక సంఘాలలాగా కలిసి కట్టుగా వ్యవహరించాలి." అని ఆంధ్రప్రదేశ్ సీనియర్ అడ్వొకేట్ జనరల్ శ్రీ దువ్వూరి నరసరాజు హెచ్చరించారు.

తూర్పు గోదావరిజిల్లా న్యాయవాద సంఘాల సమాఖ్య అవతరణ సందర్భంగా ఈనెల 11, 12 తేదీలలో న్యాయమూర్తి శ్రీ గంటి చంద్రశేఖరశాస్త్రి అధ్యక్షతన జరిగిన జిల్లాలోని న్యాయవాదుల సమావేశానికి ప్రారంభోత్సవం జరుపుతూ శ్రీ నరసరాజు ఇంకా యిలా అన్నారు :

"ప్రజాస్వామ్యంలో ఎంత మంచి ఆశిస్తామో అంత ప్రమాదం కూడ ఉన్నది. ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులలో అధిక సంఖ్య సభ్యుల పార్టీకి ఒకే ఒక వ్యక్తి నాయకుడుగా ఎన్నికవుతారు. అట్టి వ్యక్తి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగానో, కేంద్రంలో ప్రధానిగానో ఉంటారు. పరిపాలన నిర్వహణ వారి ఇష్టప్రకారం జరుగుతుంది. ఆ నాయకునికి ఏవో కొన్ని యోచనలు, పూనికలు ఉంటాయి. పార్టీ విప్ ఆధారంతో అవే పార్టీ విధానంగా నిర్ణయించబడుతాయి. చట్టాల రూపంలోకి వస్తాయి. ఆ నాయకుని నిర్ణయాలు, వారి మనసులో ఉద్భవించే రాగ, అనురాగ ఉత్పేక్షలో తుదకు శాసన స్వరూపం పొందుతాయి. అప్పుడు ప్రజాస్వామ్యం ఏక వ్యక్తి నియంతృత్వమునకు దారితీస్తుంది.

ఇక న్యాయవాద వృత్తిలో ఉన్నవారు, న్యాయాధికారులుగా ఉన్నవారు తమ తమ బాధ్యతలను మననం చేసుకొని, గతాన్ని కూలంకషంగా పరిశీలన చేసుకొని తమ వృత్తిలో వస్తున్నాన్ని పోల్చి చూసుకొని, జరుగబోయే పరిస్థితిని సమూలోచించుకొని నిర్ణయం చేసుకోవలసిన ఒక చరిత్ర ఘట్టములో ఉన్నారు.

రాజ్యాంగానికి వ్యతిరిక్తం జరుగకుండా న్యాయస్థానాల రక్షణ శ్రేణిగ ఉన్నాయి. శాసనసభలు చేసిన శాసనాలలో నూటికి ఏ బదింటిలోనో, అందలి భాగాలు చెల్లవని న్యాయస్థానాలు తీర్పు యిస్తే, పాలనాధికారంలో ఉన్నవారికి న్యాయస్థానాలపై చాలా చిరాకు కలుగుతోంది. ప్రజలచే ఎన్నుకోబడిన తాము ప్రజలకు సాంఘిక న్యాయం కల్గించేందుకే ప్రయత్నిస్తున్నామంటారు. నిజమే. సాంఘిక న్యాయం జరుగకుండా అవుచేయాలని గాని, అడ్డువడాలని గాని న్యాయస్థానాలు కోరటంలేదే! భారత రాజ్యాంగ పరిధిలోపలి శాసనాలు చేసిన యెడల, ఫలానా చట్టాలు చెల్లవు అని న్యాయస్థానాలు నిర్ణయించవలసిన పరిస్థితి ఎందుకు కల్గుతుంది? శాసనాలు చేసేవారు న్యాయవాద వృత్తిని, న్యాయస్థానాలను గౌరవించవలసిన స్థాయిలో పరిగణించక పోవటం విచారకరం. న్యాయవాదులు, న్యాయస్థానాలు ఏకమయ్యాయని చేసే నినాదము వాస్తవాన్ని మరుగుపుచ్చడానికి చేసే ప్రయత్నమే.

న్యాయవాదులు, న్యాయమూర్తులు, న్యాయాధికార్లు మధ్య గౌరవప్రదమైన సమాన స్థాయి, ఉదాత్త మర్యాద సంబంధాలుండాలి. ఇట్టి సత్సంబంధానికి—న్యాయాధికారులు న్యాయవాదుల పట్ల ఆదరణ, మర్యాద ప్రదర్శించడం, న్యాయవాదులు వాస్తవిక విషయాలు ప్రదర్శించడం చాలా అవసరం. కేసు విచారణ వాదాలు చిన్న తరువాత తీర్పు చెప్పుటకు నెలల కొలది వాయిదా వెయ్యడంవల్ల, న్యాయాధికారులు తాము విన్న విషయాలు మరచిపోయే ప్రమాద మంటుంది.

ఇక న్యాయవాదులు తమ స్వల్ప ఆదాయాన్ని గురించి యోచిస్తూ, నిస్పృహతో ఎక్కువగా నడవి విజ్ఞానం సంపాదించాలనే ఆశక్తిని విస్మరించరాదు.

మొదటిరోజు ఉదయం జిల్లా సెషన్సు జడ్జి శ్రీ బి. ఎస్. రామమోహనరావు జాతీయ పతాకారోహణోత్సవం జరిపారు. సాయంత్రం జరిగిన మహాసభలో స్థానిక న్యాయవాద సంఘ కార్యదర్శి శ్రీ పాలుకూచి సూర్యనారాయణమూర్తి—శ్రీయుతులు పి. వి. రాజమన్నార్, రంగుడ వెంకటేశం, హెచ్. అనంతనారాయణయ్యర్ ప్రభృతులు పంపిన శుభ సందేశాలను చదివారు.

ఆహ్వాన సంఘం (రాజమండ్రి న్యాయవాద సంఘానికి కూడా) అధ్యక్షుడు శ్రీ పామిన వెంకట్రావు—న్యాయమూర్తి శ్రీ గంటి చంద్రశేఖర శాస్త్రి, శ్రీ డి. సదాశివరావు ప్రభృతులు అందరికీ స్వాగతం చెబుతూ, ఉన్నతాధికారులలోని వ్యక్తులు న్యాయస్థానాల అధికారాన్ని కించపరుస్తూ, న్యాయశాస్త్రానికి అర్థ నిర్వచనం చెప్పే పత్రికలు తమకు తామే స్వీకరిస్తున్నారు అన్నారు. పత్రికలు ఫలాలు పెంచడంవల్ల, ప్రజలు న్యాయాలు పొందడం వెనుకపడి పోతుంటే మానవుడిగా అయిందని ప్రజుల దృష్టిని, తాపీపుల దృష్టిని తేవలసి ఉన్నదని కూడా అన్నారు.

ఇమ్మాం న్యాయవాది శ్రీ సుందర రామారావు, శ్రీకాకుళులు అవధాని రామారావు, వారణాసి సత్యనారాయణ (ఏలూరు), మద్దూరి శివరామకృష్ణ ప్రభృతులు కూడా ప్రసంగించారు.

శ్రీ చంద్రశేఖరశాస్త్రి ప్రసంగం

న్యాయమూర్తి శ్రీ చంద్రశేఖరశాస్త్రి తమ రెండు ప్రసంగాలలో ఇలా అన్నారు :

"న్యాయ పరిపాలనలో చిట్టి సంబంధమైన ఆలస్యాలు జరుగుతున్నాయనే ఫిర్యాదు ఉన్నది. న్యాయపరిపాలనలో తరచు ఆలస్యము జరుగుతున్న దనడంలో సందేహంలేదు. ఈ ఆలస్యాలకు కొన్ని సందర్భాలలో న్యాయవాదులు కూడా బాధ్యులే. న్యాయవాదులు, న్యాయమూర్తులు పరస్పరం అర్థమైన గౌరవ మర్యాదలు ప్రదర్శించుకోవడం వల్ల న్యాయవాద వృత్తి ప్రతిష్ఠ పెరుగుతుంది.

సంక్షేమ రాజ్యలక్ష్యాన్ని సాధించే కృషిలో 'ట్రిబ్యునల్స్' ను నియమించడం అవసరమని ప్రభుత్వం భావిస్తున్నదని మనము తీసుకోవచ్చు. అయితే ఈ 'ట్రిబ్యునల్స్' ను నియమించడంవల్ల కలిగే పరిణామము—ఇంతవరకు సివిల్ కోర్టులు విచారణాధికారానికి లోబడిన చాలా విషయాలలో సివిల్ కోర్టుల విచారణాధికారమును తొలగించడమే.

జూనియర్ న్యాయవాదులు పనిచేసే విషయం తెలుసుకునేందుకు వారికి సీనియర్ న్యాయవాదులు తగినన్ని అవకాశాలు కల్పించాలి. ఈ జిల్లా న్యాయవాదుల సంఘాల సమాఖ్య జూనియర్ న్యాయవాదుల సమస్యలను పరిష్కరిస్తుందని ఆశిస్తున్నాను.

శాసనసభలు చేయదలచే ప్రతి శాసనాన్ని న్యాయవాద సంఘాల సమాఖ్య బాగా పరిశీలించి, ఆ శాసనాన్ని గురించి తన అభిప్రాయాన్ని స్వేచ్ఛగా వెల్లడించాలి. కేసుల పరిష్కారం విషయంలో ఆలస్యాలు జరుగకుండా చూసేందుకు మార్గాలను సూచించాలి."

శ్రీ సోమిన వెంకట్రావు అధ్యక్షతను సమావేశంలో—(1)రాజ్యాంగానికి ప్రతిపాదించబడ్డ 17 వ సవరణ ప్రజా శ్రేయస్సు దృష్ట్యా ఉపసంహరించబడాలని తీర్మానించారు. (2) పెద్ద ఆదాయా లున్న ప్లీడర్లు ఆదాయం తక్కువగా ఉన్న జూనియర్ల కవకాశం కల్గించే నిమిత్తం ఇన్‌కంటాక్సు కట్టే వారు స్మాల్‌కాజు దావాల వకాలతా తీసుకోకూడదని కోరుతూ తీర్మానించారు. (3) దేశ అత్యవసర పరిస్థితి వల్లేకత యిప్పుడవసరంలేదు గనుక ఎమర్జెన్సీ నిబంధనలు ఉపసంహరించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ ఉన్న తీర్మానం 34—17 వోట్లతో ఆమోదించబడింది.

కేంద్రప్రభుత్వం పునరావాసశాఖ మంత్రిగా నియమింపబడిన శ్రీ మహావీరత్యాగిచే 16 వ తేదీన రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ ప్రమాణస్వీకారం చేయించారు.

డాంగేవర్గం వైఖరిని పార్టీ కాంగ్రెసు త్రోసిపుచ్చుతుంది

అతివాదుల ధైర్యం: మండలి తీర్మానంపై కేంద్ర కార్యవర్గం చర్చ: కేరళ, బెంగాల్‌లలో చిక్కు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 : కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం నేడిక్కడ సమావేశమైనపుడు కాతీయమండలి నిన్న 32 మంది అతివాదులను పార్టీనుంచిబహిష్కరించినదృష్ట్యా ఏర్పడిన పరిస్థితిని చర్చించింది. ఈ 32 మందిలో 11 గురు కేంద్ర కార్యవర్గంలో కూడా వున్నారు. ఇంకొకరు శ్రీ భూపేశ్ గుప్తా ఇప్పుడు కలకత్తాలో వున్నారు.

అతివాదులు, మధ్యస్థులు పాల్గొంటున్న బహిరంగ తిరుగుబాటుదృష్ట్యా తమ భవిష్యత్ కార్యక్రమాన్ని కార్యవర్గం నిర్ణయించటమ్లు తెలిసింది. పార్టీ పరిస్థితి, ముఖ్యాలు బలాబలాలు ముఖ్యంగా ఆంధ్ర, బెంగాల్, కేరళలలో పరిశీలనకు వచ్చాయి.

శ్రీ భవానీసేన్, శ్రీ గోవిందన్‌నాయర్‌లకు కలకత్తాకు పంపాలని నిశ్చయించింది. అక్కడ తమకు బలంలేదని మితవాదులే అంటున్నారు. శ్రీ రాజేశ్వరరావు, శ్రీ రాజశేఖర రెడ్డిలను ఆంధ్రకు, శ్రీ అచ్యుతమేనన్, శ్రీ కుమారన్‌లను త్రివేంద్రంకు పంపారు. వీరంతా జాతీయమండలి నిర్ణయాలను, దానికి గల కారణాలను వివరిస్తారు ఆయా రాష్ట్రాలలో బలాబలాలు ఎలావున్నాయో గమనిస్తారు. అవసరమయితే ఈ రాష్ట్రాలలో అధికారత్యాగ పార్టీ శాఖలను ఏర్పరుస్తారు. అని కేంద్ర పార్టీ ఆదేశాలను పాటిస్తాయి.

కేంద్ర, రాష్ట్ర శాసనసభలలో పార్టీ పరిస్థితి ప్రభావం ఎలావున్నదో చర్చించింది. కేరళ, ఆంధ్ర, బెంగాల్‌లలో బలం తమదేనని ఉభయ వర్గాలు వాదిస్తున్నాయి. అయినా పరిస్థితి బాగా స్పష్టమయే వరకు కాస్త వేచివుండడం మంచిదని భావిస్తున్నాయి. బెంగాల్ పరిస్థితి చాలా అనిశ్చితంగా ఉందని అంగీకరిస్తున్నారు.

లోక్‌సభలో శ్రీ హీరేన్ ముఖర్జీనిగాని శ్రీమతి రేణు చక్రవర్తినిగాని మితవాదవర్గ నాయకులుగా నియమించాలని కార్యవర్గం నిశ్చయించినట్లు తెలిసింది. శ్రీ ముఖర్జీ కొంచెం మధ్యస్థుల వర్గానికి చెందినవారు.

లోక్‌సభలో ఈ ఉభయవర్గాలు తమ తమ సభ్యుల జాబితాలను తయారు చేస్తున్నాయి. కాని 33 మంది సభ్యులలో కొందరు ఎటూ చేరక స్వతంత్రులుగా వ్యవహరించగల అవకాశాలు కనిపిస్తున్నాయి. శ్రీ గోపాల్ అతివాదవర్గ నాయకుడుగా వ్యవహరిస్తారు. జాతీయ మండలి మే 12 నుంచి 22 వరకు సమావేశం కావాలని కార్యవర్గం నేడు తీర్మానించింది. ఏడవ పార్టీ కాంగ్రెసుకు పత్రాలను ఖరారుకలను రూపొందించి ఖరారుపరుస్తారు. మే మొదటి వారానికి ముసాయిదాలు తయారవుతాయి.

మండలి నిన్న చేసిన తీర్మానానికి శ్రీ బసవపున్నయ్య, శ్రీ పి. సుందరయ్య నేడు ఒక సమాధానాన్ని ఇచ్చారు. అందులో పార్టీసభ్యులలో, శాఖలలో అధిక సంఖ్యాకులు త్వరలో డాంగే వర్గాన్ని త్రోసిపుచ్చుతూ తీర్మానం చేయగలరని, తమను వెళ్లగొట్టుతూ మండలి చేసిన తీర్మానం చెల్లబోదని తెలిపారు. 10, 11 తేదీలలో జరిగిన సమావేశాలలో పాల్గొన్న 96 మందిలోను 50 మంది వోట్లనే డాంగే వర్గం సంపాదించగలిగిందని, 15 వ జరిగిన సమావేశంలో చాలామంది హాజరుకాలేదని, మండలి సభ్యులలో సగంమంది కంటె కూడా తక్కువగా పాల్గొన్నవారు మండలి సభ్యుల సంఖ్యలో మార్పుచేయవంతును బహిష్కరిస్తూ తీర్మానం చేయడం నిజంగా ప్రమాదంలో ఏ పార్టీలోను అంతరరాదు. కనీసం ఎదుగుదల పేర్కొన్నారు. కడియాల గోపాలరావు, భూపేశ్ గుప్తా, దినకర్ మజుందార్, హరేన్ ముఖర్జీ, ఉపాధ్యాయ, లాగేశ్ సేన్‌లు తీర్మానంపై వోటింగులో పాల్గొనలేదన్నారు. అబద్ధాలు, వక్రభాష్యాలతో యదార్థ సమస్యను కప్పివుచ్చాలని డాంగేవర్గం ప్రయత్నిస్తున్నట్లు ఆరోపించారు. 1962 వ సాదాడి సమయం నుంచి ప్రభుత్వం అనుసరిస్తూ వచ్చిన విధాన నీతికి బాధ్యత డాంగే వర్గానిదేనని స్పష్టంగా చేశారు. అతివాదులు చాలామంది జైళ్లలోవుండగా మితవాదులు పార్టీ సభ్యత్వ వట్టీలను ఇష్టం వచ్చినట్లు మార్చుకున్నారని నిందించారు.

"విజయవాడపార్టీ కాంగ్రెసునాటికి సభ్యత్వం 170 వేలు. కాని 1962 నాటికి 137 వేలు మాత్రమేనని కార్యదర్శివర్గం అంటున్నది. ఇలా తగ్గించడమేకాక ఈ ముఠా తమ అనుచరుల పాయంతో వేలాది క్రొత్తవారికి సభ్యత్వాన్ని కల్పించింది. ఇవన్నీ జయటపడుతాయనికాదూ, ఈ ముఠా విజయవాడ పార్టీ కాంగ్రెసునాటి సభ్యత్వం ప్రాతిపదికగా గుర్తించ నిరాకరిస్తున్నది?" అని వీరు ఇందులో వివరించారు.

అడ్వకేట్ల చట్టం సవరణ

లోక్‌సభలో బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17: 1961 అడ్వకేట్ల చట్టాన్ని సవరించడానికిగాను దేశీయాంగశాఖ ఉపమంత్రి శ్రీ బి. మిశ్రా నేడు లోక్‌సభలో ఒక బిల్లును ప్రతిపాదించారు. అంతకుముందు ఇదే విషయాన్ని గురించి సభలో గత డిశంబరులో ప్రతిపాదింపబడిన ఒక బిల్లును ఉపసంహరించుకోడానికి సభవారి అనుమతికోరి, ఆ అనుమతిపొంది దానిని ఉపసంహరించారు.

భారత్ బార్‌కౌన్సిల్ వారి సిఫార్సులననుసరించి సమగ్రమైన మార్పులు అవసరమైనందువల్ల, ఆ పాతబిల్లును తాను ఉపసంహరిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఇప్పుడు ప్రతిపాదించిన కొత్తబిల్లు బార్ కౌన్సిల్ అధికారాలను అధికంచేయ సంకల్పిస్తున్నది. బార్‌కౌన్సిల్ అప్పీలేట్ అధికారాలను పెంచుతున్నది.

తేక్‌చంద్ బృందం నివేదిక సమర్పణ

త్వరతోనే ప్రణాళికా సంఘంచే చర్చ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16: మద్యనిషేధాన్నిగురించి పరిశీలించడానికి ప్రణాళికాసంఘం ఏర్పాటుచేసిన పరిశీలక బృందం తన నివేదికను ప్రణాళికా సంఘంవారికి సమర్పించింది.

1963 లో ప్రణాళికాసంఘం ఈ బృందాన్ని ఏర్పాటుచేసింది. ఈ బృందానికి శ్రీ తేక్‌చంద్ అధ్యక్షులు. శ్రీ యుతులు ఎల్. ఎం. శ్రీ కాంత్ డ ఏ. ఎం. ఖుస్రో ప్రభృతులు సభ్యులుగా వున్నారు.

ఈ నివేదికపై త్వరలోనే ప్రణాళికాసంఘం చర్చజరుపుతుంది. ఆ తర్వాత ఆ నివేదిక వీరు వివిధ రాష్ట్రముఖ్యమంత్రులకు పంపిస్తారు.

సిలిండర్ ప్రేలుడులో ఇద్దరికి తీవ్రగాయాలు

గుంటూరు, ఏప్రిల్ 18 : ఇచ్చట బస్సు స్టాండు స్థలానికి ఎదురుగా ఒకగ్యాస్ సిలిండర్ ప్రేలి ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ దుస్సంఘటన ఉదయం సుమారు 10 గంటలకు జరిగింది. గ్యాస్‌ను ఒకసిలిండర్‌నుండి మరొకదానికి పంపిస్తూ ఉండగా ఈ ప్రేలుడు జరిగింది. ఒకవ్యక్తి చొప్పుతెగి 20 గజాల దూరంలో పడింది. రెండవవ్యక్తి కాలు చిప్పిపిప్పి అయినది. మరో నలుగురికి తీవ్రమైనగాయాలు తగిలాయి.

వీరందరినీ వెంటనే ఆస్పత్రిలో చేర్చారు. ప్రేలుడు కారణాన్ని, ఇతరవివరాలను దర్యాప్తు చేస్తున్నారు. (స్వ. వి.)

పశ్చిమబెంగాల్ వామపక్ష కమ్యూనిస్టువర్గం నిర్ణయం

కలకత్తా, ఏప్రిల్ 17 : పశ్చిమ బెంగాల్ వామపక్ష కమ్యూనిస్టువర్గం ఈ సంవత్సరం జూన్‌లోనో, జూలైలోనో అసెంబ్లీ కమ్యూనిస్టు పార్టీకి పోటీగా 7 వ పార్టీమహాసభలను జరపడానికి నిశ్చయించుకున్నారు. ఈ మహాసభలో వారు తమ భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయించుకుంటారు.

ఇప్పుడు వీరు ఈ నిర్ణయం చేసుకున్నందువల్ల భారత కమ్యూనిస్టు పార్టీలో పూర్తిగా చీలికలు వచ్చినట్లు విదితం అవుతున్నదని పరిశీలకులు పేర్కొంటున్నారు.

ఈ పోట్ కాంగ్రెస్‌కు కేరళ, అస్సాం, పంజాబులనుంచికూడా కమ్యూనిస్టు వామపక్ష నాయకులు హాజరుకాగలరని తెలియవస్తున్నది.

పశ్చిమబెంగాల్‌లోని కమ్యూనిస్టు వామపక్షీయులు ఎత్తుగడలు చూస్తూవుంటే వారు అధికార కమ్యూనిస్టువర్గంలో బహిరంగ పోరాటానికి సిద్ధం అవుతున్నట్లు తోస్తున్నది. ఈ రాష్ట్రంలో పార్టీ వామపక్షీయుల చేతుల్లో వుంది. అందువల్ల కమ్యూనిస్టు జాతీయమండలి నిర్ణయాల ప్రభావం ఇక్కడ ఇప్పుడప్పుడే కన్పించకపోవచ్చునని గూడాభావించబడుతున్నది.

దక్షిణాఫ్రికాపై పూర్తి ఆర్థికదిగ్బంధం సాధ్యమే

లండన్ మహాసభ అభిప్రాయం

లండన్, ఏప్రిల్ 18: జాతివివక్షతా విధానాన్ని దక్షిణాఫ్రికా విరమించేటట్లు చేయటానికి ఆ దేశంపై సంపూర్ణమైన ఆర్థికఆంక్షలు విధించటం ఆచరణసాధ్యమే నని ఇక్కడ జరిగిన అంతర్జాతీయ మహాసభ అభిప్రాయపడింది.

అయితే ఈ ఆంక్షలను అమలు జరపటమన్నది అమెరికా వైఖరిపై ఆధారపడి వుంటుందని భారత ప్రతినిధివర్గం సభ్యులు అన్నారు.

రాబోయే జలక్రితం ప్రారంభమై నిన్న సమాప్తమయిన ఈ మహాసభలో 40 దేశాలనుంచి ప్రతినిధులు, పరిశీలకులూ వచ్చి పాల్గొన్నారు.

ఆంక్షలు అమలు జరపటంలోవుండే కీలక ఆర్థిక, రాజకీయ, న్యాయ సంబంధాది సాధక బాధకాలను పరిశీలించేందుకు మహాసభ 5 ఉప సంఘాలను నియమించింది. ఆ సంఘాలన్నీ కూడా అన్ని విధాలా ఆంక్షల అమలు ఆచరణ సాధ్యమేనని, ప్రపంచ దేశాలన్నీ సూచనకొని వీటిని అమలు జరపాలని సిఫార్సు చేశారు. ఆ సిఫార్సులను మహాసభ తుది సమావేశంలో ఆమోదించింది.

ఈ మహాసభలో వివిధ ఆదర్శాలుగల వివిధ దేశాల ప్రతినిధులు పరిశీలనా పద్ధతిలో కలిసి రావటం నిజంగా చాలా గొప్ప విషయమని భారత ప్రతినిధులు అన్నారు.

భారతదేశం తరపున శ్రీయుతులు కె. కె. జి, పి. కె ఆర్. పి. రావు, జి. ఎస్. పాఠక్, ఐ. జి. పటేల్, ఎస్. రాజన్ మహాసభలో పాల్గొన్నారు. అక్కడి ఆంతా అమెరికా వైఖరిపై ఆధారపడుతుందనే తమ అభిప్రాయాన్ని వీరు ఇట్లా వివరించారు:

అమెరికా ప్రజాభిప్రాయం ఆంక్షల అమలుకు అనుకూలంగా మారితే, బ్రిటనుకూడా వెంటనే కాకపోతే జర్మనీలాగా ఆ మార్గమే అనుసరిస్తుంది. అప్పుడు సమిలితి కూడా అందుకు ఒప్పించటం సులభం, కనుక అమెరికా బ్రిటన్ సహకరించే వరకూ దక్షిణాఫ్రికాపై ఆంక్షలు విధించటం సాధ్యంకాదు. అయితే అమెరికాను ఇందుకు సముఖం చేయటానికి ప్రపంచం ఒత్తిడి ప్రబలమవుతోంది. ఈ మహాసభే అందుకొక ప్రబల నిదర్శనం.

బెంగుళూరుకు మంచినీటి వసర్లు

రు 25 కోట్ల పథకం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17: బెంగుళూరు నగరంలో మంచినీటి సౌకర్యాలు పారిశుధ్య కార్యక్రమాలు వీటికి సంబంధించి ఒక దీర్ఘకాలిక పథకానికి కేంద్ర ప్రభుత్వం సమ్మతించింది. ఈ పథకం అమలుకు రు 25 కోట్లు ఖర్చుకాగలదని అంచనా వేస్తున్నారు. 1964-65 లో దీనిక్రింద ఆయ్యే ఖర్చులకుగాను 1 కోటి 50 లక్షలరూపాయలు మంజూరు చేయబడినాయి.

ఈ పథకం 5 సంవత్సరాలలో అమలు జరుగుతుందని తెలియస్తున్నది.

తూ॥ గో॥ జిల్లా న్యాయవాద సంఘసమాఖ్య కార్యవర్గం

(స్వకీయ విలేకరి)

రాజమండ్రి, ఏప్రిల్ 17 : తూర్పు గోదావరిజిల్లా న్యాయవాద సంఘాల సమాఖ్య కార్యవర్గానికి క్రిందివారు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

అధ్యక్షులు : శ్రీ సోమిన వెంకట్రావు (రాజమండ్రి); ఉపాధ్యక్షులు: 1. శ్రీ మాదిరెడ్డి సీతారామయ్య (కాకినాడ), 2. శ్రీ చింగంధం నూర్యనారాయణ (పెద్దాపురం), కార్యదర్శి : శ్రీ పెద్దలవరపు వెంకటశాస్త్రి (రాజమండ్రి) సహాయ కార్యదర్శులు : 1. శ్రీ డి. బుచ్చిరాజు (రామచంద్రపురం), 2. శ్రీ టి. హెచ్. పి. చలపతిరావు (రాజోలు), సభ్యులు : సర్వశ్రీ పి. ఎస్. శర్మ, పి. ఎస్. ఆర్. శాస్త్రి మూర్తి (రాజమండ్రి), జి. సత్యనారాయణ, పి. జాన్‌బెనర్జీ (రామచంద్రపురం). కె. సుబ్రహ్మణ్యార్జున, ఎస్. ఆనందనేలు (పెద్దాపురం), సత్తు వీరభద్రుడు, అడ్డాల లక్ష్మీనారసింహమూర్తి (కాకినాడ), కె. రామేశ్వరరావు, బి. ఎస్. ప్రకాశరావు (అమలాపురం) పి. హనుమంతరావు, వి. వి. కామేశ్వరరావు (రాజోలు), బిల్లా పల్లక్ ప్రాసిక్యూటరు (శ్రీ టి. ఎల్. ఎన్. రెడ్డి), జిల్లా గవర్నమెంటు ప్లీడరు (శ్రీ రాయపురెడ్డి వెంకటేశ్వరరావు) అధికారిత్వ సభ్యులు.

అర్థికదిగ్బంధం

అమెరికా ఇందుకు సహకరించకపోతే ఆ దేశం ఒంటరిపడుతుంది. ఆఫ్రికా దేశాలు ఆ దేశంతో వ్యాపారం మానివేయటం, ఆ దేశపు ఓడలు ఆఫ్రికా రేవులలో ప్రవేశించకుండా నిషేధించటం, ఆ దేశపు విమానాలు ఆఫ్రికా గగనతలంలో ప్రయాణించకుండా నిషేధించటం, ఆ దేశపు పెట్టుబడులు ఆఫ్రికా దేశాలలో పెట్ట